

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

హైదరాబాద్

12 పేజీలు, శుక్రవారం | నవంబర్ 17, 2023 | www.navatelangana.com

బండపల్లి చూపు ఎటువైపు..

- ఆయన కోసం ఇరు పార్టీల ప్రయత్నాలు..సన్నిహితులతో నిత్యం మంతనాలు..
- బండపల్లి ఏ పార్టీలో చేరుతారోనని చర్చనీయాంశంగా మారిన వైనం

వివరాలు 4 లో...

సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం నెంబర్ వన్

ఎమ్మెల్యే ముఠా గోపాల్ మిగతా 2 లో




కాంగ్రెస్ పార్టీ గతం.. బీఆర్ఎస్‌దే భవిష్యత్..



- ప్రజలు ఆలోచించి కారు గుర్తుకే ఓటు వేయండి
- కూకట్‌పల్లి, జగద్గిరిగుట్ట రోడ్‌షోల్లో కేటీఆర్
- భారీగా కార్యకర్తలను సమీకరించిన బీఆర్ఎస్ పార్టీ

వివరాలు 5,7 లో

గెలుపే లక్ష్యం..!



- ఒక్కో అభ్యర్థి రోజుకు రూ. 50 వేల నుంచి లక్షకు పైగా ఖర్చు
- ఖర్చుకు వెనకాడనీ అభ్యర్థులు

నవతెలంగాణ- సిటీబ్యూరో

శాసనసభ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రధాన రాజకీయ పార్టీలు వ్యూహాత్మ కంగా ముందుకెళ్తున్నాయి. ఎన్నికల్లో ఎలాగైనా గెలిచి తీరాలన్న పట్టుదలతో ఖర్చుకు సైతం వెనుకాడకుండా ముందుకు సాగుతున్నాయి. బిఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ, ఇతర పార్టీల అభ్యర్థులు నామినేషన్లకంటే ముందే ప్రచారం ప్రారంభించారు. మరోవైపు పోటాపోటీగా చేరికలను ప్రోత్సహిస్తున్నారు.

ప్రచారానికి భారీగానే..

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో నామి నేషన్లకు ముందునుంచే ప్రచారం జోరం దుకుంది. అన్ని ప్రధాన పార్టీల అభ్యర్థులు బూత్ వారీగా ప్రచారం ప్రారంభించారు. ఇం టింటికీ, డివిజన్ స్థాయి ప్రచారానికి జనానికి డబ్బులు ఇస్తున్నారు. ముందుగానే ఓటర్లను ప్రసన్నం చేసుకోవడానికి డబ్బుల పంపిణీ జోరందుకుంది. పోలింగ్ కు ముందే మద్యం విక్రయాలు పెరిగాయి. మహిళ, యువజన , కు ల సంఘా లను మచ్చిక చేసు కునేందుకు అడిగి నంత ఇ చ్చేం దుకు అభ్య ర్థులు లోలోపల ఒప్పందాలు చేసు కుంటున్నారు. మరో వైపు దావత్‌లు, వినో దాలు, పార్టీలు పెద్ద ఎత్తున ఆసక్తి రేకెత్తిస్తోంది.

సభలకు లక్షల్లోనే..

గ్రేటర్ లో ముఖ్యనేతల సభలకు లక్షల్లో ఖర్చు అవుతున్నట్లు సమాచారం. సభల సం దర్భంగా జన సమీకరణ, బ్రేక్ ఫాస్ట్, భోజనా లు, వాహనాల ఖర్చుతో సభల నిర్వహణ ఖరీ దుగా మారింది, ర్యాలీలో పాల్గొనే వారి ఖర్చు భారీగానే ఉంటుంది. అభ్యర్థులు ఫంక్షన్ హాళ్లు, బ్యాంకాట్ల హాల్లో తీసుకుం టు న్నారు. ప్రచారానికి వచ్చేవారికి ఉదయం టిఫిన్, భోజన పెట్టించాలి.ఒక్కో అభ్యర్థికి ప్రతి రోజూకు రు.50 వేలనుంచి రూ. లక్షకు పైగా నేఖర్చవుతుండగా..శివారునియోజకవల్లో ఈఖర్చు మరింతగా ఉంటుందనీ తెలుస్తోంది.

చేరికలకు చేతులు మారుతున్న డబ్బు

ఎన్నికల సందర్భంగా ప్రధాన పార్టీలు చేరికలపై దష్టిసారించాయి. అయితే పోటా పోటీగా చేరికలకు ప్రధాన పార్టీలు ప్రాధా న్యతను ఇస్తున్నాయి. ఒక పార్టీ నుంచి మరో పార్టీలో చేరిక సందర్భంగా లీడర్ల బలబలా లను బట్టి పదవులు, గిఫ్ట్, ఖర్చుల పేరుతో పెద్ద మెత్తంలో డబ్బులు ముట్ట చెబుతు న్నారు. దీంతో కార్పొరేటర్ల నుంచి డివిజన్ అధ్య క్షులు, ఆ స్థాయి మిగతా 2లో

భూ కబ్జాలకు కేరాఫ్ అడ్రస్..మల్లారెడ్డి



- మేడ్చల్‌లో ఐటీ పార్క్ ఎక్కడికి పోయింది
- డంపింగ్‌యార్డ్ భూములకు రేట్లు లేకుండా పోయాయి
- మల్లారెడ్డి దోచుకునే సొమ్ములో కేసీఆర్‌కు వాటా ఉందా?
- టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి
- 500 మంది బీఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరిక

7 లో...

భోలక్ పూర్ డివిజన్‌లో సీపీఐ (ఎం) అభ్యర్థి దశరథ్ ప్రచారం





మిగతా 2 లో

ఒక్కరోజే రూ. 1,13,01,129

నగదు సీజ్

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఎన్నికల ప్రవర్తన నియ మావళిలో భాగంగా గురు వారం పోలీస్ అధికా రులు రూ. 1,13,01,129 సీజ్ చేశారు. ఇప్పటివరకు 50,63,21,501 నగదును సీజ్ చేయగా, చేశారు. 742 ఎఫ్ఐఆర్‌లు కేసులు నమో దు చేశారు. 4573 లైసెన్స్ ఆయుదాలను డిపాజిట్ చేశారు.1190 కేసులు నమోదు కాగా, 3210 బైండో వర్లు, 2288 నాన్ బెయిలబుల్ వారంట్ కేసులు నమోదు చేశారు. ఎం.సీ.సీ కింద పబ్లిక్ ప్రాపర్టీస్‌లో గురువారం 80 వాల్ రైటింగ్‌లను తొలగించగా మొత్తం 6,100 వాల్ రైటింగ్ తొలి గించారు. ఇప్పటి వరకు 86,930 పోస్టర్, 30115 బ్యానర్లు తొలింగించారు. ఇక ప్రైవేట్ ప్రాప ర్టీలలో వరకు 21,604 పోస్టర్లు, 5,303 బ్యానర్లు తొలిగించారు. అనుమతి లేకుండా సమావే శాలు నిర్వహించగా 54 కేసులను నమోదు చేశారు. గురువారం అక్రమ మద్యం 121 లీటర్స్ సీజ్ చేశారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన కింద 5 కేసులు నమోదయ్యాయి.

నవసమాజ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా అన్నం దాస్ చంద్రశేఖర్



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

నవ సమాజ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా అన్నం దాస్ చంద్రశేఖర్ నియమించినట్టు కర్పూరి ఠాకూర్ ట్రస్ట్ అధ్యక్షులు సూర్యనారాయణ తెలిపారు. గురువారం కోఠిలో నూతన అధ్యక్షుడు అన్నం చంద్రశేఖర్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో నాయీ బ్రాహ్మణ, సెన్, శర్మ, నాయి, మంగలి, సింగ్ వివిధ రాష్ట్రాల్లో వివిధ రకాల పేర్లతో పిలవబడుతున్న నాయీ బ్రాహ్మణుల హక్కుల సాధన కోసం ఏకం కావలసిన అవసరం ఉందన్నారు. ప్రతి రాష్ట్రంలో అందరూ రాజ్యా ధికారం దిశగా ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. త్వరలో ఢిల్లీలో వివిధ రాజకీయ పార్టీలో ఉన్న నాయీ బ్రాహ్మణ నాయకులను కలిసి సమ స్యలు వివరించి ఓ సమావే శాన్ని నిర్వహి స్తామని తెలిపారు. విద్యా ర్థులు, మేధావులు, డాక్టర్లు, అడ్వకేట్లు, మహిళలు యువత ముం దుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. హక్కుల సాధన కోసం అందరం కలిసిక˘ట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఆటో డ్రైవర్లను ఆదుకున్న అభినందన్ బజాజ్

ఆటో డ్రైవర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎస్.కె.బి.జామా



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

కరోనా, లాక్‌డౌన్ కష్టకాలంలో ఆటో డ్రైవర్లను ఆదర్శనగర్‌లో అభినందన్ బజాజ్‌ఆటో యజమాని రోహిత్ కొఠారి, మేనేజర్ సుమన్, సిబ్బంది ఆనంద్‌లు 5వేల మంది ఆటో డ్రైవర్లకు నిత్యావసర సరుకులు అందజేసి ఆదుకున్నారని, వారి సేవలు మరువలేనివని గ్రేటర్ హైదరాబాద్ ఆటో డ్రైవర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎస్.కె.బి.జామా అన్నారు. ఈ మేరకు గురువారం షోరూం 18వ వార్షికోత్సవం సందర్భంగా ఆయన హాజరై మాట్లాడుతూ 2011నుంచి 2015 వం˘కు షోరూం ప్రారంభించిన పథకం నుండి తమ యూనియన్‌లో నమోదు చేసుకున్న ఐదు వేల మంది డ్రైవర్లకు తక్కువ ధరలకే ఫైనాన్స్ ఆటోలు అందించి ఎంతో మేలు చేశారన్నారు. ఆ స్కీంలో ఆటోలు కొనుగోలు చేసిన డ్రైవర్లు, ఓనర్లు నేడు జీవితంలో నిలదొక్కుకుని ఆనందంగా ఉన్నాం˘న్నారు.పొల్యూషన్ పెరిగిపోతున్న నేపథ్యంలో అభినందన్ షోరూం వారి ఎలక్ట్రిక్ బజాజ్ ఆటో రిక్షాల కోసం ఎదురు చూస్తున్నామన్నారు. భవిష్యత్తులో మరిన్ని మంచి స్కీములు అందించాలని, షోరూం దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సంయుక్త కార్యదర్శి ఠాకూర్ జైసింగ్, అధ్యక్షులు షేక్ రహీం, ఉపాధ్యక్షులు ఆనందపురి గోస్వామి, కోశాధికారి సయ్యద్ షాహీన్‌షా తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతుల అందజేత

యూనిమోని సంస్థ జోనల్ మేనేజర్ టి.శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

యూనిమోని సంస్థ నిర్వహిస్తున్న స్టూడెంట్ స్టార్స్-2023 స్కాలర్ షిప్ కార్యక్రమంలో భాగంగా ఆగస్టు నెలలో నిర్వహించిన లక్కీ డ్రాలో గెలుపొందిన విద్యార్థులకు గురువారం హిమా యత్ నగర్, లిబర్టీ బ్రాంచీలో సంస్థ జోనల్ మేనేజర్ టి.శ్రీనివాస్ రెడ్డి బహుమతులను అందజే శారు. ఆయన మాట్లాడుతూ విదేశాల్లో చదువుకుంటున్న విద్యార్థులకు ఇయర్లీ కాం టెస్ట్ లక్కీ డ్రా ద్వారా రూ.6 లక్షలు ఐదుగురు విద్యార్థులకు ప్రతి నెల లక్కీ డ్రా ద్వారా మొదటి బహుమతిగా హెచ్.పి క్రోమ్ బుక్, రెండో బహుమతిగా ట్రాలీ బ్యాగ్‌ను అందజేసినట్లు ఆయన తెలి పారు. ఆగస్టు నెల మొదటి బహుమతిని కల్వారి అతుల్ రత్నాకర్ గెలుచుకున్నట్లు తెలిపారు. తమ సంస్థ ద్వారా కస్టమర్లకు ఫారెన్ ఎక్స్ఛేంజ్, ట్రావెల్స్ అండ్ టూర్స్, గోల్డ్ లోన్స్ వంటివి అందజే యనున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సంస్థ రీజినల్ మేనేజర్ కె.శ్రీనివాస్, బ్రాంచీ మేనేజర్ జె.అశోక్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు భద్రతపై మెడికల్ విద్యార్థులకు అవగాహన

ఏసీపీ శంకర్‌రాజు



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన అవసరమని బేగంపేట ట్రాఫిక్ ట్రైనింగ్ సెంటర్ ఏసీపీ శంకర్‌రాజు అన్నారు. గురువారం ఉస్మానియా మెడికల్ కళాశాలలో వైద్య విద్యార్థులకు ట్రాఫి క్ రూల్స్ పాటించడంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయ న మాట్లాడుతూ వాహన ప్రయాణంలో నిర్లక్ష్యం ప్రాణాంతకంగా మారుతుందని అన్నారు. రాష్ డ్రైవింగ్ మత్తు పదార్థాలు సేవించడం, డ్రంక్ అండ్ డ్రైవింగ్, సెల్ఫోన్ డ్రైవింగ్ వల్ల కలిగే అనర్థా లను విద్యార్థులకు ఆడియో విజువల్ రూపంలో చూపించారు. లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేయడం ఈవిటీజింగ్, ర్యాగింగ్ వంటి విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్ర మంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శశికళ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కిరణ్మయి, సుల్తాన్ బజార్ ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ రాంబాబు, ఎంపీహెచ్ఈఓ వేణు గోపాల్‌గౌడ్, ఉపేందర్ రెడ్డి, సీసీఅనిల్, గిరి బాబురావు తదితరులు పాల్గొన్నారు.

అభ్యర్థి అంజన్‌కుమార్‌కే మా మద్దతు

ముషీరాబాద్ నియోజకవర్గంలోని ముస్లీం మైనారిటీలు స్పష్టం



నవతెలంగాణ-ముషీరాబాద్

అభ్యర్థి అంజన్‌కుమార్ యాదవ్‌కే మా మద్దతు ఉంటుందని ముషీరాబాద్ నియో జకవర్గంలోని ముస్లీం మైనారిటీలు స్పష్టం చేశారు. కాంగ్రెస్ ముషీరాబాద్ నియోజకవర్గం మైనారిటీ సీనియర్ నాయకుడు మహ్మద్ రషీదుద్దీన్ ఆధ్వర్యంలో మైనారిటీ నాయకులతో సమావేశం జరిగింది. ముషీరాబాద్ డివిజన్‌లో జరిగిన ఈ సమావేశానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎం.అంజన్ కుమార్ యాదవ్ హాజరయ్యారు. ఈ సంద ర్భంగా రషీదుద్దీన్ మాట్లాడుతూ అంజన్ కుమార్ యాదవ్ వల్లనే నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందన్నారు. అంజన్‌కుమార్ యాదవ్‌ను భారీ మెజారిటీతో గెలి పిస్తామ న్నారు. ఆరు నూరైనా కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అభ్యర్థి అంజన్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ అభి వృద్ధి చెందాలంటే కాంగ్రెస్ రావాలన్నారు. నియోజక వర్గం బాగుప డాలంటే తాను గెల వాలన్నారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ డీసీసీ అధ్యక్షుడు అనిల్ కుమార్ యాదవ్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఖాదీర్, పరకాల వేణు బాబు గౌడ్, కన్నా డేనియల్, డాక్టర్‌మీనాజ్, పాశంఅనిల్‌కుమార్, నాగభూషణం గౌడ్, అంజి రెడ్డి, మురళీ మోజస్, శ్రీనివాస్ యాదవ్‌లు పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యం..!



(మొదటిపేజీ తరువాయి)

నాయకులు భారీగా డిమాండ్ పెరిగింది. ప్రజా ప్రతినిధుల చేరికలను ఆయా పార్టీలు ప్రోత్సహిస్తున్నారు. ఈ సందర్భంగా చేరిన వారి పలుకుబడిని బట్టి వారికి ధర పలుకు తోంది... ఆ మేరకు ముట్టచెబుతు న్నారు. ఈ క్రమంలో బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీలు చేరికలను ప్రతిష్టాత్మకంగా తీసు కుంటున్నాయి. కాలనీ సంఘాలు, వివిధ అసోసియేషన్ల నాయకులు, కులసంఘాల సమావేశాలకు లక్షల్లో ఖర్చు చేస్తున్నారనీ తెలుస్తుంది.

భోలక్ పూర్ డివిజన్‌లో సీపీఐ (ఎం) అభ్యర్థి దశరథ్ ప్రచారం

నవతెలంగాణ- సిటీ బ్యూరో

ముషీరాబాద్ నియోజకవర్గంలోని భోలక్‌పూర్ డివిజన్‌లో సీపీఐ(ఎం) పార్టీ అభ్యర్థి ఎం.దశ రథ్‌ను గెలిపించాలని భోలక్ పూర్ చౌరస్తా, క్రాంతి నగర్, గొల్లల బస్తి ,గంగపుత్ర సంఘం, బెస్త బస్తీ ,వెంకటేశ్వర కాలనీ, రంగానగర్ 1,2, రంగానగర్ క్వార్టర్స్, పద్మశాలి కాలనీలో పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్ర లో సిపిఐ (ఎం) అభ్యర్థి ఎం.దశరత్ , ఆ పార్టీ నగర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ రాజన్నా , నాయకులు పి.వెంకటేష్,పి.మల్లేష్, రాజు, సత్యనారాయణ,సిరికొండ శ్రీనివాస్, పి.విమల, యస్.కె. పాషా,బి.వీరాచారి, భిక్షపతి, గరీబ్ బాయ్,యం .డి.జాంగీర్, ఎం.రేఖ, ఎం.రవి, ఎం.మాధవి, యం.శివ రాణి, కోటేశ్వర్, నాగమణి తదితరులు పాల్గొ న్నారు, ఈ సందర్భంగా డప్పుల దళాలతో ఉత్తైజంతోను, సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి యం.దశరత్ నీ గెలిపించాలని నినాదాలు చేస్తూ పాదయాత్ర సాగించారు.



సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం నెంబర్ వన్



ఎమ్మెల్యే ముఠా గోపాల్

నవతెలంగాణ-ముషీరాబాద్

సంక్షేమ పథకాల అమలులో దేశవ్యాప్తంగా తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో ఉందని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం నియోజక వర్గంలోని అడిక్ మెట్ డివిజన్ లోని సత్యా నగర్, లలిత నగర్, రాంనగర్, తదితర బస్తీల్లో నాయకులు కార్య కర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఠా గోపాల్ మాట్లాడుతూ. రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. నియో జకవర్గంలో 40 సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న అతి క్లిష్టమైన సమస్యలను పరిష్కరించామ న్నారు. అభివృద్ధిని చూసి ఓటు వెయ్యాలని సూచించారు. ఈ పాదయాత్రలో యువ నాయకులు ముఠా జయసింహ, డివిజన్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, సురేందర్, ఇన్‌చార్జి చంద్ర శేఖర్ గౌడ్, ఇంద్ర సేన రెడ్డి,నేత శ్రీనివాస్,ఖాదీర్, రవి యాదవ్, రాజు, కిషోర్,సత్యనారాయణ,ప్రేమ్,అనురాధ, ప్రేమ లత రెడ్డి, తదితర నాయకులు పాల్గొన్నారు.

3

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్

శుక్రవారం | నవంబర్ 17 2023 | www.navatelangana.com

ప్రజా వ్యతిరేక పాలనకు త్వరలోనే అంతం

▶ సనత్ నగర్ నియోజకవర్గం

కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కోట నీలిమ

నవతెలంగాణ-బేగంపేట్

ప్రజా వ్యతిరేక పాలన త్వరలోనే అంతం కానుందని కాంగ్రెస్ పార్టీ సనత్ నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి కోట నీలిమ అన్నారు. రాంగోపాల్ పేట్ డివిజన్‌లో పాన్ బజార్ ప్రాంతంలో డాక్టర్ కోటా అనిల్ కుమార్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇటీవల మృతి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శీలం ప్రభాకర్‌కి నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ముందుగా బస్తీల



అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తామని పేర్కొన్నారు.



'హబ్సిగూడ'లో బీఎల్ఆర్ ఇంటింటి పాదయాత్ర

నవతెలంగాణ-ఓయూ

హబ్సిగూడ డివిజన్‌లో గురువారం బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి స్ట్రీట్ నెంబర్ వన్, హరిజనవాడ, పీఅండ్‌టీ కాలనీ, చిన్న మౌలాలి, ఓయూలో క్యాంప్ నెంబర్స్ 3, 4, 5, కాకతీయ నగర్, స్ట్రీట్8, గాంధీ గిరిజన కాలనీ, ప్రాంతాల్లో మొదలైన ప్రాంతాల్లో ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ పాదయాత్రలో ఇంటి ఇంటికి వెళ్లి ఓట్లు వేసి నన్ను గెలిపించాలని అభ్యర్థించారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోని ప్రజలకు వివరిస్తూ ముచ్చటగా మూడోసారి బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. ఈ పాదయాత్రలో హబ్సిగూడ డివిజన్ అధ్యక్షులు డా.చారీ, ప్రధాన కార్యదర్శి సోమిరెడ్డి, సీనియర్ నేతలు కంచి మనోహర్, సి యచ్. లక్ష్మీ నారాయణ, కైలాసపతి గౌడ్, నేతలు నాని, చంద్రశేఖర్, చైనీస్, శశి, విక్కీ, యాదగిరి, పవన్, సందీప్, వినోద్, అబ్బి, నిరూఫ్, హరీష్ ఉపాధ్యక్షులు కార్యదర్శులు ప్రధాన కార్యదర్శులు సీనియర్ బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రామంతపూర్ పెద్ద చెరువు నిర్వాసితులతో భేటీ

రామంతపూర్ డివిజన్ పెద్ద చెరువు ఎఫ్‌టిఎల్ నిర్వాసితులు ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి ఉప్పల్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని కలిశారు. ఈసందర్భంగా వారు తమ యొక్క నివాసిత ప్రాంతం ఎఫ్‌టీఎల్ పరిధిలోకి వస్తుందని ఆందోళన చెందుతూ తమ నివాసాలను పరిరక్షించాలని ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డితో తమ గోడును వెళ్లబోసుకున్నారు. సానుకూలంగా స్పందించిన ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ఎన్నికల తర్వాత వారికి నివాస ప్రాంతాన్ని పరిశీలించి కాపాడుతానని హామీ ఇచ్చారు. ఈ ప్రాంతంపై ప్రత్యేకంగా దృష్టి సారించి పరిష్కరించనున్నట్లు చెప్పారు.

బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయం

▶ సనత్ నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి,

మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

నవతెలంగాణ- బేగంపేట్

అభివృద్ధిలో దేశానికే తెలంగాణ రాష్ట్రాన్ని రోల్ మోడల్‌గా తీర్చిదిద్దిన ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కుతుందని సనత్ నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. గురువారం మొండా డివిజన్ బండిమెట్, జైన్ భవన్, సజ్జన్ లాల్ స్ట్రీట్, టకారా బస్తీ, పాట్ మార్కెట్ ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అదేవిధంగా బండిమెట్, ఆదయ్య నగర్‌లలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాలను మంత్రి ప్రారంభించారు. ప్రచారంలో మంత్రికి పూలమాలలు, మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. రాష్ట్రం వచ్చిన తర్వాతనే సనత్‌నగర్ నియోజక వర్గంలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేశానన్నారు. 50 సంవత్సరాలలో జరగని అభివృద్ధి గడిచిన తొమ్మిదిన్నర సంవత్సరాలలో జరిగిందని తెలిపారు. సనత్ నగర్‌లో ఎవరు ఊహించని స్థాయిలో రూ. 1400 కోట్ల విలువైన అభివృద్ధి పనులు చేసినట్లు చెప్పారు. గతంలో



రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ ఎంతో అస్తవ్యస్తంగా ఉండి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని పేర్కొన్నారు. తిరిగి బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.400లకు వంట గ్యాస్ సిలెండర్, రేషన్ పై సన్నబియ్యం పంపిణీ వంటి కార్యక్రమాలు జరుగుతాయన్నారు. పేదల కోసం మరో లక్ష డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మిస్తామని చెప్పారు. మంత్రి వెంట మాజీ కార్పొరేటర్ ఆకుల రూప, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఆకుల హరికృష్ణ, నాయకులు తలసాని స్కైలాబ్ యాదవ్, నాగులు, రాములు, జయరాజ్, సత్యనారాయణ, మహేష్, అమర్ తదితరులు ఉన్నారు.

ప్రజల ఆశీర్వాదంతో హ్యాట్రిక్ ఖాయం

▶ డిప్యూటీ స్పీకర్, సికింద్రాబాద్

బీఆర్ఎస్ అభ్యర్థి తీగుల్ల పద్మారావు గౌడ్

నవ తెలంగాణ-ఓయూ

సికింద్రాబాద్‌లో తమ పార్టీ విజయం ఖాయమని, హ్యాట్రిక్ సాధించానున్నామని, కాలనీలు, బస్తీలనే తేడాలు లేకుండా అన్ని ప్రాంతాలను సరిసమానంగా అభివృద్ధి చేశామని డిప్యూటీ స్పీకర్, సికింద్రాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా బౌద్ధనగర్ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో స్థానిక కార్పొరేటర్ కంది శైలజతో కలిసి పద్మారావు గౌడ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడకుండా రాజకీయాలకు అతీతంగా వివిధ ప్రాంతాలను అభివృద్ధి చేశామని, సికింద్రాబాద్‌ను అభివృద్ధిలో నడుపుతున్నామని పద్మరావు గౌడ్ అన్నారు. 10 సంవత్సరాల కాలంలో తాము చేపట్టని పనులు లేవని, అన్ని మౌలిక వసతుల పై దృష్టి



పెట్టమని తెలిపారు. విద్య, వైద్య రంగాలకు ప్రాముఖ్యతను కల్పిస్తూనే సంక్షేమ కార్యక్రమాల్లో సికింద్రాబాద్‌ను అగ్రభాగంలో నిలిపినట్లు పద్మారావు గౌడ్ పేర్కొన్నారు. డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, కార్పొరేటర్లు రాసూరి సునీత రమేష్, లింగాని ప్రసన్న లక్ష్మి శ్రీనివాస్, సీనియర్ నేత సుంకు రాం చందర్, కంది. నారాయణ పాల్గొన్నారు. లలితానగర్, బ్యాంక్ కాలనీ, అంబర్ నగర్, బౌద్ధనగర్, రాఘవేంద్ర నగర్ తదితర ప్రాంతాల్లో పద్మారావు గౌడ్ పాదయాత్ర సాగింది. అన్ని ప్రాంతాల్లో స్థానికులు పద్మారావు గౌడ్‌కు స్వాగతం పలికారు.

కంటోన్మెంట్‌లో బీజేపీకి టీడీపీ మద్దతు

నవతెలంగాణ- కంటోన్మెంట్:

టీడీపీ తెలంగాణ రాష్ట్ర అధిష్టానం మేరకు కంటోన్మెంట్ నియోజకవర్గంలోని బీజేపీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ గణేష్ కు తమ పూర్తి మద్దతిస్తున్నట్లు టీడీపీ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి మధుసూదన్, టీడీపీ పార్టీ సీనియర్ నాయకుడు జనగాం నరసింహులు తెలిపారు. కంటోన్మెంట్ లో శ్రీ గణేష్ ను ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని వారు ఒక ప్రకటనలో తెలిపారు.

క్రీడాలోపాలతో పాటు పౌష్టికార లోపం ఎక్కువే

▶ ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ డాక్టర్ నందిత...

నవతెలంగాణ-బంజారా హిల్స్

ప్రస్తుత జీవనశైలిలో విద్యార్థుల్లో వివిధ రకాల ఆక్టివిటీస్‌తో పాటు పౌష్టికార లోపం ఎక్కువగా ఉందని ఇలాగే కొనసాగితే భవిష్యత్తు తరం ఆరోగ్యం ప్రమాదంలో పడే పరిస్థితులు ఎక్కువగా ఉన్నాయని అమీర్ పేట ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ జనరల్ ఫిజిషియన్ డా.నందిని తెలిపారు. ఈ మేరకు గురువారం అమీర్ పేట ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ వారు బోయినపల్లి కేంద్రీయ విద్యాలయంలో విద్యార్థులకు ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. రెండు రోజుల పాటు సాగిన ఈ క్యాంపులో విద్యార్థులకు బరువు, ఎత్తు పరీక్షించి వారికి సంబంధించిన ఇతర ఆరోగ్య సంబంధిత అంశాలైన గుండె పోటు, శరీరంపై మచ్చలు, వివిధ అంశాలపై ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్‌కు చెందిన నేతృత్వంలోని వైద్య పరీక్షలు నిర్వహించారు. విద్యార్థుల కంటికి సంబంధించిన పరీక్షలను ఈ క్యాంపులో భాగంగా ఆప్టోమెట్రిస్ట్ మిస్ తస్నీమ్ నిర్వహించారు. జంక్ ఫుడ్ కాకుండా మంచి పౌష్టికాహారం స్వీకరించాలని తద్వారా లభించే



పలు లాభాలను వివరించారు. ఈ ఉచిత క్యాంపులో సుమారు 300 మందికి పైగా విద్యార్థులకు వైద్య బృందం పరీక్షలు నిర్వహించి తగిన సూచనలు చేశారు. ఈ ఆరోగ్య శిబిరంలో డా.నందిని, నర్సింగ్ సిబ్బంది తాతాజీ, దుర్గ, అలీ లతో పాటూ మిస్ తస్నీమ్, ఆప్టోమెట్రిస్ట్, ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ క్యాంపు కోఆర్డినేటర్ పెంచల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే పేదలందరికీ న్యాయం

నవతెలంగాణ - బంజారా హిల్స్

కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు ప్రకటించగానే ఎలా సాధ్యమని ఎదురు ప్రశ్నించడం మానుకోవాలని, అధికారంలో ఉన్న మీరు పది సంవత్సరాలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ఎందుకు అమలు చేయలేదని ఖైరతాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పి.విజయ రెడ్డి అన్నారు. గురువారం నియోజకవర్గ పరిధిలోని జూబ్లీహిల్స్ డివిజన్ సోమాజిగూడ డివిజన్‌లో ఇంటింటి ప్రచారంలో ప్రజలకు ఆరు గ్యారెంటీల గురించి ప్రజలకు వివరిస్తూ జ్ఞానీ జైల్ సింగ్ నగర్, స్వామి వివేకానంద నగర్ ఫీలింనగర్, బీఎస్‌మక్త, ఎంఎస్ మాక్తలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ గత పది సంవత్సరాలలో బీఆర్ఎస్ ప్రభుత్వం గ్యాస్ పై ఒక్క రూపాయి కూడా తక్కువ చేయలేదు కానీ కాంగ్రెస్ పార్టీ రూ.500లకే గ్యాస్ ఇస్తామని ప్రకటించగానే బీఆర్ఎస్ వాళ్లు రూ.400కే గ్యాస్ ఇస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. ఓట్ల కోసం మరొకసారి ప్రజలను మోసం చేయడానికి వస్తున్నారని ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించి వారికి బుద్ధి చెప్పాలని,



పేదలందరికీ కాంగ్రెస్ హాయంలోనే న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ నియోజకవర్గం లోని మాజీ కార్పొరేటర్లు, పలు డివిజన్ల అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్‌యుఐ నాయకులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు, బస్తీ వాసులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
శుక్రవారం | నవంబర్ 17 2023 | www.navatelangana.com

ముజీబ్ ఆధ్వర్యంలో ఎంఎన్‌జే క్యాన్సర్ ఆస్పత్రిలో అన్నదానం

నవతెలంగాణ-సిటీ బ్యూరో

తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్ యూనియన్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు, అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు డాక్టర్ సయ్యద్ మజీదుల్లా హుస్సేని (ముజీబ్) ఆధ్వర్యంలో గురువారం మెహదీ నవాజ్ జంగ్ క్యాన్సర్ ఆసుపత్రిలో 600 పేద అటెండర్లకు నాణ్యమైన ఆహారాన్ని పంపిణీ చేశారు. డాక్టర్ ముజీబ్ మాట్లాడుతూ తన తల్లిదండ్రుల ఆశీర్వాదం, కుటుంబ సభ్యుల సంపూర్ణ మద్దతుతో సామాజిక కార్యక్రమాలు నిర్వహించడం అదృష్టంగా భావిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సీనియర్ డాక్టర్ బెంజిమెన్, కేంద్ర సంఘం నాయకులు పర్వతాలు, చంద్రశేఖర్ జిల్లా సహ అధ్యక్షులు కే.ఆర్.రాజ్ కుమార్, సభ్యులు కుర్రాడి



శ్రీనివాస్, వైదిక్ శస్త్ర, శ్రీధర్ నాయుడు, ముఖీం ఖురేషి, ఆస్పత్రి కోశాధికారి శేఖర్, జిల్లా ఏపీఆర్ఓ మహమ్మద్ వహీద్, ముస్తఫా షరీఫ్ , హబీబ్ చావుష్ పాల్గొన్నారు.

బండపల్లి చూపు ఎటువైపు..

- ఆయన కోసం ఇరుపార్టీల ప్రయత్నాలు.. సన్నిహితులతో నిత్య మంతనాలు..
- ఏ పార్టీలో చేరుతారోనని చర్చనీయాంశంగా మారిన వైనం

నవ తెలంగాణ- ఓయూ

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఆకిషా ఫౌండేషన్ చైర్మెన్, సికింద్రాబాద్ నియోజకవర్గంలో గత ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓటమి పాలైన బండపల్లి సతీష్ గౌడ్ ఇటీవలే తనకు బీజేపీ సీటు రాక పోవడంతో ఆ పార్టీకి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. దీనితో ఆయన మళ్ళీ ఏ పార్టీలో చేరుతారన్న విషయం సర్వత్ర చర్చమాశనీయంగా మారింది. అమెరికాలో యుఎస్ చేసి అక్కడే సొంత బిజినెస్ ఏర్పాటు చేసుకున్నారు. గత పది సంవత్సరాల క్రితం బీజేపీలో సికింద్రాబాద్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థిగా గత ఎన్నికల్లో పోటీ చేసి ఓటమి చెందిన అప్పటి నుండి పార్టీ అభివృద్ధి కోసం పని చేస్తూ పార్టీ ఇచ్చిన ప్రతి పిలుపు లో చురుగ్గా పాల్గొన్నారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటున్నారు. మరొక వైపు కష్టాల్లో ఉన్న కార్యకర్తలను ఆదుకున్నారు. సున్నితమైన మనస్సున్న బండపల్లి సతీష్ ఓటమి తరువాత పార్టీలో గ్రూపులతో కొంత ఇబ్బందులు ఎదుర్కొన్నారు. స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై రాజీలేని పోరాటం చేసి, ప్రభుత్వ స్థలాల సంరక్షణ కోసం



ఉద్యమించారు.

సేవాలో మనసున్న మహరాజ్

ఆకిషా ఫౌండేషన్ ద్వారా చలివేంద్రలు, ఉచిత మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి కరోనా సమయంలో మొదటగా ఎన్ 95 మాస్కులు, శానిటేషన్, హెడ్ మాస్కులు స్థానికంగా ఉన్న అన్ని బస్తీ వాసులకు అందజేసి ఓదార్యం చాటుకున్నారు. కొంతమంది నిరుపేదలకు రేషన్ కూడా అందజేసి వారి మన్ననలు పొందారు. కష్టాల్లో ఎవరు ఉన్న సహయం అడిన వెంటనే తన వంతు సాయం చేసేవారు.

ఆధ్యాత్మికత సేవాలకు ఆద్యుడు..

సికింద్రాబాద్ నియోజకవర్గ పరిధిలో గత కొన్ని సంవత్సరాలుగా చిలకలగూడలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తూ నిత్యం 8 వేల మందికి అన్నదానం చేసి, నిత్యం రాత్రి మహా హరతి ఇచ్చి రికార్డ్ సృష్టించారు. మరొకవైపు శివరాత్రి వేడుకలను రాత్రి ప్రత్యేక పూజలు ఏర్పాటు చేసి జాగారం ఉన్న భక్తులకు పండ్లు, పండ్ల రసాలు, పాలహారాలు ఇచ్చి స్థానికంగా ఆధ్యాత్మిక సేవాల్లో ప్రత్యేక భక్తి ముద్ర సొంత చేసుకున్నారు.

ప్రయాణం ఎటు ?

ఇటీవలే రాజీనామా చేయడంతో ఆయన ఏ పార్టీలో చేరుతారో స్థానికంగా చర్చమాశనీయంగా మారింది. ఇప్పటికే ఆయనను డిప్యూటీ స్పీకర్ పద్మరావు తమ పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ అభ్యర్థి అదం సంతోష్ కూడా కలిసి మరి ఆహ్వానించారు. సతీష్ కూడా ఎటు తేల్చుకోలేకపోతున్నారు. సన్నిహితులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, రాజకీయ నిపుణుల సలహాలు సూచనలు స్వీకరించి రానున్న రెండు రోజుల్లో ఒక పార్టీలోకి చేరేందుకు సన్నాహాలు చేస్తున్నారని తెలిసింది. మరొక వైపు బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నుండి కూడా ఒత్తిడి పెరుగుతుంది. స్థానికంగా ఉన్న ఎమ్మెల్యే అభ్యర్థిని గెలిపించుకొని తన సత్తా చూపించే దిశగా అడుగులు వేస్తున్నారని ఆయన సన్నిహితులు చెబుతున్నారు. బీజేపీ అభ్యర్థిని మాత్రం ఓడించేందుకే చాపకింద నీరులా సర్వశక్తులు ఒడ్డుతున్నారు. ఆయనకు స్థానికంగా పట్టు, మంచితనం, ఉన్నత చదువులు, అనింటికి మించి సౌమ్యుడు కావడంతో ఆయన ఏ పార్టీలో చేరిన స్థానికంగా ఆ అభ్యర్థి గెలుపు సునా యాసం అవుతుందని నియోజకవర్గ వ్యాప్తంగా చర్చ సాగుతోంది.

ప్రపంచం కాలుష్యం కొరలో కొట్టుమిట్టులాడుతోంది

- స్టార్ హాస్పిటల్ స్పెషలైజ్డ్ క్రానిక్ అబ్స్ట్రక్టివ్ పల్మోనాలజీ డిసీజ్ (సీఓపీడీ) వైద్యుల బృందం..

నవతెలంగాణ-బంజారా హిల్స్

ప్రపంచ సీఓపీడీ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్టార్ హాస్పిటల్ డెడికేటెడ్ క్రానిక్ అబ్స్ట్రక్టివ్ పల్మోనాలజీ డీసీజ్ (సీఓపీడీ) స్పెషాలిటీ క్లినిక్‌ను ప్రారంభించారు. ఈ క్లినిక్ సీఓపీడీ బాధిత రోగులకు ప్రత్యేక సంరక్షణ అందించడం, వ్యాధి నిర్వహణ గురించి అవగాహన పెంచడమే లక్ష్యంగా పనిచేస్తుందని వైద్యుల బృందం యజమాన్యం ప్రకటించింది. స్టార్ సీఓపీడీ స్పెషాలిటీ క్లినిక్‌లోని అనుభవజ్ఞులైన పల్మోనాలజిస్ట్‌ల ప్రత్యేక బృందం సీనియర్ కన్సల్టెంట్ పల్మోనాలజీ, క్రిటికల్ కేర్, డా. చందనారెడ్డి, కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ పల్మో నాలజీ, డాక్టర్ అనురాధ, కన్సల్టెంట్ క్లినికల్, ఇంటర్వెన్షనల్ పల్మోనాలజీ, డా.కిషన్ శ్రీకాంత్ జువ్వ, పల్మోనాలజీ కన్సల్టెంట్స్ డాక్టర్ కనిష్క కావూరి, డాక్టర్ లక్ష్మీ భావన చుక్కపలిల బృందం సీఓపీడీ రోగుల జీవన నాణ్యతను పెంపొందించడానికి సమగ్ర సంరక్షణ ఈ రంగంలో తాజా పురోగతిని అందించడానికి కట్టుబడి ఉందనీ తెలియజేస్తూ బ్రోచర్‌ని ఆవిష్కరించారు. సీఓపీడీ



స్పెషాలిటీ క్లినిక్ ప్రారంభించడంతో పాటు, స్టార్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ పల్మోనాలజీకి చెందిన సభ్యులు ఊపిరితిత్తులు, ఆరోగ్యం, పర్యావరణ అవగాహన ప్రోత్సహించడానికి అర్ధవంతమైన చొరవలో నిమగ్నమయ్యారు.

శ్వాసకోశ శ్రేయస్సును నిర్వహించడంలో ఆరోగ్యకరమైన వాతావరణం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పేందుకు బృందం మొక్కలు పంపిణీ చేసి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని ప్రపంచం ప్రస్తుతం కాలుష్య కొరలో చిక్కుకుందని దాన్ని నిర్మూలించడానికి పరిరక్షించడానికి మొక్కలను నాటాలన్నారు. స్టార్ హాస్పిటల్ సీఓపీడీ స్పెషాలిటీ క్లినిక్ అత్యాధునిక సాంకేతికత నైపుణ్యం కలిగిన వైద్యుల బృందం రోగిని సంరక్షించడానికి అన్ని పరికరాలను అందుబాటులోకి తీసుకువచ్చి సంపూర్ణమైన ఆరోగ్యాన్ని అందించడానికి వైద్య పరీక్షలు అందించి సీఓపీడీతో పోరాడుతున్న వ్యక్తులకు ఆశాజ్యోతిగా ఉపయోగపడుతు సమాజంలో శ్వాసకోశ ఆరోగ్యాన్ని అభివృద్ధి చేసే విస్తృత స్థాయిలో ప్రచారం చేస్తూ ముందుకు వెళ్తామని సూచించారు. మరింత సమాచారం కోసం లేదా అపాయింట్ మెంట్ షెడ్యూల్ చేయడానికి, దయచేసి 07969250191 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

ప్రచారంలో దూసుకుపోతున్న సంతోష్ కుమార్..



నవ తెలంగాణ-ఓయూ

సికింద్రాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి ఆదం సంతోష్ కుమార్ ప్రచారంలో దూసుకుపోతున్నారు. గురువారం సీతా ఫలమండి డివిజన్ లోని బ్రాహ్మణ బస్తీ, జంగిల్ బస్తీ, ఉప్పర్ బస్తీలో వేలాది మంది కార్యకర్తలతో కలిసి ఆయన పాదయాత్ర చేపట్టారు. ఇంటింటికి వెళ్తూ తనను భారీ మెజారిటీతో గెలిపించాలని సికింద్రాబాద్ నియోజకవర్గంను అభివృద్ధి చేస్తామని ప్రజలకు వివరించారు. ఆదం సంతోష్ కుమార్ పాదయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. ఆదం సంతోష్ కుమార్‌ను భారీ మెజారిటీతో గెలిపించుకుతీరుతామని డివిజన్ ప్రజలు హామీ ఇచ్చారు. కాంగ్రెస్ హయాంలో చేసిన అభివృద్ధి, ఆరు గ్యారెంటీలే గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. తాను గెలిచాక సికింద్రాబాద్ నియోజకవర్గ రూపురేఖలు మర్చుతామని, రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా సికింద్రాబాద్‌ను తీర్చిదిద్దుతామన్నారు. ఇందిరమ్మ రాజ్యంలోనే సబ్బండ వర్గాల ప్రజలు సంతోషంగా ఉంటారని పేర్కొన్నారు. 70 సంవత్సరాల తర్వాత స్థానికునికి ఎమ్మెల్యే టిక్కెట్ వచ్చిందని, 35 సంవత్సరాలుగా ప్రజా సేవలో ఉన్న తనను భారీ మెజారిటీతో గెలిపించాలని సంతోష్ కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఆదం ఉమాదేవి, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆదం సృజన్, దాడిగా సందీప్ రాజ్, అనిల్, వహిదుద్దిన్, కొండల్ వెంకటేశ్వర రావు,గంటా రాజు సాగర్, జయరాజు, షకీల్ ఖాన్ పాల్గొన్నారు.

కార్యకర్తలు శ్రమించి మెజారిటీ పెంచేలా కృషి చేయాలి

నవ తెలంగాణ-ఓయూ

సికింద్రాబాద్‌లో తమ పార్టీ విజయం ఖాయమని, హ్యాట్రిక్ సాధించానున్నామని కార్యకర్తలు మరింత శ్రమించి మెజారిటీ పెంచేలా కృషి చేయాలని డిప్యూటీ స్పీకర్, సికింద్రాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి తీగుల్ల పద్మారావు గౌడ్ పిలుపునిచ్చారు. సికింద్రా బాద్ అసెంబ్లీ నియోజకవర్గ బీఆర్ఎస్ ప్రతినిధుల సమావేశం బౌద్దనగర్‌లోని ఉస్మానియా గార్డెన్స్‌లో జరిగింది. సోషల్ మీడియా ప్రతినిధులు, బూత్ కమిటీల ప్రతినిధులు, సీనియర్ నేతలు పాల్గొన్న ఈ సమావేశంలో డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ మాట్లాడుతూ ఎన్నికల్లో తమ పాదయాత్రకు మంచి స్పందన లభిస్తోందని తెలిపారు. తమ వెంట నిరంతరం కార్యకర్తలు కృషి చేస్తున్నారని వారికి రుణపడి ఉంటామన్నారు. సోషల్ మీడియాను సమర్ధవంతంగా వినియోగించుకొని సీఎం కేసీఆర్‌కు అనుకూలంగా ప్రచారం ముమ్మరం చేయాలని పద్మారావు గౌడ్ సూచించారు. డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, కార్పొరేటర్లు కంది శైలజ, సామల హేమ, రాసురి సునీత, లింగాని ప్రసన్న లక్ష్మి శ్రీనివాస్ లతో పాటు పెద్ద సంఖ్యలో నేతలు పాల్గొన్నారు.

అది నిరుద్యోగుల బస్సు యాత్ర కాదు
కాంగ్రెస్ రాజకీయ నిరుద్యోగుల బస్సు యాత్ర

- బీఆర్ఎస్‌వీ రాష్ట్ర నాయకులు తుంగ బాలు

నవ తెలంగాణ-ఓయూ



కాంగ్రెస్ చేపట్టిన నిరుద్యోగుల బస్సుయాత్ర పేరు రాజకీయ నిరుద్యోగుల బస్సు యాత్ర అని పేరు పెడితే బాగుంటుందని బీఆర్ఎస్‌వీ రాష్ట్ర నాయకులు తుంగ బాలు ఎద్దేవా చేశాడు. గత తొమ్మిదేళ్ల కేసీఆర్ పాలనలో 1.65లక్షల ఉద్యోగాలు భర్తీ చేశారు. ఇంకా 85 వేల ఉద్యోగాలు భర్తీ ప్రక్రియలో ఉన్నాయని నిరుద్యోగుల పక్షాన ఉన్నది కేసీఆర్ మాత్రమేనని ఉద్యోగులను భర్తీ చేసేది కూడా బీఆర్ఎస్ ప్రభుత్వమేన్నారు. కర్ణాటక రాష్ట్రం లోని 5లక్షల ఖాళీలని భర్తీ చేయలేని కాంగ్రెస్ తెలంగాణలో ఉద్యోగాలను భర్తీ చేస్తాదంటే తెలంగాణ నిరుద్యోగులు నమ్మే స్థితిలో లేరన్నారు. 10 జిల్లాలను 33 జిల్లాలు చేసి స్థానికులకు ఉద్యోగాలు దక్కాలని 7 జోన్లు, 95 శాతం స్థానిక కోటాని అమలు చేస్తుంటే, కాంగ్రెస్ ఓర్వలేక అమాయక నిరుద్యోగులను మభ్యపెడుతూ ఈ రాజకీయ క్రీడలో పావులుగా మలచుకుంటుందన్నారు. విద్యార్థి శక్తి, నిరుద్యోగ యుక్తి ముందు ఎన్ని బస్సు యాత్రలు చేసిన మళ్ళీ పట్టం కట్టేది కేసీఆర్ కే అనే విషయం గుర్తించుకోవాలని ఒకవైపు నిరుద్యోగులకు ప్రభుత్వ రంగంలో, ప్రైవేటు రంగంలో, స్వయం ఉపాధి కల్పనలో బీఆర్ఎస్ ఎప్పుడు అండగా ఉంటుందన్న విషయం ప్రతి నిరుద్యోగికి గుర్తుంది కాబట్టే బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటు వేసి తెలంగాణ ఆత్మగౌరవం చాటనున్నారని తెలిపారు.

నియోజకవర్గ అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వివిధ కాలనీ, బస్తీలకు చెందిన సంక్షేమ సంఘం సభ్యులు గురువారం ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్‌ను వారి నివాసం వద్ద కార్యాలయంలో కలిశారు. తమ కాలనీ లలో మౌలిక సదుపాయాలు కల్పించినందుకు అలాగే అర్హులైన తమ కాలనీ బస్తీ వాసులకు ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని, వివిధ శుభకార్యాలకు రావలసిందిగా ఎమ్మెల్యేకి వినతి పత్రాలు ఆహ్వాన పత్రికలు అందజేశారు.

6 గ్యారెంటీలతో కాంగ్రెస్ విజయం ఖాయం



▸ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మైనంపల్లి హన్మంతరావు

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలే మల్కాజిగిరిలో తనను మరో మారు గెలిపిస్తాయని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మైనంపల్లి హన్మంతరావు అన్నారు. వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని శ్రీ సాయి నగ ర్, అంబేద్కర్ నగర్, రేణు క నగర్ ఏరియాలలో కాల నీవాసులు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాను మల్కాజిగిరి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి, సేవా కార్యక్రమాలను చూసి రానున్న ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఈ సారి తనను గెలిపిస్తే అపరిష్కృతంగా మిగిలిన స్థానిక సమస్యలను పరిష్కరించేలా తగిన చర్యలు తీసుకుంటానని హమీ నిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పంజా శ్రీనివాస్ యాదవ్, నాయకులు పిట్టల శ్రీనివాస్, పిడుగు వెంకటేష్, మోమిన్ భాష, రహీంభాయ్, లక్ష్మీ నారాయణ, బి కే శ్రీనివాస్, పిట్టల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్‌లో కాంగ్రెస్‌ని గెలిపించుకుందాం



● కె.యం.ప్రతాప్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ,129 సూరారం డివిజన్ పరిధిలోని సంజయ్‌గాంధీనగర్‌కు చెందిన అనిల్ (బుజ్జి) కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు విచ్చేసి రంగారెడ్డి జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షులు, పెద్దలు శ్రీ కె.ఎం. ప్రతాప్‌ని కలిశారు.ఈ సందర్భంగా కె.ఎం. ప్రతాప్ మాట్లాడుతూ ఎటు చూసినా దోపిడీ విధానాల వల్ల ప్రజల్లో మార్పు వచ్చిందన్నారు. దేశంలో కులాలు, మతాలు అన్నిటినీ కలుపుకుని పోయే పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ సిపాయిలుగా ప్రతి బస్తీ, కాలనీలో తిరిగి ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలను వివరించాలన్నారు. ఈ అహంకార ప్రభుత్వానికి ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పాలన్నారు. ఈ నెల 30వ తేదీన జరిగే శాసనసభ ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటువేసి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొలన్ హన్మంతరెడ్డి ని అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కె.పి. విశాల్‌గౌడ్‌గారు, విల్సన్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



కార్తీక మాసం పురస్కరించుకుని ఈ నెల 19న(ఆదివారం)న శెట్టిబలిజ వనభోజనాల కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆ సంఘం నేతలు పేర్కొన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ హెచ్ఎంటీ కాలనీలోని శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ఆవరణలో గల హరిహర కల్యాణ మండపంలో ఉదయం 9 గంటల నుండి "ఐకమత్యపు వనభోజన" కార్యక్రమాలు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. ఈ మేరకు హెచ్ఎంటీ కాలనీలోని శ్రీవారి ఆలయ ఆవరణలో వనభోజన మహొత్సవ పోస్టర్‌ను శెట్టిబలిజ సంఘ సభ్యులు గురువారం విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివారం ఉదయం నుండి సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటల పోటీలు, సమావేశం ఉంటుందని అనంతరం బహుమతులను అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శెట్టిబలిజ సంక్షేమ సంఘం అధ్యక్ష కార్యదర్శులు, సంఘం నేతలు పాల్గొన్నారు.

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

అసెంబ్లీకి నన్ను పంపితే సమస్యలు పరిష్కరిస్తా



▸ కాంగ్రెస్ అభ్యర్థి బండి రమేష్

నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి డివిజన్‌లో స్థానిక కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి బండి రమేష్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం కోర్డినేటర్ డాక్టర్ సత్యం శ్రీరంగం, సీనియర్ నాయకులు గొట్టే ముక్కల వెంకటేశ్వరావులతో కలిసి కూకట్‌పల్లి గ్రామంలోని సర్దార్ పాపారాయుడు, వడ్డేపల్లి నర్సింగరావుల విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక డివిజన్‌లోని శ్రీకాకుళం బస్తీ, విజ్ఞాన్ పూరి, మైత్రి నగర్, సాయిబాబా నగర్ కాలనీ, దయార్ గూడ లోని ప్రజలకు, ఆరు గ్యారెంటీల పథకాలను ప్రచారం చేస్తూ వివరాలు తెలిపారు. ఈ సందర్భంగా అసెంబ్లీ అభ్యర్థి బండి రమేష్ మాట్లాడుతూ.. ఈ నియోజకవర్గంలో చాలా సమస్యలు ఉన్నాయన్నారు. ఈ సారీ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి నన్ను గెలిపించి అసెంబ్లీకీ పంపిస్తే దశలవారీగా సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు. కేసీఆర్, కేటీఆర్, కవితలకు మీ కుటుంబ పాలనాలో ఎన్ని పథకాలు అమలు చేశారు. అందులో ఎన్ని పథకాలు వంద శాతం పూర్తి చేశారు. మీరు చేసిన అభివృద్ధి ఏమిటి, లిక్కర్ దందా, భూకబ్జాలు, ఇసుకు మాఫియా, ఉద్యోగులకు ఒకటో తారీఖున ఏ నెల అయినా జీతాలు అందించారా అని ప్రశ్నించారు. పదేండ్ల పాలనకె గుడి భూములు, ప్రభుత్వ భూములు, ఇప్పుడు ఆర్టీసీ భూములు ఇంకో అవకాశం ఇస్తే ఇంకేమి అమ్ముతావో అన్నారు. ప్రజల అందరికి మీరు చేసే మోసాలు మీ ప్రభుత్వ హత్యలు ఇంకా ఎన్నాళ్లు చేస్తారు. మీకు దమ్ము ఉంటే ఈ నియోజకవర్గం పై గానీ, రాష్ట్ర అభివృద్ధి పై గానీ, మీరు చేసిన అభివృద్ధి పై శ్వేతపత్రం విడుదల చేస్తానన్నారు. ఈ నియోజకవర్గంలో మాధవరం నువ్వు నీ అవినీతి పాలనాలో ప్రజలకు కనీసం మౌలిక వసతులను కలిపించలేక పోయావు అలాగే నా పై తప్పుడు ప్రచారం చేస్తున్నావు కదా నేనేంటో ప్రజలందరికి తెలుసు అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు మేకల రమేష్, సీనియర్ నాయకులు సురేష్, రమేష్, గోపి, లక్ష్మణ్, పాల్గొన్నారు.

కోలన్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, 130 సుభాష్ నగర్ డివిజన్ పరిధిలోని రాంరెడ్డి నగర్‌కి చెందిన మధు ఆధ్వర్యంలో సాయికుమార్, వివేక్, టున్న, పరమేష్, అంజి, లింసన్, అమృతరావు, సలీమ్, చింటూ, సూరి, శేఖర్, మహేష్, సూరజ్, అనిల్, సంతోష్, దేవేంద్ర ప్రసాద్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలు, నాయకులు కాంగ్రెస్ గెలుపు కోసం కలిసికట్టుగా ఐక్యమత్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు. ప్రతీ ఒక్కరు 15 రోజుల పాటు రెట్టింపు ఉత్సాహంతో కష్టపడి పనిచేస్తే చాలు ఐదేళ్ల పాటు తనకు సేవ చేసే అవకాశం దక్కుతుందని కోలన్ హన్మంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఆరు గ్యారంటీ పథకాలతో పాటు మరెన్నో పథకాలను అమలు చేయనున్నట్లు తెలిపారు. ఏకకాలంలో రూ.2లక్షల రైతు రుణమాఫీ చేయనున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ ప్రజావ్యతిరేక విధానాలు, మభ్యపెట్టే మాటలను ప్రజలు నమ్మరాదన్నారు. పార్టీ కోసం కష్టపడి పని చేసిన ప్రతి ఒక్కరికి సమచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు.

సీల్డ్ కవర్ సీఎం కావాలా... సింహం లాంటి సీఎం కేసీఆర్ కావాలా



● ఐడీపీఎల్ చౌరస్తా, షాపూర్ చౌరస్తాలో, రోడ్ షోలో మంత్రి కేటీఆర్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

సీల్డ్ కవర్ సీఎం మాకొద్దని సింహం లాంటి సీఎం కేసీఆర్ కావాలని రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు, ఐటీ మంత్రి కేటీఆర్ అన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా గురువారం రాత్రి కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఐడీపీఎల్ చౌరస్తాలో బీఆర్ఎస్ అభ్యర్థి కెపి. వివేకానంద్, నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుల ఆధ్వర్యంలో నిర్వహించిన" రోడ్ షో" కార్యక్రమానికి హాజరై ప్రజలనుదేశించి మాట్లాడారు. గడిచిన తొమ్మిదిన్నర సంవత్సరాల పాలనలో తెలంగాణ రాష్ట్ర రూపురేఖలే మార్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. కోట్లాది రూపాయలు వెచ్చించి కుత్బుల్లాపూర్ నియోజక వర్గాన్ని ఆదర్శవంతంగా అభివృద్ధి చేశామన్నారు. కరెంటు మంచినీటి సమస్య శాశ్వతంగా పరిష్కరించుకోగలిగామన్నారు. కాంగ్రెస్ పాలనలో స్కాములు రాజ్యమేలాయని బీఆర్ఎస్ పాలనలో స్కీములు రాజ్యమేలుతున్నాయని అన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా ఉన్నారన్నారు. సంక్షేమ పథకాల అమలులో రాష్ట్రం అగ్రగామిగా అభివృద్ధి పథంలోకి దూసుకెళుతుందన్నారు. ఢిల్లీ నేతలు మన తలరాతలు మారుస్తారా ...వారి విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. కాంగ్రెస్ చీఫ్ రేవంత్ రెడ్డి ఎన్ని జిమ్మిక్కులు చేసినా కాంగ్రెస్ ఖేల్ కతం దుకాణం బంద్ అని రేవంత్ రెడ్డి వన్ మంత్ రెడ్డి అని ఎద్దేవా చేశారు. ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్ అధికారంలోకి వస్తాడని స్థానిక ఎమ్మెల్యే కేపీ. వివేకనంద్‌ను హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాల్సిన బాధ్యత మీ అందరిపైన ఉందని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రవేశపెట్టబోయే పథకాల గురించి క్లుప్తంగా ప్రజలకు వివరించారు. సీఎం కేసీఆర్ పాలన పట్ల ప్రజలు పూర్తివిశ్వాసంతో ఉన్నారని ప్రజల ముఖాల్లో సంతోషం కనబడుతుందన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో బీజేపీ ,కాంగ్రెస్ పార్టీలు ఓటు బ్యాంకు రాజకీయాలతో ప్రజలను మోసం చేసేందుకు మాయల పకీర్ల వేషాల్లో వస్తారని ప్రజలు వారి మాటలు నమ్మొద్దని హితువు పలికారు. మీకు సేవకుడిగా నిరంతరం పనిచేస్తానని తనను ఆశీర్వదించి మూడోసారి హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా గెలిపించాలని అభ్యర్థించారు. ఈ రోడ్ షోలో కార్పొరేటర్లు, బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం షాపూర్ నగర్‌లో జరిగిన రోడ్ షో బయలుదేరారు.

కాంగ్రెస్‌తోనే సుస్థిర పాలన : కొలన్



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కాంగ్రెస్ పార్టీతోనే దేశంలో రాష్ట్రంలో సుస్థిర పాలన సాధ్యమని కుత్బుల్లాపూర్ నియోజక వర్గ కాంగ్రెస్ అభ్యర్థి కొలన్ హనుమంత్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం సాయంత్రం గాజులరామారం డివిజన్ న్యూ లాల్ బహదూర్ నగర్ హనుమాన్ దేవాలయం వద్ద ప్రారంభమైన "రోడ్ షో" వివేకానంద నగర్ మీదగా శ్రీనివాసనగర్ కాలనీ నుండి రోడా మేస్త్రి నగర్, వల్లభాయ్ పటేల్ నగర్ లలో కాంగ్రెస్ శ్రేణుల మధ్య డీజే సౌండ్‌లతో కోలాహలంగా కొనసాగింది. అనంతరం ఖాజా పాన్ షాప్ వద్ద ఏర్పాటుచేసిన సభలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్‌కు అనుకూల పవనాలు వీస్తున్నాయని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే పార్టీ అమలుపరిచే 6 గ్యారెంటీలను వివరించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి జ్యోత్స్నా శివారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొంగునూరి ప్రభాకర్ రెడ్డి, అవిజె జేమ్స్, సంజీవ్ రెడ్డి, పండరి, డోరా అరుణ్, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అభివృద్ధి కోసం బీఆర్ఎస్‌ను గెలిపించాలి



- కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

అభివృద్ధి కోసం ప్రజలందరూ కారు గుర్తుకు ఓటు వేసి మరో మారు బీఆర్ఎస్‌ను గెలిపించాలని అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం ఆమె, డివిజన్ పరిధిలోని వేణుగోపాల్ నగర్, ఎగ్జిక్యూటివ్ కాలనీలలో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..కేసీఆర్ వంటి సమర్ధ వంతమైన నాయకత్వంతోనే తెలంగాణ రాష్ట్ర ప్రజలకు మరింత మేలు జరుగుతుందన్నారు. మల్కాజిగిరి నియోజకవర్గంలో ప్రజలందరూ మీ ప్రాంత అభివృద్ధి, సంక్షేమం కోసం కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజ శేఖర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ సాహు, కమిటీ సభ్యులు వీఎస్ రాజు, శ్రీనివాస్, రామకృష్ణ, విట్టల్ రెడ్డి, జార్జ్, శ్రీనివాస్, వీణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేరేడ్‌మెట్: బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరుతూ గురువారం బీఆర్ఎస్ నాయకులు వెంకటాపురం డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. డివిజన్ పరిధిలోని లక్ష్మీనారాయణ కాలనీ, ప్రోడెన్షియల్ బ్యాంక్ కాలనీ, గాయత్రి కాలనీలలో గడపగడపకు వెళ్ళి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. కారు గుర్తుకు ఓటు వేసి మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డిని గెలిపించాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, దేవేందర్, సంతోష్ కుమార్, మోసిన్, ప్రకాష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



నేరేడ్‌మెట్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి బీఆర్ఎస్‌ను గెలిపించాలని మర్రి మమతా రెడ్డి కోరారు. గురువారం ఆమె, నేరేడ్‌మెట్ డివిజన్ కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేం దర్ రెడ్డితో కలిసి డివిజన్ పరిధిలోని యాప్రాల్ బాపూజీ నగర్, ఉద్యోగుల కాలనీ, చిన్న కందిగూడలలో ఆమె ఇంటి ఇంటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసి బీఆర్ఎస్‌ను గెలిపించాలని ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో మూడోసారి బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం ఖాయమని చెప్పారు. ఏ రాష్ట్రంలో చేపట్టని అభివృద్ధి, సంక్షేమ పథకాలను సీఎం కేసిఆర్ అమలు చేస్తున్నారని చెప్పారు. ప్రతి ఒక్కరూ 'కారు' గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్‌ను గెలిపించాలని ఆమె కోరారు.





వన్డే ప్రపంచకప్ ఫైనల్లో టీమ్ ఇండియా అడుగు పెట్టిన సందర్భంగా బీఆర్ఎస్ మల్కాజిగిరి అసెంబ్లీ నియోజక వర్గ అభ్యర్థి శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి అభింధనలు తెలిపారు. సెమీఫైనల్లో న్యూజిలాండ్‌తో జరిగిన ఉత్కంఠ పోరులో భారత్ ఘనవిజయం సాధించి ఫైనల్‌కు చేరుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఇదీ ప్రతీ భారతీయుడు గర్వించదగ్గ సందర్భం అని ఒక ప్రకటనలో తెలిపారు. ఫైనల్‌లో గెలిచి భారత్ తన సత్తా చాటాలని, బెస్ట్ విషెస్ టీమ్ ఇండియా అని తెలిపారు.
నవతెలంగాణ-మల్కాజిగిరి/నేరేడ్‌మేట్

మైనార్టీల సంక్షేమానికి పాటుపడే పార్టీ బీఆర్ఎస్



- ఎమ్మెల్యే కేపీ వివేకానంద

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన అల్ హక్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, ఎమ్మెల్యే కేపీ వివేకానంద అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మునుపెన్నడూ లేని విధంగా మైనారిటీలకు ప్రాధాన్యతనిస్తూ వారి సంక్షేమం పాటుపడిన పార్టీ కేవలం బీఆర్ఎస్ మాత్రమేనన్నారు. మన సంక్షేమం కోసం పాటుపడే బీఆర్ఎస్ పార్టీని భారీ మెజార్టీతో హ్యాట్రిక్ విజయని అందించి ఆశీర్వదించాలన్నారు. ఇందులో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని ఓటర్లు డిసెంబర్ 30న జరిగే ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటు 3వ నెంబర్ పై వేసి ముచ్చటగా మూడవసారి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆల్ హక్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మహమ్మద్ షఫిక్, ఉపాధ్యక్షులు మహమ్మద్ సలీం, అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు మహమ్మద్ సద్దాం హుస్సేన్, షేక్ ఫరీద్, మహమ్మద్ రజాక్, మహమ్మద్ ఖాసీమ్, మహమ్మద్ రాజు తదితరులు పాల్గొన్నారు.

కుత్బులాపూర్/దుండిగల్: కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నిర్వహించిన చేరికల కార్యక్రమంలో గురువారం బీఆర్ఎస్ నాయకులు, మల్లంపేట్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు నరహరి ఆధ్వర్యంలో పలువురు ఎమ్మెల్యే కే. పీ. వివేకానంద సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కే. పీ. వివేకానంద మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే నగరుశివారు మున్సిపాలిటీలలోని ప్రాంతాలలో రోడ్డు విస్తరణ, నూతన రోడ్డు నిర్మాణం, మౌలిక వసతుల కల్పనకు మహర్దశ లభించిందన్నారు. మనకోసం- మన ప్రాంత అభివృద్ధి కోసం పనిచేసే బీఆర్ఎస్ పార్టీని ముచ్చటగా మూడవసారి భారీ మెజార్టీతో గెలిపించుకునేందుకు నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో 3వ నెంబర్ పై ఓటు వేసి అఖండ విజయాన్ని అందించాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారు : పోతురాజు ప్రభాకర్, తలారి రమేష్, ఎన్. పెంటయ్య, ఎం.హరీష్ వర్ధన్, టి. విజయ, ప్రేమ్ చంద్, షాద్ రాజ్ తదితరులు ఉన్నారు.



దుండిగల్ : నిజాంపేట్ కార్పొరేషన్ పరిధి బాచుపల్లిలో జరిగిన చేరికల కార్యక్రమంలో టీడీపీకి చెందిన మాజీ ఎంపీటీసీ చంద్ర వెంకటేశ్వర్లుతో పాటు ఇతర టీడీపీ నాయకులు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ మక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ గడిచిన తొమ్మిదేళ్ల కాలంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, రానున్న రోజుల్లో ముచ్చటగా మూడవసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకొని మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడదామన్నారు. చేసిన అభివృద్ధిని, రాబోయే ఐదేళ్ల కాలంలో చేపట్టబోయే అభివృద్ధిని వివరించే మేనిఫెస్టోను ప్రజలకు వివరించి ముచ్చటగా మూడవసారి బిఆర్ఎస్ పార్టీ భారీ మెజార్టీతో హ్యాట్రిక్ విజయం సాధించేలా నాయకులు, కార్యకర్తలు పనిచేయాలన్నారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారు : టీడీపీ సీనియర్ నాయకులు రమేష్, కిషోర్, శ్రీహరి తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, నాయకులు గోపాల్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ ఆగం రాజు, కార్పొరేటర్లు ఆగం పాండు, కాసాని సుధాకర్, గాజుల సుజాత, నాయకులు అనిల్ తదితరులు పాల్గొన్నారు.



మంచి పనులెన్నో చేసాం మరో సారి ఆశీర్వదించండి

- ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ

నవతెలంగాణ-కూకట్‌పల్లి



ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని, ఆల్విన్ కాలనీ ఫేస్ వన్ శ్రీ హనుమాన్ దేవాలయంలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. ఆల్విన్ కాలనీ ఫేస్ 1, ఆల్విన్ కాలనీ ఫేస్ 2,తులసి నగర్, ధరణి నగర్, చక్రధర్ నగర్, వెంకట పాపయ్య నగర్, కాకతీయ నగర్, పంచమి కాలనీ, ఎల్లమ్మబండ కాలనీలలో ఇంటింటి ప్రచారం చేశారు. ఎల్లమ్మ బండలో బీఆర్ఎస్ పార్టీ కార్యలయంను బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ప్రభుత్వ విప్ అరెకపూడి గాంధీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ గాంధీ మాట్లాడుతూ ఆల్విన్ కాలనీ డివిజన్ రూపు రేఖలు మార్చడం జరిగిందన్నారు. అన్ని విధాలుగా అభివృద్ధి చేశామని తెలిపారు. ధరణి నగర్ వరద ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించి, అన్ని రకాల మౌలిక వసతులు కల్పించామని ప్రభుత్వ విప్ గాంధీ తెలియచేసారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రివర్యులు కేటీఆర్ సహకారంతో , అభివృద్ధి, సంక్షేమం అనే నినాదంతో 9 వేల కోట్ల రూపాయల నిధులతో శేరిలింగంపల్లి నియోజకవర్గం ను అభివృద్ధి చేశామని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ విజయమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నాం అని, ముఖ్యమంత్రి వర్యులు కేసీఆర్ నాయకత్వంలో అత్యధిక భారీ మెజారిటీతో విజయం సాధించడం ఖాయం అని ఈ విజయాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్‌కి కానుకగా ఇస్తామని ప్రభుత్వ విప్ గాంధీ తెలియచేసారు. మైనార్టీలకు జూ.కాలేజీలను డిగ్రీ కాలేజీలుగా అప్ గ్రేడ్ చేయడం వంటి నిర్ణయాలు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడతాయని ప్రభుత్వ విప్ గాంధీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, శ్రేయభిలాషులు తదితరులు పాలొన్నారు.

బండారి లక్ష్మారెడ్డిని గెలిపించాలని ప్రచారం



నవతెలంగాణ-కాప్రా

కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని మీర్‌పేట్ హెచ్‌బీ డివిజన్ పరిధిలోని హెచ్ బీ కాలనీ ఫేజ్-1లో గడప గడపకూ కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్‌రెడ్డిల ఆధ్వర్యంలో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీవాసుల సమస్యలు తెలుసుకుంటూ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రజా సంక్షేమ పథకాలను వివరిస్తూ లక్ష్మారెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. కాలనీవాసులు ఆసరా పెన్షన్, షాదీ ముబారక్ లాంటి పథకాలు అందుతున్నాయని చెప్పడం సంతోషాన్ని ఇస్తున్నాయని తెలిపారు. కార్యక్రమంలో సుఖేందర్ రెడ్డి, ముత్యంరెడ్డి, దేవేందర్, వెంకట్ రెడ్డి, సత్యనారాయణ, కాళిదాసు, నవీన్, యాదిరెడ్డి, డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

భూ కబ్జాలకు కేరాఫ్ అడ్రస్..మల్లారెడ్డి

- మేడ్చల్‌లో ఐటీ పార్క్ ఎక్కడికి పోయింది
- డంపింగ్‌యార్డ్ భూములకు రేట్లు లేకుండా పోయాయి
- మల్లారెడ్డి దోచుకునే సొమ్ములో కేసీఆర్‌కు వాటా ఉందా?
- టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి
- 500 మంది బీఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరిక



నవతెలంగాణ-జవహర్ నగర్

మంత్రి మల్లారెడ్డి భూ కబ్జాలకు కేరాఫ్ అడ్రస్ అని, ఆయన కబ్జాలను చూస్తుంటే సమాజం సిగ్గుపడుతుందని, టికెట్లు అమ్ముకునే నీచమైన సంస్కారం ఉన్న మల్లారెడ్డి ప్రజలకు ఎలా సేవ చేస్తాడని, సీఎం కేసీఆర్, మల్లారెడ్డిలు ఇద్దరూ తోడు దొంగలేనని పీసీసీ ఛీఫ్ రేవంత్‌రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ ఆధ్వర్యంలో గురువారం జవహర్‌నగర్ కార్పొరేషన్‌లో ప్రధాన చౌరస్తాలో కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీ రేవంత్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, రాష్ట్ర నాయకుడు నక్క ప్రభాకర్ గౌడ్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. కాళేశ్వరం పేరుతో సీఎం కేసీఆర్ రూ. లక్షల కోట్లు అక్రమంగా దోచుకున్నాడని, కుటుంబ పాలనతో ప్రజలు విసుగు చెందారని అన్నారు. నిరుద్యోగులను మోసం చేసిన నియంత కేసీఆర్‌కు పాలించే హక్కే లేదని విమర్శించారు. చెరువు కుంటలు, గిరిజనుల భూములను సైతం వీడకుండా వేలాది ఎకరాలు కబ్జా చేస్తున్న మల్లారెడ్డికి మేడ్చల్ ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు. జీవో 59 పేరుతో కోకాపేటలో విధించే ఛార్జీలు జవహర్‌నగర్ విధిస్తూ.. ఆ చార్జీలను కట్టకుంటే పోలీస్ సిబ్బందితో కలిసి పేదల ఇండ్లను కూలగొడుతున్న ప్రభుత్వాన్ని సహించేది లేదన్నారు. మల్లారెడ్డి కబ్జాలకు అడ్డుకట్ట వేయాలంటే హస్తం గుర్తుకు ఓటువేసి వజ్రేష్ యాదవ్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మేడ్చల్‌కు ఐటీ పార్కు తెస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 2లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామన్నారు. పేదలకు ఇండ్ల నిర్మాణానికి రూ. 5 లక్షలు అందజేస్తామని చెప్పారు. మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచితంగా ప్రయాణం కల్పించి, ప్రతి నెలా రూ.2500 ఖాతాలో వేస్తామని పేర్కొన్నారు. దరిద్రపు మల్లారెడ్డిని ఇంటికి సాగనంపి, వజ్రేష్ యాదవ్‌ను గెలిపించాలని కోరారు.

బై బై కేసీఆర్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం రేవంత్ రెడ్డి సమక్షంలో 500 మంది బీఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్, కార్పొరేటర్ నిహారికగౌడ్, అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్యడవ్, అనీల్ కుమార్ ముదిరాజ్, సదానందం, యువజన విభాగం అధ్యక్షుడు వినయ్కుమార్, శ్రీను, కాయిత రాజుయాడవ్, అశోక్, రేసు లక్ష్మీ యాదవ్, అనంతలక్ష్మీ, భారీ సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ గతం..బీఆర్ఎస్‌దే భవిష్యత్



- ప్రజలు ఆలోచించి కారు గుర్తుకే ఓటు వేయండి
- కూకట్‌పల్లి రోడ్ షోలో కేటీఆర్ భారీగా హాజరైన ప్రజలు

నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావును వచ్చే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపిచాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. గురువారం కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు మద్దతుగా చేపట్టిన రోడ్‌షోలో భాగంగా నియోజకవర్గంలోని అల్లాపూర్, మూసాపేట్, కేపీహెచ్‌బీ, బాలానగర్‌ల మీదుగా నిర్వహించిన రోడ్ షోలో పాల్గొని కేటీఆర్ మాట్లాడారు. గడచిన తొమ్మిదేండ్లలో తాము పని చేసింది ఆరున్నర సంత్సరాలే అని తెలిపారు. కరోనా మహమ్మరితో కొంత ప్రజలను కాపాడుకోవడంలో గడిచిపోయిందని పేర్కొన్నారు. తెలంగాణ అవతరణ తరువాత హైదరాబాద్ నగరంలో ఎలాంటి ఘర్షణలు లేకుండా ప్రశాంతంగా ఉందని తెలిపారు. అలాగే ఎక్కడి ప్రాంతం వారైనా మాకు సమానమే అని తెలిపారు. కులం, మతం, ప్రాంతం పేరుతో కేసీఅర్ ఎనాడు చూడలేదని చెప్పారు. పెట్టుబడిదారులకు స్వాగతం పలుకుతూ రాష్ట్ర అభవృద్ధి చేస్తూ ముందుకు సాగాం అని తెలిపారు. చెన్నై నుంచి వచ్చిన సూపర్ స్టార్ రజినీకాంత్‌కు హైదరాబాద్ అభివృద్ధి కనపడింది, కానీ ఇక్కడ గజినీలకు అర్థం కావడం లేదని విమర్శించారు. హైదరబాద్‌లో ఐటీ రంగం బాగుంటే వివిధ రంగాలు అభివృద్ధి చెంది ఉపాధి దొరుకుతుందని పేర్కొన్నారు. పేద వాళ్లకు సంక్షేమ పథకాల ద్వారా అభివృద్ధి కల్పించామని చెప్పారు. సౌభాగ్య లక్ష్మి, కేసీఅర్ బీమా, సన్న బియ్యంతో అన్నపూర్ణ పథకాలు అమలు చేశామన్నారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో ఉన్న తాగునీటి, కరెంటు కష్టాలు ఇప్పుడు కన్పించడం లేదన్నారు. హైదరబాద్ వాసులు పని చేసే ప్రభుత్వాన్ని మాత్రమే గుర్తించాలని పేర్కొన్నా రు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే తెలంగాణ పరిస్థితి కుక్కలు చింపిన విస్తరిలా అవుతుం దన్నారు. కాబట్టి ప్రజలు ఆలోచించాలి అని తెలిపారు. మాధవరం కృష్ణ రావు ఒత్తిడితోనే కాపు, కమ్మ, క్షత్రియ సామాజిక వర్గాలకు భూమి కేటాయించామని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటే గతం అని, బీఆర్ఎస్ అంటే భవిష్యత్ కాబట్టి ప్రజలు ఆలోచించి అభివృద్ధి చేసిన బీఆర్ఎస్‌కు ఓటేసి గెలిపించాలని తెలిపారు. అంతకుముందు కేటీఆర్, ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణరావు, ఎమ్మెల్సీ నవీన్ రావు, స్థానిక కార్పొరేటర్లు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సీనయర్ నేత గొట్టుముక్కల పద్మారావు బీఆర్ఎస్‌లో చేరారు.



మల్లారెడ్డికి షాకిచ్చిన బీఆర్ఎస్ కార్పొరేటర్లు



- హస్తం గూటికి ఐదుగురు కార్పొరేటర్లు
- రేవంత్ సమక్షంలో చేరిక

నవతెలంగాణ-బోడుప్పల్

ఎన్నికల వేళ బీఆర్ఎస్ మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థి చామకూర మల్లారెడ్డికి సొంత పార్టీ కార్పొరేటర్లు షాకిచ్చారు. బీఆర్ఎస్ బోడుప్పల్ కార్పొరేటర్లు కారు దిగి హస్తం అందుకున్నారు. గురువారం మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్, బోడుప్పల్ అధ్యక్షుడు పోగుల నరసింహరెడ్డిల ఆధ్వర్యంలో టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి నివాసంలో కాంగ్రెస్‌లో చేరారు. చేరిన వారిలో 23 డివిజన్ కార్పొరేటర్ రాసాల వెంకటేష్ యాదవ్, 1వ డివిజన్ కార్పొరేటర్ జంగయ్య యాదవ్, 13వ డివిజన్ కార్పొరేటర్ దానగళ్ల అనితా యాదగిరి, 20వ డివిజన్ కార్పొరేటర్ జడిగే మహేందర్ యాదవ్, 24వ డివిజన్ కార్పొరేటర్ గుర్రాల రమావెంకటేష్ యాదవ్, ఉన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాపోలు రాములు, కొత్త కిషోర్‌గౌడ్, యాదగిరి, వెంకటేష్ యాదవ్ పాల్గొన్నారు.

మల్లాపూర్ డివిజన్‌లో కార్పొరేటర్ పన్నాల ప్రచారం



నవతెలంగాణ-కాప్రా

బీఆర్ఎస్ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. గురువారం కారుగుర్తుకు ఓటేయానలి గోకుల్‌నగర్, దత్తాత్రేయనగర్, మల్లికార్జున్ నగర్ కాలనీల్లో ఓటర్లను అభ్యర్థించారు. సంక్షేమ పథకాలు వివరిస్తూ, స్థానిక కాలనీల్లో చేసిన అభివృద్ధి పనులను తెలిపారు. కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకలు ఉన్నారు.

బీఆర్ఎస్‌ను ఢీ కొట్టాలంటే కాంగ్రెస్‌తోనే సాధ్యం



- మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్

నవతెలంగాణ-కీసర

బీఆర్ఎస్‌ను ఢీ కొట్టాలంటే కాంగ్రెస్‌తోనే సాధ్యమని మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. దమ్మాయిగూడ మున్సిపాలిటీలో దమ్మాయిగూడ మాజీ సర్పంచ్ రామారం వెంకటేష్‌గౌడ్, బీజేపీ నాయకులు సందీప్ పటేల్‌తో పాటు పలువురు తోటకూర వజ్రేష్ యాదవ్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ అవినీతి, అసమర్థ పాలన చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని తరమికొట్టాలంటే ప్రజలు కాంగ్రెస్‌ను గెలిపించాలన్నారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేయాలన్నారు. కార్యక్రమంలో దమ్మాయిగూడ మున్సిపల్ అధ్యక్షుడు ముప్ప రామారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ సామల శ్రీనివాస్ రెడ్డి, ప్రసాద్ గౌడ్, నర్సింహ్మా , నవీన్ గౌడ్ పాల్గొన్నారు.

8

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

మేడ్చల్-ఉప్పల్

శుక్రవారం | నవంబర్ 17, 2023 | www.navatelangana.com

ఎన్నికల ప్రక్రియలో ప్రిసైడింగ్ అధికారల పాత్ర కీలకం

ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించడంలో ప్రిసైడింగ్ అధికారుల పాత్ర కీలకమని ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ అన్నారు. గురువారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో మాస్టర్ ట్రైనర్స్‌కు ఎన్నికల అధికారి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ మాట్లాడుతూ పోలింగ్ విధులు సమర్థవంతంగా నిర్వహించేలా పీవోలకు మాస్టర్ ట్రైనర్స్ శిక్షణ కల్పించాలని తెలిపారు. పోలింగ్ సందర్భంగా పీవోలకు పూర్తి అవగాహన కల్పించాలని మాస్టర్ ట్రైనర్స్‌కు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ విజయ లక్ష్మీ, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బండారి లక్ష్మారెడ్డికి మద్దతుగా కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ ప్రచారం



నవతెలంగాణ-కాప్రా

బీఆర్ఎస్ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి మద్దతుగా చర్లపల్లి డివిజన్ పరిధిలోని నాగార్జుననగర్ కాలనీలో స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ గురువారం ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుపై ఓటు వేసి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు కార్యకర్తలు బూత్ కమిటీ సభ్యులు మహిళలు పాల్గొన్నారు.

వివాహానికి హాజరైన కార్పొరేటర్ బొంతు శ్రీదేవి



నవతెలంగాణ-కాప్రా

ఉప్పల్ నియోజకవర్గ బీఆర్ఎస్వీ నాయకుడు బాబు గంగపుత్ర, లక్ష్మీ వివాహానికి చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవియాదవ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆమె వెంట మాజీ కార్పొరేటర్ పావనీరెడ్డి తదితరులున్నారు.

లైంగిక వేధింపుల కేసులో నిందితుడికి 25 ఏండ్ల జైలు

రూ.5వేల జరిమానా,

రూ.5లక్షలు నష్టపరిహారం చెల్లించాలని తీర్పు



నవతెలంగాణ-సిటీబ్యూరో

సభ్యసమాజం తలదించుకునే విధంగా ఓ నిందితుడు వ్యవహరించాడు. కంటికి రెప్పాలా కాపాడాల్సిన కన్నతండ్రే మైనర్ కూతురుపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు. విచారించిన కోర్టు నిందితుడికి 25ఏండ్ల జైలు శిక్షతోపాటు రూ.5వేల జరిమానా విధించింది. బాధితురాలికి రూ.5లక్షలు నష్టపరిహారం చెల్లించాలని తీర్పునిచ్చారు. గురువారం హైదరాబాద్ సీపీ సందీప్ శాండిల్యా తెలిపిన వివరాల మేరకు.. చంద్రయాణగుట్ట పోలీస్‌స్టేషన్ పరిధిలో నివాసముండే షేక్ రిజ్వాన్ దంపతులకు ఇద్దరు పిల్లలున్నారు. వక్రబుద్ధితో ఉన్న షేక్ రిజ్వాన్ తన 11ఏండ్ల పెద్దకూతురుపై కన్నేశాడు. గతేడాది డిసెంబర్ 12న తన భార్య ఉదయం పనికి వెళ్లాగా ఒంటరిగావున్న తన కూతురుపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. విషయం బయటకు చెప్పితే తన తల్లితోపాటు ఆమె చంపేస్తానని బెదిరించాడు. ఇలా బెదిరిస్తూ పలుమార్లు లైంగిక వేధింపులకు గురిచేశాడు. బాధితురాలికి కడుపు నొప్పి రావడంతో తల్లి ఆరా తీసింది. దాంతో అస్సలు విషయం వెలుగు చూడడంతో ఆమె చాంద్రయాణ గుట్ట పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఫిర్యాదును స్వీకరించిన అప్పటి సీఐ కే.ఎన్.ప్రసాద్ వర్మ అన్ని కోణాల్లో కేసును విచారించి, నిందితుడిని అరెస్టు చేశారు. బాధితురాలిని భరోసా సెంటర్‌కు పంపించారు. కేసును అన్ని కోణాల్లో విచారించిన నాంపల్లి స్పెషల్ సేషన్ కోర్టు న్యాయమూర్తి టీ.అనితా నిందితుడికి 25 ఏండ్లపాటు జైలు శిక్షతో పాటు జరిమానా, నష్టపరిహారం విధించారు.

సీపీఐ (ఎం)తోనే అవినీతి రహిత పాలన

సీపీఐ (ఎం) ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే అభ్యర్థి పగుడాల యాదయ్య



నవతెలంగాణ-అబ్దుల్లాపూర్ మెట్

సీపీఐ(ఎం)తోనే అవినీతి రహిత పాలన సాధ్యమని సీపీఐ(ఎం) ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే అభ్యర్థి పగడాల యాదయ్య అన్నారు. గురువారం అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలోని తుర్క యంజాల్, పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీ, కుం ట్లూర్, తట్టి అన్నారం, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, గౌరెల్లి, తారమతిపేట, బలిజగూడ, కవాడిపల్లి, అబ్దుల్లాపూర్‌తో పాటు వివిధ గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పగుడాల యాదయ్య మాట్లాడుతూ.. నేటి రాజకీయాలు నీతి లేకుండా డబ్బుల చుట్టూ తిరుగుతున్నాయని అన్నారు. డబ్బులే రాజకీయాలను శాసిస్తున్నాయని విమర్శించారు. భూర్జువా పార్టీల పాలకులు డబ్బుతో ప్రజలను మభ్యపెడుతున్నారని ఆరోపించారు. సీపీఐ(ఎం) అనునిత్యం బడుగు బలహీనవర్గాల ప్రయోజనాల కోసం, వారి కష్టాలను తమ భుజాన వేసుకొని పోరాటాలు నిర్వహిస్తోందని తెలిపారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల పైన విరామం లేని పోరాటం నిర్వహిస్తూ, భూ పోరాటం ద్వారా ఇండ్ల స్థలాల విషయంలో భూముల విషయంలో నిర్వీరామంగా ఉద్యమిస్తోందని తెలిపారు. ప్రజలే ఊపిరిగా పోరాడుతున్న తనను గెలిపించేందుకు సుత్తే కొడవలి నక్షత్రం గుర్తుపైన ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఏర్పుల నరసింహ, జిల్లా కమిటీ సభ్యులు నర్సిరెడ్డి, సీనియర్ నాయకులు అరుణ్ కుమార్, మండల కమిటీ సభ్యులు శివకుమార్, వీరన్న, వెంకన్న, కనకయ్య, ప్రభాకర్ ,బిక్షపతి రామారావు, ప్రజానాట్యమండలి కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

సైంటిఫిక్ టెంపర్ ఆవశ్యకత"అనే అంశంపై సెమినార్



నవతెలంగాణ-కాప్రా

బాలల దినోత్సవ వారోత్సవాలు సందర్భంగా ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా శ్రీమేధా విద్యా మందిర్ హై స్కూల్, కమలానగర్, ఈసీఐఎల్ ఆవరణలో సైంటిఫిక్ టెంపర్ ఆవశ్యకత"అనే అంశంపై గురువారం సెమినార్ నిర్వహించారు. ఈ సెమినార్‌కు ప్రముఖ సామాజిక ఉద్యమ నాయకురాలు శారద అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా సామాజిక ఉద్యమ నాయకులు కేకే ప్రసాద్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు శారద మాట్లాడుతూ పిల్లల్లో శాస్త్రవిజ్ఞానంపై సరైన దృక్పథం కలిగి ఉండాలని, దానికోసం మొదటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ కృషి చేశారని చెప్పారు.కేకే ప్రసాద్ బాబు మాట్లాడుతూ ప్రజలలో సైంటిఫిక్ టెంపర్ అంటే శాస్త్రీయ పరిజ్ఞానం ఎంతో అవసరమని చెప్పారు. చిన్నతనం నుంచి వాటిని అవలంభించినట్లయితే దేశ పౌరులుగా భారతదేశానికి ఎన్నో ప్రయోజనాలను కలిగించగలుగుతారని చెప్పారు. ముఖ్యంగా మూఢనమ్మకాలలో పాలకులు ప్రజలను మభ్యపెడుతున్నారని అన్నారు. శాస్త్ర విజ్ఞానం పుస్తకాల్లోనే కాదు నిజజీవితంలో ప్రతి వస్తువును పరిశీలించడం ద్వారా ప్రశ్నించడం ద్వారా నూతన ఆవిష్కారాలు చేయవచ్చునని చెప్పారు. దాని కోసం అనేక మంది శాస్త్రవేత్తలు ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి నూతన ఆవిష్కారాలు చేశారని దాని ఫలితాలు మనం అనుభవిస్తున్నామని అని చెప్పారు. ఒకనాడు పచ్చి మాంసం తిన్న మానవుడు అంతరిక్షంలో విహారం చేయగలుగుతున్నారని చెప్పారు. నేడు మూఢనమ్మకాలు పెద్ద జాడ్యంగా మారినాయని అన్నారు. చిన్నపిల్లల నుంచి పెద్దవాళ్ల వరకు దిష్టి అనే పేరు మీద నల్ల దారాలు కట్టుకొని తిరుగుతున్నారని అన్నారు. అదంతా ట్రాష్, చేతబడి బాణామతి అసలు లేవని అన్నారు. కేవలం పుస్తకాల కే పరిమితం కాకుండా విజ్ఞానం సంపాదించడం కొరకు ప్రయత్నించాలని చెప్పారు.

అనంతరం ప్రిన్సిపాల్ మాధవి మాట్లాడుతూ పిల్లలు బాగా చదివి వృద్ధిలోకి రావాలని కోరారు. అనంతరం జవహలాల్ నెహ్రూ చిత్రపటానికి నివాళులు అర్పించారు.

రేవంత్‌రెడ్డి రోడ్డు షోలో పాల్గొన్న టీ టీడీపీ నేతలు

నవతెలంగాణ-కీసర

జవహర్ నగర్ కార్పొరేషన్ బాలాజీ నగర్‌లో కాంగ్రెస్ పార్టీ రోడ్ షో కార్యక్రమం లో పీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి రావడంతో కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజక వర్గం ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్‌కు మద్దతుగా మేడ్చల్ నియోజక వర్గం టీడీపీ నేతలు రోడ్డు షోలో పాల్గొన్ని తమ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి సుంకరి వెంకటేష్ , నాగారం మున్సిపల్ టీడీపీ అధ్యక్షుడు కొండ జంగారెడ్డి, కృష్ణారావు, వేముల సంజీవ గౌడ్, రమణ, జగన్మోహన్‌రెడ్డి, కోటేశ్వరరావు, అంజిరెడ్డి, నందు, స్వామి యాదవ్, రవి, మహేష్ సురేందర్ రెడ్డి, సదాశివ తదితరులు పాల్గొన్నారు.



బీరప్ప నగర్‌లో బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ ప్రచారం



కమలం పువ్వు గుర్తుకు ఓటేసి గెలిపించాలని విజ్ఞప్తి

నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ...జీడిమెట్ల డివిజన్ ఈ తొమ్మిదేండ్ల బీఆర్ఎస్ పాలనలో నాలాల ఆక్రమణలు, పరిశ్రమల కాలుష్యంతో నిండిపోయింది.అందుకే ఎమ్మెల్యే వివేకానంద కుత్బుల్లాపూర్ విలేజ్ నుండి గేటెడ్ కమ్యూనిటీలకు మారిండు..తాను ఎమ్మెల్యేగా గెలిచాక జీడిమెట్ల డివిజన్‌ను అన్ని రకాలుగా అభివృద్ధి చేయిస్తా.. అన్ని కాలనీల్లో మౌలిక వసతులు కల్పిస్తా.. గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నపుడు చేసిన అభివృద్ధి పనులే ఉన్నాయి.. పదవులు ఉన్నా లేకున్నా ప్రజలకు సేవ చేసినా.. ప్రజల కోసం పనిచేసే బిడ్డగా నాకు ఈ ఎన్నికల్లో అవకాశం ఇవ్వండి.ప్రజలకు సేవ చేసి రుణం తీర్చుకుంటానని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు.

కూన శ్రీశైలంగౌడ్‌ను భారీ మెజార్టీతో గెలిపిస్తాం



కుత్బుల్లాపూర్ కాపు సేవా సంఘం సంపూర్ణ మద్దతు

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

బీజేపీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్‌కు కుత్బుల్లాపూర్ కాపు సేవా సమితి అండగా ఉంటుందని వచ్చే ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపిస్తామని కుత్బుల్లాపూర్ కాపు సేవా సమితి నాయకులు దుర్గారావు , పుప్పాల మధు, సంఘ సభ్యులు తెలిపారు. ఈ మేరకు గురువారం గాజులరామారంలోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకే బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలంగౌడ్‌కు మద్దతు తెలుపుతున్నట్టు ప్రకటించారు. కాపులంతా ఏకమై బీజేపీని గెలిపించాలని తీర్మానం చేశారు. కుత్బుల్లాపూర్‌లో బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్‌ను గెలిపించి జనసేన అధినేత పవన్ కళ్యాన్‌కు బహుమతి ఇస్తామని తెలిపారు. గతంలో బీఆర్ఎస్ పార్టీ ఈ ప్రాంతంలోని కాపులకు స్థలం కేటాయిస్తామని చెప్పి మోసం చేసిందన్నారు. జరగబోయే ఎన్నికల్లో కాపులంతా ఏకమై బీఆర్ఎస్ పార్టీకి గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. కుత్బుల్లాపూర్ కోటపై కమలం జెండా ఎగరేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాపు సేవాసమితి నాయకులు కోనేటి వీరవెంకట సత్యనారాయణ, గౌరిశెట్టి శివ ఈశ్వర్ రావు , సత్తి ఏసుబాబు, కొట్టే రమణ, సూర్యచందర్ రావు, డీ.ఎస్. రావు, తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE III JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT :: AT : HYDERABAD
O.S.No. 5562 OF 2023

Between:-
1. Vaddepalli Narsing Rao S/o. Late Vaddepalli Bhoomaiah, Aged about 64 years, occ: Business, Vaddeaplly Basavaraj S/o. Late V Prem Dayal, Aged about 52 years, occ: Business,
2. Doomala Pushpa Rani W/o. Late Doomala Mohan Raj, D/o. Late V Prem Dayal, Aged about 58 years, Occ: house wife,
3. Nirudu Padmavathi W/o. Venkatesh, D/o. Late V.Prem Dayal, Aged about 50 years, occ: House wife,
4. Umk Sree Vani W/o. Late Uj Murali Krishna, D/o. Late V.Gnaneshwar, Aged about 47 years, Occ; House wife,
5. Srilakshmi D/o. Late V.Gnaneshwar, Aged about 48 years, occ: house hold,
6. Vidya W/o. Ravinder Kumar D/o. Late V.Gnaneshwar, Aged about 42 years, Occ: House wife,
7. Vaddepally Balaji Narsingh Rao S/o. Late V.Gnaneshwar, Aged about 44 years, Occ: Business,
8. T Lalitha W/o. Talari Chandra Mohan, D/o. Late V.Veresham, Age 42 years, Occ: House wife,
9. Vadapally Ganesh S/o. Late V Veresham, Aged about 41 years, occ: Business,

All are R/o. R/o. H.No.5-1-346/349, Gowli Guda, Nampally, Hyderabad, T.S. ......Plaintiffs

And

1. The Tahsildar/MRO Nampally Mandal, Hyderabad.
2. All Concerned. ...Defendants

NOTICE

Please take notice that the above named plaintiffs have filed above suit for declaration to declare the plaintiffs as Legal Heirs of Late Vaddepalli Bhoomaiah,was passed away on 04-05-1971 and the matter is posted for any claims or objections from any concerned. Hence, if any persons is/are having any claims or objections they may be appear before this Hon'ble court on **12-12-2023 at 10.30 AM,** either in person are through on advocate duly instructed by you, with all relevant documents, failing which the matter will be decided on merits in ex-parte.

// By Order of the court //

T.ASHOK
Advocate
H.No.7-32/1, Sai Nagar Colony Pedda Amberpet, Abdullapurmet Ranga Reddy District,
Ph: 9848267060

CHANGE OF NAME

I,నేను తాళ్ళ మేరీ R/O ప్లాట్ నెం:28/ వెంకన్న హిల్స్ కమ్యూనిటీ హాల్ కుత్బుల్లాపూర్ IDA జీడిమెట్ల దగ్గర మేడ్చల్ మల్కాజిగిరి 500054 తెలంగాణ. నా పేరును తాళ్ళ మేరీ రత్నం W/O తాళ్ళ రాజుగా మార్చబడింది.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE CUM-ADDL METROPOLITAN MAGISTRATE AT : RAJENDRANAGAR
O.S.NO.464 OF 2023

BETWEEN:
1.Polagani Laxmi Tulasi and others .....Plaintiffs

AND

1.Tahsildar, RajendraNagar Mandal, Ranga Reddy Dist
2.All Concerned .....Defendants

To,
All Concerned
(Defendant No.2)
where as Polagani Laxmi Tulasi and Others, the above suit for declaration to declare them as the Legal Heirs and successors of the late.Polagani Amma Rao and his Schedule of Property

SCHDULE OF PROERTY

All that piece of land bearing Plot No.A-13 in Survey No.96/2 and 96/3, admeasuring 300 Sq.Yds or 250.84.Sq.Mts., Situated at Bandlaguda Jagir village and Grampanchyath under Rajendra nagar Revenue Mandal, Ranga Reddy Dist.and bounded as follows: **North:** Plot No.8, **South:** Road 33'-00"wide, **East:** Plot No.12, **West:** Plot No.14,

The above said case is posted on - **01-12-2023** at about 10:30 A.M. for filing any objection from any one for if no objection will be receive from any one the matter will be decided on merits before the above said Hon'ble Court.

(BY THE ORDER IF THE HON'BLE COURT)

M/s.K.NARENDER
B.MOHAN GOUD
ADVOCATES
Off:8-6-600, SrinivaspuramColony, Vanasthalipuram, Ranga Reddy Dist

---

మహారాజశ్రీ రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి-CUM- మద్యపాణ నిషేద న్యాయస్థానం, నల్లగొండ
O.S.No.41 OF 2022

బిట్వీన్:
ఆమనగంటి అజయ్ కుమార్‌రెడ్డి మరియు ఇతరులు ....ప్లెయిన్‌టిఫ్

మరియు

గుండ్లపల్లి ప్రవీణరెడ్డి మరియు ఇతరులు ....డిఫెండెంట్

టూ,
శ్రీమతి గుండ్లపల్లి ప్రవీణరెడ్డి భర్త: రామలింగరెడ్డి,వయస్సు:43 సం॥లు, వృత్తి: గృహిణి, R/o.H.No.ఇం.నెం.18-8-395/A, ఉప్పలగూడెం, హైదరాబాద్ (D-1).

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా నా క్లయింట్స్ అగు శ్రీ ఆమనగంటి అజయ్ కుమార్‌రెడ్డి మరియు ఆమనగంటి విజయ్ కుమార్‌రెడ్డి తండ్రి: లక్ష్మారెడ్డి, R/o. గ్రా॥ ఇస్మాయిల్‌పల్లి, కట్టంగూర్ మం॥, జిల్లా: నల్లగొండ గార్లు మీ మీద మరియు ఇతరుల పైన భూమి వివాదము గురించి జూనియర్ సివిల్ జడ్జి నల్లగొండ గారి కోర్టులో Declaration and Injuction కొరకు Sy.No.263 లో గల 0.35 గుంటల భూమి గ్రా॥ ఎల్లారెడ్డిగూడెం, మం॥ నార్కట్‌పల్లి, జిల్లా: నల్లగొండ గల భూమిపై దావా ఫైల్ చేసినారు. ఇట్టి దావా O.S.No. 41 OF 2022 ఇట్టి దావాలో అప్పియరెన్స్ కొరకు మీకు చాలా సార్లు సమన్స్ పంపడం జరిగింది. అవి మీకు తామీలు కావుట లేదు. ఇట్టి దావా తేది:22.12.2023 నాడు మీ యొక్క హాజరు కొరకు కలదు. పై తేది నాడు స్వయంగా గాని, మీ న్యాయవాది ద్వారా కాని వచ్చి తగు సమాధానం చెప్పుకోగలరు. లేని యెడల ఈ కేసు మీ పరోక్షంలో పరిష్కరించబడును.

(కోర్టువారి అనుమతితో)

ఇట్లు
యం.వెంకట్‌రెడ్డి
బి.యస్.సి.,యల్.యల్.బి.
న్యాయవాది, నల్లగొండ.
సెల్: 9440894245.

నల్లగొండ
తేది:17.11.2023.

IN THE COURT OF THE HON'BLE PRL. DISTRICT AND SESSIONS JUDGE AT BHONGIR
OS NO. 71 OF 2022

Between:-
Pallepati Satyanarayana ...Plaintiff

AND

Sri LMG Land Mobilisation Group, R/ by itys Managing party
S. Madhu Mohan ....Defendant

NOTICE

To,
M/s. LMG Land Mobilisation Group at Hyderabad, Represented By its Managing partner.
S. Madhu Mohan S/o. Late S. Achary, aged about 59 years, Occ: business, R/o. H.No.16-11-741/10/A/A, Moosarambagh, Hyderabad. ....Defendant

Please take notice that the above named plaintiff filed the above suit for specific performance of suit scheduled properties against the above named defendant in respect of the suit scheduled property and the above suit is posted to 21-11-2023 for your appearance. In spite of this notice if you the above named defendant fails to appear before the above said court on 21-11-2023 at 10:30 Am either in person are through an advocate you will be set ex-parte and the Hon'ble Court will be passed appropriate Orders.

(By order of the court)

Sd/-
JUKANTI RAVINDAR,
CH. AILLAIAH & K.PRAMOD
Advocates,Bhongir.
Cell No.9848511755.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE: AT GUDIVADA
OS No. 296/2022

Between :-
Smt Aravapalli Syamala .....Plaintiff

AND

1) KARUMUDI SUJAMA
2) KARUMUDI SIVA NAGA VEERENDRA .....Defendants

D2. KARUMUDI SIVA NAGA VEERENDRA
S/o(late) DURGA PRASAD. HINDU Age : 31 years, Pvt Employee of Plot No: 1-3, Punili Residency Apartment Road No: 4, Weaker Section colony. IZZATH NAGAR, kohhaguda - 500084, HYDERABAD,TELANGANA STATE.

పై నెంబరు దావా వాది 2వ ప్రతి వాదిపై దావా ప్రోనోటు బాకీ రాబట్టు కొనుటకు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో 2వ ప్రతివాదికి శ్రీ కోర్టు వారు హాజరు అగునిమిత్తం సమన్లు పంపించియుండగా, సమన్లు అంది యుండలేదు ప్రతి వాదిపై కోర్టులో హజరగుటకు శ్రీ కోర్టు వారు వాయిదా ది. 23-11-2023 న తేదిన వేసియున్నారు. కావున ప్రతివాదిపై కోర్టులో ది.23.11.2023 న తేదిన వ్యక్తి గతంగా గానీ, ప్లీడరు గారి ద్వారా గానీ హాజరై వాదనలు తెలియ పరచగలరు. లేని యెడల శ్రీ కోర్టు వారు 2వ ప్రతివాది పరోక్షంగా దావా తీర్మానించెదరు.

శ్రీ కోర్టు వారి ఉత్తర్యలు అనుచరించి

వై.వి. తిరుపతి
ఎం.ఎ. బిల్
అడ్వకేట్, గుడివాడ
సెల్: 9866943664

PUBLIC NOTICE

The general public are hereby informed that **Sri. Vrthya Ramulu S/o.Vrthya Deshya,** has approached M/s Shriram Finance Ltd, Chikadpally Branch, Hyderabad, for depositing her title deeds vide Registered Sale Deed Doct. No.9061/2022, dated 14-07-2022, by way of equitable mortgage in respect of schedule property for securing her future liability towards the loan amount. If any person or persons are having any objections, right, claim, title, interest over the schedule property they shall approach the undersigned with certified copies of documents in support of their claim within **(7) days** from today, failing which the loan amount will be sanctioned to **Sri. Vrthya Ramulu S/o Vrthya Deshya,** and no claim or no objection of any nature thereafter will be entertained thereafter.

Hence the notice.

SCHEDULE OF THE PROPERTY

All that the piece and parcel of Open Land bearing Plot No:650, admeasuring 286 Sq. Yds or equivalent to 239.12 Sq. Mtrs, in Survey Nos:708, 709, 711, 712, 715, 716, Situated at Nadergul Village, Balapur Revenue mandal, Ranga Reddy District, under Badangpet Municipal Corporation, Registration Sub-District, Champapet, Telangana State, and Bounded as follows:

NORTH: Plot No:651
SOUTH : Plot Nos:649 and 640
EAST: 30" Wide Road
WEST : Neighbor's Land

FOR NOMOSVISTAS, THE LAWYERS, GOVARDHAN VENU, ADVOCATE & CEO
C-701 Skyline & Sterling Residency, Basheerbagh, Hyderabad-29. Mob:-9849091266

IN THE COURT OF THE XI ADDL. DISTRICT JUDGE KRISHNAS, AT GUDIVADA
I.A.No. 1079/2022
IN
O.S. NO. 12/2017

Between:
Surapaneni Kutumba Rao and another .....Petitioners

AND

Smt. Kosaraju Padma Rani, (Died) and 2 others ....Respondents

పై నెంబరు పిటీషన్ 3వ రెస్పాండెంట్ అనగా కె. అనూష, భర్త కె. మధు, హిందు, వయస్సు 51 సంవత్సరములు, రెసిడెంట్ ఆఫ్ ప్లాట్ నెం. 106. మై హెరీమ్ మధువన్ అపార్ట్మెంట్, శ్రీనగర్ కాలనీ, మైన్ రోడ్, హైదరాబాద్ వారికి శ్రీ కోర్టు వారి ద్వారా పంపిన నోటీసులు సెర్వ్ కానందున నోటీసులు సబ్టిట్యూట్ సర్వీస్ ద్వారా అమలు చేయుటకు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున పై నెంబరు పిటీషన్ లోని 3వ రెస్పాండెంట్ ది. 23-11-2023వ తేదీన ఉదయం 10-30 గంటలకు కోర్టువారి ఎదుట ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని హాజరై ఆక్షేపణలు తెలుపుకోగలరు. లేనియెడల పై నెంబరు దావా పరోక్షముగా తీర్మానించబడును.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం
వాయిదా తేది: 23-11-2023

ఇ
శ్రీ జి.యల్.యన్.వి. అప్పాజి,
బి.కామ్, బి.యల్.
డి. హెచ్.ఆర్. తరపు న్యాయవాది

IN THE COURT OF THE HON'BLE VII JUNIOR CIVIL JUDGE,CITY CIVIL COURTS COMPLEX, AT: HYDERABAD
I.A.No. 23 OF 2022
IN
O.S.No. 2194 OF 2019

BETWEEN:
M/s. Robo Silicon Private Limited ...Petitioner/Plaintiff

AND

M/s. NK Infra Tech and another ...Respondents/Defendants

To,
M/s. NK Infra Tech (D1)
Rep. by its Proprietor, Sri. Naval Kishore Reddy,O/o. Survey No. 18A & 18AA, Kokapet Village, Hyd.State of Telangana-500075.

Please take notice that, the above IA was filed under Order IX Rule 4 R/w. 151 C.P.C. to restore the afresaid suit, filed by M/s. Robo Silicon (P) Ltd., seeking relief of recovery of amount of Rs. 2,54,048/-, and the same was posted on 28.11.2023 for your appearance. Be present either in person or through an Advocate, before the above mentioned Court on 28.11.2023, failing which the matter will be decided based on merits on your absence.

(BY ORDER OF THE COURT)

Sd/-
G. RAMESH KUMAR,
Advocate,
Off: D.No. 3-4-526/2, 2nd Floor, Anam Building,Barkatpura, Opp. Bank of Baroda, Hyd-500027.
Cell: 9848996006

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE, HAYATHNAGAR RANGA REDDY DISTRICT, AT: HAYATHNAGAR
O.S. No. 418 of 2021

Between:-
Smt. V. Vijitha ...Plaintiff

AND

Gaddam Jangaiah & others ... Defendants

To,
1. A. Krishna Reddy, S/o: Chandra Reddy, Aged: Major, Occ: Agriculture, R/o: Plot. No. 5, SBI Colony, Gandhi Nagar, Hyderabad.
2. Md. Abdul Rasheed, S/o: Md. Abdul Hameed, Aged: Major, Occ: Business, R/o: H. No. 2-48, Road Hills, Nampally, Hyderabad.
...Defendants No. 3 & 4

N O T I C E

Please take Notice that, the Plaintiffs filed a Suit for Declaration to Declare the Alleged Registered Sale Deed bearing Document No. 5552/1999, dated 04-08-1999 is null and void and not binding on the Plaintiff and for Perpetual Injunction against the Defendants, wherein the Hon'ble Court was pleased to Order to serve the notice to You and the same is posted on 06/12/2023 at 10-30 a.m., for your appearance and if you fail to appear before the Hon'ble Court the matter will be decided on merits. Hence the Notice.

// By Order of the Court //

G.MADHUSUDAN REDDY
Advocate, 4239/1999
Flat No.107, IInd Floor, City Central Apartments, Beside South India Shopping Mall, Margadarshi Colony, Kothapet, Hyderabad-35

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

10

ఎల్బీనగర్ -మహేశ్వరం- చార్మినార్

శుక్రవారం | నవంబర్ 17, 2023 | www.navatelangana.com

అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

141 మందు బాటిళ్లు స్వాధీనం




నవతెలంగాణ - వనస్థలిపురం

అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి, అతని వద్ద నుండి 141 మందు బాటిళ్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటన వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం చోటుచేసుకుంది. సీఐ జలంధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం వనస్థలిపురం పాపిరెడ్డి కాలనీలోని ప్లాట్ నెంబర్ 30లో కుర్ర రాకేష్.. అక్రమంగా మద్యం విక్రయిస్తున్నాడని సమాచారం అందింది. ఈ మేరకు పోలీసులు ఘటనాస్థలానికి చేరుకొని పరిశీలించారు. ఇంట్లో బెల్ట్ షాపు నిర్వహిస్తున్నట్టు తెలిసి, అతడిని అదుపులోకి తీసుకున్నారు. ఆ వ్యక్తి వద్ద నుండి ఆఫీసర్ ఛాయిస్ 90ఎంఎల్ 96 బాటిల్స్, ఇంపీరియల్ బ్లూ విస్కీ 180 ఎంఎల్ 46 బాటిల్స్ మొత్తం 141 బాటిల్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకొని, కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

గెలిపించండి..రెట్టింపు అభివృద్ధి చేస్తా

- ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



నవతెలంగాణ - హస్తినాపురం

ఈ ఎన్నికల్లో తనను గెలిపిస్తే..రెట్టింపు అభివృద్ధి చేసి, ఎల్బీనగర్ ను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని ఎల్బీనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. హస్తినాపురం డివిజన్‌లోని జనార్ధన్ రెడ్డి నగర్ నుండి భూపేష్ గుప్తా నగర్, ఆదర్శనగర్ నగర్, వాంబే కాలనీ, నందనవనం, ఇంద్రసేనారెడ్డి నగర్, దేవి నగర్‌లలో గురువారం ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజ న్‌లోని పలు కాలనీ అసోసియేషన్లు, బస్తీవాసులు, వివిధ స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి కారు గుర్తుకు ఓటు వేస్తామని తీర్మానాలు చేశారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నో ఏండ్లుగా ఉన్న దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించామని గుర్తు చేశారు. బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో చూసి ప్రత్యర్థుల గుండెల్లో రైళ్లు పరిగెత్తుతున్నాయని అన్నారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెడుతూ.. మరింత బాధ్యతతో పార్టీని బలోపేతం చేసి ముందుకు తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి, సంక్షేమానికి కృషి చేస్తున్న ఏకైక సీఎం కేసీఆర్ అని కొనియాడారు. ఇతర రాష్ట్రాలు సైతం తెలంగాణను ఆదర్శంగా తీసుకుంటూ పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్నాయని తెలిపారు. ఎల్బీనగర్ నియోజక వర్గాన్ని వేల కోట్ల రూపాయల నిధులతో ఎంతో అభివృద్ధి చేశానని వివరించారు.

ఎల్బీనగర్‌ను రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతా..

ఎల్బీనగర్ నియోజక వర్గాన్ని ఒక రోల్ మోడల్‌గా తీర్చిదిద్దడమే తన ప్రధాన లక్ష్యం అని సుధీర్ రెడ్డి అన్నారు. మరో మారు కేసీఆర్ ప్రభుత్వం ఏర్పడుతుందన్నారు. కావున కారు గుర్తుకు ఓటేసి నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పాటునందించాలని కోరారు. వరదలప్పుడు, కష్టాల్లో నాయకులకు గుర్తురాని వరసలు..ఈ ఎన్నికల్లో గుర్తుకువస్తున్నాయా అని ఎద్దేవా చేశారు. కనీసం ఏ కాలనీ ఎక్కడ ఉందో కూడా తెలియని నాయకులు.. అభివృద్ధి చేస్తామని ముందుకు రావడం విడ్డూరంగా ఉందన్నారు. నియోజక వర్గం మీద పట్టు లేని నాయకుల మాటలు నమ్మ కూడదని ప్రజలకు విజ్ఞప్తి చేశా రు. కారు గుర్తుకు ఓటేసి, నియోజక వర్గ అభివృద్ధి కోసం మీ యొక్క సహాయ సహకారాలు అందించాలని ప్రజల్ని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తీగల కృష్ణారెడ్డి, గజ్జల మధుసూదన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ రమావత్ పద్మ శ్రీనివాస్ నాయక్, పార్టీ డివిజన్ అధ్యక్షులు ఆందోజ్ సత్యంచారి, వర్కింగ్ ప్రెసిడెంట్ మేరెడ్డి ఉదయ్ కుమార్ రెడ్డి, నారగోని శ్రీనివాస్ యాదవ్, రఘుమారెడ్డి, నాగిరెడ్డి, విజయ్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ - హయత్‌నగర్

అభివృద్ధికి ఆకర్షితులై పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని ఎల్బీనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. వై.ఎస్.ఆర్.టీ.పీ ఎల్బీనగర్ నియోజకవర్గ సమన్వయకర్త మామిడి. రామచందర్ బృందం గురువారం ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి గులాబీ కండువాలు కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మామిడి.రామచందర్ మాట్లాడుతూ సుధీర్ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కోసం చేస్తున్న కృషి, సంక్షేమ పథకాలు, వారి యొక్క ఆశయాలు నచ్చి పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ ఎన్నికల్లో సుధీర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని హామీ ఇచ్చారు. ఎల్బీనగర్ నుండి పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి పెద్ద 420 అని, దొంగ వీసాలు, డాక్యుమెంట్లు తయారు చేసి అమాయక ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే చీకటి రాజ్యానికి ఓటు వేసినట్టే అని అన్నారు. ఈ కార్యక్రమంలో రామవత్ రవి, భారత్ కుమార్, వెంకటేష్, యాదగిరి, శ్రీకాంత్ యాదవ్, నాగన్న, రాజు, చెన్నమ్మ, కోమల, కృష్ణ నాయక్, భిక్షపతి, రవీందర్ రెడ్డి, మేడి శ్రీనివాస్, అశోక్, వెంకటేష్, ప్రవీణ్, సాయి కుమార్, సునీల్, మల్లేష్, పరుశురాం తదితరులు పాల్గొన్నారు.



ఇంటి పన్నులు, నల్లా బిల్లులు తగ్గిస్తాం

మహేశ్వరం బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్



నవతెలంగాణ - మీర్‌పేట్

అధికారంలోకి రాగానే ఇంటి పన్నులు, నల్లా బిల్లులను తగ్గిస్తామని మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని పలు కాలనీల్లో గురువారం గడప గడపకూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా శ్రీరాములు యాదవ్ మాట్లాడుతూ స్థానికంగా ఉండే రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలను అధికారంలోకి రాగానే ఆధునీకరణ చేస్తామన్నారు. ఈ ఎన్నికల్లో తాను ఓడిన, గెలిచిన స్థానికంగా ఉండి, ప్రజలకు సేవ చేయడానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరూ కమలం గుర్తుకు ఓటేసి, తనను గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు పెండ్యాల నర్సింహ, ఫ్లోర్ లీడర్ కీసర గోవర్దన్, కార్పొరేటర్లు హరినాథ్, కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి సోమేశ్వర్, గాజుల మధు, మహిళా మోర్చా అధ్యక్షురాలు లీలా రవినాయక్, రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి మద్ది రాజశేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు సిద్దాల దశరథ్, ప్రజా ప్రతినిధులు కరుణానిధి, చెవ్వ శ్రవణ్, మద్ది సబితారెడ్డి, భిక్షపతి, భీమ్ రాజ్, శూలప్రభాకర్, యాదగిరి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఆశీర్వదించండి..అభివృద్ధి చేసి చూపిస్తా : కిచ్చేన్నగారి లక్ష్మారెడ్డి



నవతెలంగాణ - చైతన్యపురి

మహేశ్వరం నియోజకవర్గం ఆశీర్వదిస్తే..అభివృద్ధి చేసి చూపిస్తానని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కిచ్చేన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా ఆర్కే పురం డివిజన్, వాసవీ కాలనీలోని ఆధ్యాత్మిక కేంద్రంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం "ఆర్యవైశ్య ఆత్మీయ సమ్మేళనం" నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కిచ్చేన్నగారి లక్ష్మా రెడ్డి మాట్లాడుతూ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీ హామీలను అమలు చేసి తీరుతామని భరోసా ఇచ్చారు. తెలంగాణ ఇస్తానని అన్న సోనియా గాంధీ ఆ మాటను నిలబెట్టుకున్నారని గుర్తుచేశారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఒకసారి అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మాజీ కార్పొరేటర్ దేప సురేఖ భాస్కర్ రెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి కల్వ సుజాత, డివిజన్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెంట్ కార్పొరేటర్ అభ్యర్థి పున్న నిర్మల గణేష్ నేత, మ్యాడం సుధాకర్ గుప్తా, వాసవి కాలనీ ప్రధాన కార్యదర్శి అయిత అంజయ్య, గంప జగన్, దామోదర్ గుప్తా (సీనియర్ సిటిజన్స్ అధ్యక్షులు), మాలే అనిల్, డా.రాం కిషన్, శుభాకార్, కృష్ణ మూర్తి, రమణయ్య, దండు ప్రకాష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ధనార్జనే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రభుత్వాలు

నవతెలంగాణ - బడంగ్ పేట్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ, ధనార్జనే ధ్యేయంగా పనిచేస్తున్నాయని మేయర్ పారిజాత నర్సింహారెడ్డి మండి పడ్డారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న అల్మాస్ గూడ, నాదర్ గుల్, బడంగ్ పేట్ లలో గురువారం మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కిచ్చేన్నగారి లక్ష్మారెడ్డికి మద్దతుగా పలు చోట్ల స్థానిక నాయకులతో కలిసి పార్టీ కార్యాలయాలను మేయర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిరంకుశ పాలనను ఎండ కట్టాలని ప్రజలను కోరారు. మహేశ్వరంలో కాంగ్రెస్ పార్టీకి ఆదరణ పెరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు చేయడం, రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకుని అమ్మి సొమ్ము చేసుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కిచ్చేన్నగారి లక్ష్మారెడ్డి (కేఎల్ఆర్) కి మద్దతుగా కేఎల్ఆర్ సతీమణితో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు జగన్, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



11
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఎల్బీనగర్ -మహేశ్వరం- చార్మినార్
శుక్రవారం | నవంబర్ 17, 2023 | www.navatelangana.com

పేదింటి అమ్మాయి పెళ్లికి ఉప్పల పౌండేషన్ చేయూత



నవతెలంగాణ - నాగోల్

ఉప్పల పౌండేషన్ ఆధ్వర్యంలో ఓ పేదింటి అమ్మాయి పెళ్ళికి రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్, ఉప్పల పౌండేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాసగుప్త మంగళ సూత్రం, మెట్టెలు, చీర తోపాటు గాజులను అందించి చేయూతనిచ్చారు. ఎల్బీనగర్ నియోజక వర్గంలోని సరూర్ నగర్ డివిజన్‌లో గల అధికారి నగర్‌కు చెందిన మౌనిక వివాహం కోసం సహాయం అందించి ఆదుకోవాలని కోరుతూ గురువారం మౌనిక తల్లి భారతి, సామాజిక సేవకురాలు మమత, పర్యావరణ మిత్ర సేవారత్న అవార్డు గ్రహీత సురేంద్రలతో కలిసి నాగోలు డివిజన్‌లోని ఉప్పల శ్రీనివాసగుప్త నివాసంలో ఆయనను కలిశారు. స్పందించిన ఉప్పల శ్రీనివాస్ గుప్తా మౌనికకు తన వంతు సహాయ సహకారాలు అందజేశారు.

ఎమ్మెల్యే అనుచరులకే దళిత, బీసీ బంధు

- బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డి



నవతెలంగాణ - ఎల్బీనగర్

తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళిత, బీసీ బంధు పథకాలు ఎమ్మెల్యే అనుచరులకే అందాయని, సామాన్యులకు మాత్రం అందలేదని ఎల్బీనగర్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డి ఆరోపించారు. గురువారం కొత్తపేట కార్పొరేటర్ నాయికోటి పవన్‌కుమార్‌తో కలసి డివిజన్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సామ రంగారెడ్డి మాట్లాడుతూ 2018లో కేసీఆర్‌ను వ్యతిరేకించి.. సుధీర్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపిస్తే, అధికార పార్టీకి అమ్ముడు పోయి.. తాము ఇచ్చిన తీర్పును అపహాస్యం చేయడమే కాకుండా కేసీఆర్ కాళ్ల దగ్గర తాకట్టు పెట్టారని మండిపడ్డారు. ఈ సారి ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిని ఓడించి, ప్రజాస్వామ్యాన్ని గెలిపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఫ్లైఓవర్లను చూపించి అభివృద్ధి అంటున్న సుధీర్‌రెడ్డి, కనీస రోడ్లు, డ్రయినేజీ సౌకర్యం లేని కాలనీల గురించి ఏం సమాధానం చెబుతాడని ప్రశ్నించారు. ఆర్భాటంగా ప్రారంభించిన బీసీ బంధును మధ్యలోనే నిలిపివేశారన్నారు.

అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ ఎల్బీనగర్ నియోజకవర్గంలో రౌడీ రాజ్యానికి కాలం చెల్లిందని, ప్రజాస్వామ్యం కోసం బీజేపీని అధిక మెజారిటీతో గెలిపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ ప్రచారంలో ఆర్టీసీ కాలనీ, శివశంకర్ కాలనీ, శ్రీశంకర్ కాలనీ, శివగంగ కాలనీ అధ్యక్షులు పెంటారెడ్డి, యోగేందర్‌రెడ్డి, శివచారి, కిరణ్‌గౌడ్, అంబాల మల్లేష్, రమేష్‌చారి, భీమ్‌రాజ్, నాయకులు మంచి రాజేష్, సుందర్ నారాయణ, ఉపేందర్‌సింగ్, రామకృష్ణ, పాల్గొన్నారు.

సామ రంగారెడ్డిని గెలిపించాలని ప్రచారం..



నవతెలంగాణ - వనస్థలిపురం

బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డిని గెలిపించాలని కోరుతూ బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ జీహెచ్‌ఎంసీ కార్పొరేటర్ మొద్దు లచ్చి గురువారం ఇంటింటికీ తిరిగి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఈ ఎన్నికలలో ఎల్బీనగర్ నియోజకవర్గంలో బీజేపీ జెండా ఎగురవేయడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ప్రచారంలో డివిజన్ అధ్యక్షులు కొంతం నవ కిషోర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు గుర్రం శ్రీనివాస్ రెడ్డి, రాజిరెడ్డి, బొమ్మ రఘురాం నేత, శంకరయ్య గౌడ్, విష్ణువర్ధన్ రావు, శరత్ కుమార్, సంతోష్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, మహిళా నాయకురాలు ఆదిలక్ష్మి, సంతోషి, సౌమ్య, వనజ, జ్యోతి, నాయకులు జైపాల్ రెడ్డి, రవిశంకర్, శ్రీధర్ రావు, మహేష్ గౌడ్, శివశంకర్ గౌడ్, చందు, నరసింహారెడ్డి, రమేష్, నారాయణ, ప్రశాంత్ రెడ్డి, సురేష్ కుమార్, భరత్, ప్రేమ్, గౌరీ శంకర్, భాను, దుర్గాప్రసాద్, శివకుమార్ పాల్గొన్నారు.

నవతెలంగాణ - వనస్థలిపురం

ఎల్బీనగర్ బీజేపీ అభ్యర్థి సామ రంగారెడ్డికి ఓటు వేసి, ఎల్బీనగర్ నియోజకవర్గాన్ని కాపాడాలని వనస్థలిపురం డివిజన్ కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర రెడ్డి కోరారు. ఈ మేరకు గురువారం పలు కాలనీల్లో, చింతలకుంట, జనప్రియ హోమ్స్‌లో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్లవేళలా ఎల్బీనగర్ నియోజకవర్గంలో అందుబాటులో ఉండే సామ రంగారెడ్డికి ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచారంలో కన్వీనర్ కొత్త రవీందర్ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి తడక మల్ల విజయ్ కుమార్, మాజీ కౌన్సిలర్ నీళ్ల అంజన్ కుమార్ గౌడ్, మాజీ డివిజన్ అధ్యక్షులు చిట్టిప్రోలు రవి కుమార్, కోంతం బుచ్చి రెడ్డి, ప్రధాన కార్యదర్శి కాట%శీ% క్రాంతి గౌడ్, కిసాన్ మోర్చా రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు ముడెడ్ల ప్రశాంత్ రెడ్డి, సీనియర్ నాయకుడు చిన్న యాదవ్, యువ మోర్చా కో కన్వీనర్ భార్గవ్ తేజ, కొత్త అభినందన గౌడ్, యువ మోర్చా డివిజన్ అధ్యక్షుడు చైతన్య, కోలను శ్రీనివాస్ రెడ్డి, కిరణ్, దిలీప్, ప్రదీప్, అరుణ్, నీళ హరి చరణ్ గౌడ్, జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ వీణ వర్కల, మహిళా మోర్చా డివిజన్ అధ్యక్షురాలు రేవతి, చీల రోజా, సదాలక్ష్మి,



సవితా, మాధవి, లక్ష్మణ్, కంచి ప్రభాకర్, సూరి భారత్, రామ కృష్ణ గుప్త తదితరులు పాల్గొన్నారు.



పరిమితికి మించి మద్యాన్ని కలిగి ఉంటే చర్యలు

- ఎక్సైజ్ సీఐ శ్రీనివాసరావు

నవతెలంగాణ - చైతన్యపురి

పరిమితికి మించి మద్యాన్ని కలిగి ఉంటే చర్యలు తప్పవని సరూర్ నగర్ ఎక్సైజ్ సీఐ జి. శ్రీనివాసరావు హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికల సందర్భంగా సరూర్ నగర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గురువారం తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ గోదాములు, కొరియర్ కంపెనీలు, లాజిస్టిక్ కంపెనీలలో తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లో కూడా పరిమితికి మించి మద్యాన్ని కలిగి ఉండరాదని సూచించారు. అదేవిధంగా అన్ని వైన్ షాపులను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నామని, ఎవరైనా ఒక వ్యక్తికి పరిమితికి మించి మద్యాన్ని అమ్మినచో ఆ షాప్ వారిని అరెస్టు చేస్తున్నామని వెల్లడించారు. ఎలక్షన్ కోడ్ వచ్చినప్పటి నుంచి నేటి వరకూ 290 లీటర్ల లిక్కర్, 63 లీటర్ల బీర్, 283 లీటర్ల సుంకం చెల్లించని మద్యాన్ని పట్టుకున్నట్లు వివరించారు. ఈ తనిఖీల్లో సబ్ ఇన్‌స్పెక్టర్ ఇబ్రహీం పాషా , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎఫ్‌సీఐ కాలనీలో బీఆర్‌ఎస్ కార్యాలయం ప్రారంభం

నవతెలంగాణ- వనస్థలిపురం

వనస్థలిపురం డివిజన్ పరిధిలోని ఎఫ్‌సీఐ కాలనీలో బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయాన్ని డివిజన్ అధ్యక్షుడు చింతల రవికుమార్ గుప్తా ఆధ్వర్యంలో గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఎల్బీనగర్ నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జి భీంరెడ్డి నరసింహారెడ్డి, డివిజన్ మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డి, డివిజన్ ఇంచార్జి దేవేందర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా భీంరెడ్డి నరసింహారెడ్డి మాట్లాడుతూ వనస్థలిపురం డివిజన్‌లోని ఓటర్లను బలోపేతం చేయాలని సూచించారు. జిట్టా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రేపటి నుంచి డివిజన్‌లో పాదయాత్ర నిర్వహించి, ప్రచారాన్ని ముమ్మరం చేయనున్నట్లు తెలిపారు. డివిజన్ ఎన్నికల ఇంచార్జి దేవేందర్ మాట్లాడుతూ పార్టీ కార్యాలయంలో ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని, కార్యకర్తలకు ఎలాంటి సందేహాలున్నా వెంటనే తెలియజేయాలని కోరారు. డివిజన్ అధ్యక్షుడు చింతల రవికుమార్ గుప్తా మాట్లాడుతూ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి అభివృద్ధికి పాటుపడే మహా మనిషి అని కొనియాడారు. ఆయన్ని గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరీపై ఉందన్నారు. ఇప్పటి వరకూ మహిళా కార్యకర్తలు 90 శాతం ప్రచారాన్ని పూర్తి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అశోక్ గౌడ్, లగోని శ్రీధర్ గౌడ్, సోషల్ మీడియా ఇంచార్జి రవి, లతా ఆనంద్ రాజ్, జై రాంరెడ్డి, యుగేందర్, ఆనంద్ రాజ్, మిట్ట రామ్మోహన్, గడ్డం మల్లేష్ గౌడ్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం : చల్లా నర్సింహారెడ్డి



నవతెలంగాణ - మీర్‌పేట్

ఈ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని ఆ పార్టీ రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మీర్‌పేట్ కార్పొరేషన్ పరిధిలోని దాసరి నారాయణరావు కాలనీకి వివిధ పార్టీలకు చెందిన దాదాపు 50మంది యువకులు గురువారం చల్లా నర్సింహారెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్ పార్టీని వీడి సైదులు యాదవ్, రవి యాదవ్, రాజేందర్ ముదిరాజ్, మహేష్ మరి కొందరు యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రెటరీ ఎరుకల వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షులు పందుల వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కారం కావాలంటే..
సీపీఐ(ఎం) అభ్యర్థిని గెలిపించండి



సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ

నవతెలంగాణ - తుర్కయంజాల్

ప్రజా సమస్యలు పరిష్కారం కావాలంటే.. సీపీఐ(ఎం) పార్టీ పగడాల యాదయ్యను గెలిపించి, అసెంబ్లీకి పంపిం చాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ కోరారు. గురువారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు తుర్కయంజాల్ మున్సిపల్ పరిధిలోని మన్నెగూడ, ఎన్ఎస్ఆర్ నగర్ కాలనీ, తుర్కయంజాల్, చౌరస్తా కమ్మగూడ, తొర్రూర్, రాజీవ్ గృహ కల్ప మున గనూరు, కోహెడ గ్రామాల్లోని వివిధ కాలనీ లలో సీపీఐ(ఎం) పార్టీ శ్రేణులతో కలిసి ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తుర్కయంజాల్ చౌరస్తాలో సీపీఐ(ఎం) తుర్కయంజాల్ మున్సిపల్ కన్వీనర్ డి.కిషన్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో జాన్ వెస్లీ మాట్లాడుతూ..ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజల గొంతుక అయిన కమ్యూనిస్టులను గెలిపించాలని కోరారు. ప్రజల అభివృద్ధి కేవలం కమ్యూనిస్టులతోనే సాధ్యమవుతుందని అన్నారు. గతంలో ఇబ్రహీంపట్నంలో సీపీఐ(ఎం) ఎమ్మెల్యేలు అధికారంలో ఉన్నప్పుడే మెజార్టీ ప్రజలకు భూమి, భుక్తి, విముక్తి లభించిందని గుర్తు చేశారు. రాజకీయాలంటే ప్రజలకు నిస్వార్థంగా సేవ చేయడం అన్నారు. కానీ కొందరు నాయకులు రాజకీయాలను కలుషితం చేసి, ఎమ్మెల్యే పదవులను ఉపయోగించుకొని ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ.. వ్యాపారమయంగా మారుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు నిజమైన సేవకులు కమ్యూనిస్టులు మాత్రమేనని, కమ్యూనిస్టులు అధికారంలోకి వస్తేనే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని వివరించారు.

అనంతరం సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి పగడాల యాదయ్య మాట్లాడుతూ నన్ను గతంలో మంచాల మండలంలోని ప్రజలు ఎంపీపీ, జడ్పీటీసీ, సింగిల్ విండో చైర్మన్ గా గెలిపించారని గుర్తు చేశారు. 30 ఏండ్ల నుండి ప్రజాసేవకే అంకితమైన నేను నిస్వార్థంగా ప్రజలకు సేవ చేస్తున్నానని అన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ప్రతి పేదోడి సమస్య మీద కమ్యూనిస్టుల పోరాటం ఉందని, అలాంటి పోరాటాలను ముందుకు తీసుకునిపోయి ప్రజా సమస్యలను పరిష్కరిస్తానని భరోస ఇచ్చారు. ప్రజలంతా డబ్బులు, మద్యం ప్రభావానికి లోను కాకుండా నిజాయితీగా మీ ఓటు హక్కును ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు పి.సత్యం, పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి సామెల్, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ఎంజె ప్రకాష్ కారత్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి.శంకర్, మహిళా సంఘం జిల్లా కార్యదర్శి సుమలత, పార్టీ నాయకులు మండల సత్యనారాయణ, కె.అరుణ్ కుమార్, జే.ఆశీర్వాదం కొండగొరి శంకర్, ఎన్.యాదగిరి, బి.శంకర్, ఐ.కృష్ణ, ఏర్పుల శేఖర్, ఆలేటి ఎల్లయ్య, ఎస్.యాదగిరి చారి, ఎం.యాదయ్య, ప్రజా నాట్యమండలి నాయకులు జి.గణేష్, కె.శారద మహేందర్, వరలక్ష్మి, రత్నమ్మ, పి.శ్రీను, కె.సత్యం, పి.మధు జాఫర్ భాయ్, మస్తాన్ బీ, ఎస్ఎఫ్ఐ నాయకులు స్టాలిన్, చరణ్ పాల్గొన్నారు.

మతోన్మాద పార్టీ బీజేపీని ఓడించాలి



నవతెలంగాణ - వనస్థలిపురం

మతోన్మాద పార్టీ బీజేపీని ఓడించాలని సీపీఎం పార్టీ ఎల్బీనగర్ సర్కిల్ కార్యదర్శి ఆలేటి ఎల్లయ్య ప్రజలను కోరారు. వనస్థలిపురం శాఖ ఎఫ్‌సీఐ కాలనీలో గురువారం ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఇండ్ల స్థలాలు, రేషన్ కార్డ్, పించన్లు ఇవ్వాలని, పేదల, నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాలని పోరాటం చేస్తున్న ఏకైక పార్టీ సీపీఎం అని గుర్తుచేశారు. ఆర్థిక బలంతో, అవకాశవాద రాజకీయాలు చేస్తున్న పార్టీ అభ్యర్థులను, మతోన్మాద పార్టీ అయిన బీజేపీని ఓడించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజా, భూ పోరాటాల రథసారథి..ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి పగడాల యాదయ్యను సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ ప్రాంతంలో గత ఆరు నెలల కిందట పేదలందరికీ ఇండ్ల స్థలాలివ్వాలని సాహెబ్ నగర్‌లో గుడిసెలు వేయటానికి వెళ్ళినప్పుడు పేదలను మార్గ మధ్యలో పట్టుకొని పోలీసులు జైలుకు పంపినప్పుడు...పేదల పక్షాన పగడాల యాదయ్య నిలబడ్డారని గుర్తుచేశారు. అందుకే ఈ ఎన్నికల్లో పగడాల యాదయ్యను అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ అడ్డా అధ్యక్షులు లాట్ల లక్ష్మణ్, రాధమ్మ, కుమారి రేణుక, అంజమ్మ, అరుణ, ఈశ్వరమ్మ, కల్పన తదితరులు పాల్గొన్నారు.



|<\ d+¢e ¿|uT Æ<|≥

రాష్ట్ర విద్యా శాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి

నవతెలంగాణ - బడంగ్ పేట్

పేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేసిందని మహేశ్వరం బీఆర్ఎస్ అభ్యర్థి, రాష్ట్ర విద్యా శాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి అన్నారు. గురువారం మహేశ్వరం నియోజక వర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల కార్యాలయాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా వివిధ పార్టీల నాయకులు, యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారందరికీ గులాబీ కండువాలు కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విద్యార్థి, యువజన, ఉద్యోగ, ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని విమర్శించారు. రాష్ట్రంలో ఒక లక్ష 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు, ప్రయివేటు రంగంలో 24లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పించబడ్డాయన్నారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న కేంద్రం.. రెండు ఉద్యోగాలు కూడా ఇవ్వలేదని విమర్శించారు. పేదల కోసం కేసీఆర్ ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని మళ్లీ అధికారంలోకి తేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.

తెలంగాణను అప్పుల పాలు చేసిన కేసీఆర్

మల్ రెడ్డి రంగారెడ్డి



నవతెలంగాణ - అబ్దుల్లాపూర్‌మెట్

తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ ప్రభుత్వం లక్షల కోట్ల రూపాయల అప్పుల పాలు చేసిందని ఇబ్రహీంపట్నం నియోజవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మల్ రెడ్డి రంగారెడ్డి ఆరోపించారు. గురువారం మండల పరిధిలోని అబ్దుల్లాపూర్ మెట్, ఇనాం గూడలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ గడిచిన 10 ఏండ్లలో అభివృద్ధి, సంక్షేమం అంతంతమాత్రమేనని, కానీ రాష్ట్రాన్ని మాత్రం అప్పుల ఊబిలోకి నెట్టారని మండిపడ్డారు. బతుకులు మారుతాయని తెచ్చుకున్న తెలంగాణలో కేవలం కేసీఆర్ కుటుంబం మాత్రమే బాగుపడిందని దుయ్యబట్టారు. ధరణి పేరుతో భూములు లాక్కుని రైతుల బతుకులను రోడ్డున పడేశారని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు, పేదల, రైతుల బతుకులు మారాలన్న ఈ ఎన్నికల్లో కేసీఆర్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ ఎన్నికల్లో చెయ్యి గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి, ఎంపీపీ బుర్ర రేఖ మహేందర్ గౌడ్, జడ్పీటీసీ బింగి దేవదాస్ గౌడ్, ఇనాంగూడ సర్పంచ్ అంతటి యశోద ఉషయ్య గౌడ్, ఎంపీటీసీ తాటిపల్లి సౌమ్య రమేష్ గౌడ్, కౌత్తి వెంకటేష్, కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ గౌస్ పాషా, ఉప సర్పంచ్ చెరుకు కావ్య శివశంకర్ గౌడ్, నాయకులు పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొత్తపల్లి జైపాల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కొత్త ప్రభాకర్ గౌడ్, బి బ్లాక్ అధ్యక్షుడు సిహెచ్ భాస్కరాచారి, అంతటి రవీందర్ గౌడ్, లింగం గౌడ్, సీపీఐ హరిసింగ్ నాయక్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

n$oe æãn q>§Ÿ|ü\T\T y<Œ +:eT¶ Æv> &

నవతెలంగాణ - వనస్థలిపురం/ ఎల్బీనగర్

హస్తం గుర్తుకు ఓటేద్దాం..అవినీతి లేని ఎల్బీ నగర్‌కు బాటలు వేద్దామని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మధుయాష్కీ గౌడ్ అన్నారు. బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ పరిధిలో పలువురు న్యాయవాదులు, రిటైర్డ్ న్యాయమూర్తులు, వివిధ రంగాల నిపుణులు, ఉద్యోగులు గురువారం ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మధుయాష్కీ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మధు యాష్కీ పై జరిగిన అక్రమ సోదాల దాడిని ఖండిస్తున్నామని చెప్పారు. అధికారులు నియమ నిబంధనలు పాటించకుండా అధికార పార్టీ నేతలకు కొమ్ము కాస్తే, సంబంధిత అధికారులపై న్యాయస్థానాలను ఆశ్రయిస్తామని హెచ్చరించారు. అనంతరం మధుయాష్కీ గౌడ్ మాట్లాడుతూ తను ఒక న్యాయవాదినని, ఈ గులాబీగాళ్లకు, గుండాగాళ్లకు భయపడే వ్యక్తిని కాదన్నారు. నన్ను గుండెల్లో పెట్టుకున్న నా ఎల్బీనగర్ గడ్డ ప్రజల మద్దతు నా వైపు ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎవరెన్ని కుట్రలు చేసినా, ప్రచారానికి అడ్డుపడ్డా తాను ఎమ్మెల్యేగా గెలవడం తథ్యం అని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమ్మేళనంలో మల్యాద్రి, అడ్వకేట్ కరణ్, వెంకటేష్ యాదవ్, సుధాకర్ గౌడ్, నిరంజన్, రాఘవేందర్ గౌడ్ పాల్గొన్నారు.



భాగ్యలత కాలనీలోని ఆత్మీయ సమ్మేళనంలో మధుయాష్కీ..



భాగ్యలత కాలనీలో ఎర్రగోళ్ల బాబు యాదవ్ ఆధ్వర్యంలో గురువారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మధు యాష్కీ గౌడ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం, రూ.2500 ఫించన్, 200 యూనిట్ల విద్యుత్ ఉచితంగా ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వజీర్ ప్రకాష్, సుజాత రెడ్డి, గజ్జి శ్రీనివాస్, గజ్జి భాస్కర్, ప్రవీణ్, షేక్ పర్వేజ్, సామ మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పాలనతో ప్రజాస్వామ్యానికి జబ్బు చేసింది

నవతెలంగాణ - ఎల్బీనగర్

బీఆర్ఎస్ పాలనతో ప్రజాస్వామ్యానికి జబ్బు చేసిందని, దానిని ఓటు అనే మాత్రతో నయం చేయాల్సిన బాధ్యత మనపై ఉందని కాంగ్రెస్ అభ్యర్థి మధుయాష్కీ గౌడ్ అన్నారు. చైతన్యపురి డివిజన్ లో యోగా శిక్షణా కేంద్రాన్ని గురువారం ఆయన సందర్శించారు. తర్వాత అవినాష్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మధుయాష్కీ మాట్లాడుతూ..మన ఆరోగ్యం ఎంత ముఖ్యమో, మన నియోజకవర్గం కూడా ఆరోగ్యంగా ఉండటం అంతే ముఖ్యం అన్నారు. మన దేశంలో, రాష్ట్రంలో ప్రజాస్వామ్యానికి జబ్బు చేసిందని.. దానికి ఓట్లు అనే మాత్రలు వేసి నయం చేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి
శుక్రవారం | నవంబర్ 17, 2023 | www.navatelangana.com

మహిళా సంఘాలతో ఆత్మీయ సమ్మేళనం పాల్గొన్న ఎమ్మెల్యే



నవతెలంగాణ-మల్కాజిగిరి

గౌతమ్ నగర్ డివిజన్‌లో మోహన్ రాజు ఆధ్వర్యంలో మహిళా సంఘాలతో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ అభ్యర్థి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు విచ్చేసి కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో ఆరు పథకాలను వివరిస్తూ చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేశ్ యాదవ్, రామ్ చందర్, కన్నెమల్ల నాగరాజు, కొలుముల లక్ష్మణరావు, సంతోష్ రాందాస్, డివిజన్ అధ్యక్షుడు ప్రవీణ్, సుమలత, విజయలక్ష్మి, సత్యనారాయణ, యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఈస్ట్ ఆనంద్ బాగ్‌లో డివిజన్‌లో ఎమ్మెల్యే పర్యటన



నవతెలంగాణ-మల్కాజిగిరి

కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యక్రమంలో ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు వివిధ కాలనీలో కాలనీ సంక్షేమ సంఘాలతో సమావేశమై వారిని మద్దతు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో ఆరు పథకాలను వివరిస్తూ చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ ఈ సందర్భంగా ఎన్ఎండీసీ కాలనీ చెందిన సుమారు 100 మంది యువకులు స్థానిక నాయకులు నరేష్ నవీన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. లిన్యూ శ్రీ కాలనీకిలి అధ్యక్షులు రషీద్, మెహతాబ్, మహమూద్, బాలాజీ తిరుమల్ నగర్ కాలనీ అధ్యక్షులు నర్సింగ్ రావు, బాబురావు, సప్తగిరి కాలనీ అధ్యక్షుడు కృష్ణ, సిఫిల్ కాలనీ అధ్యక్షుడు సుభాష్, టెంపుల్ కమిటీ కార్యదర్శి సత్య శర్మ, సోమయ్య ఆదర్శ నగర్ అధ్యక్షులు పెంటయ్య, తాళ్లబస్తీ నాయకులు కృష్ణ జ్ఞాని పోషాలు విగ్నేష్ ప్రవీణ్ శివ ఉప్పరగూడ రాజా నగర్ 139 డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉమేష్ సింగ్, డివిజన్ చెందిన సీనియర్ నాయకులు బి కే శ్రీనివాస్, బుచ్చిబాబు సత్యమూర్తి తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లిలో జనసేన పార్టీని గెలిపించాలి



- **ఉమ్మడి అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్**

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

దేశం అభివృద్ధి పథంలో నడిపిస్తున్న నరేంద్ర మోడీ కేంద్రంలో మరొకసారి బీజేపీ గవర్నమెంట్ రావాలని బీజేపీ బలపరిచిన జనసేన పార్టీ ఉమ్మడి అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ అన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గం బాలాజీ నగర్ (కూకట్‌పల్లి) డివిజన్,వివేక్ నగర్‌లో వేంచేసి ఉన్న శ్రీ ద్వాదశ జ్యోతిర్లింగ భువనేశ్వరి దేవస్థానము (శివాలయం) లో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బాలాజీ నగర్ (కూకట్‌పల్లి) డివిజన్‌లో పాదయాత్రను ప్రారంభించారు. ఈ ప్రచార కార్యక్రమంలో జనసేన పార్టీ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు రాధా రాం రాజలింగం పాల్గొన్నారు. అనంతరం ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ ప్రదాని నరేంద్ర మోడీ అడుగుజాడల్లో నడుస్తున్న జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నాయకత్వంలో కూకట్ పల్లి నియోజకవర్గంలో జనసేన పార్టీని గెలిపించాలని కోరారు. మీ అమూల్యమైన ఓటును గాజు గ్లాస్ గుర్తు మీద ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు రాధా రాజలింగం, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎ.సూర్యారావు, వినోద్ గౌడ్, యంజాల పద్మయ్య, గంధం రాజు, సత్యనారాయణ, ఆకుల రాము, నాగరాజు పాల్గొన్నారు.

పెన్షన్ పెంచకపోతే మోదీ ప్రభుత్వాన్ని ఓడిస్తాం



నవతెలంగాణ-మల్కాజిగిరి

తెలంగాణా ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ (TAPRPA) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం ఉ.10.30 గం.లకు రీజనల్ ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్, బర్కత్పుర కార్యాలయం ముందు "ఇపియస్ పెన్షనర్ల విద్రోహ దినం" సందర్భంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు. మినిమం పెన్షన్ రూ.9000 దానితోపాటు DA జతచేయలని, వైద్య సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. 74లక్షల EPS పెన్షనర్లలో 50శాతం మందికి నెలకు రూ.1000లోపు పెన్షన్‌తో దుర్భరమైన జీవితం గడపాల్సి వస్తుంది అని అన్నారు. పెన్షన్ పెంచని మోదీ ప్రభుత్వాన్ని ఓడించాలని నినదించారు. అనంతరం రీజనల్ PF కమిషనర్‌కు పెన్షనర్ల సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఎమ్.ఎన్.రెడ్డి పి.నారాయణరెడ్డి, పి.కృష్ణ మూర్తి, ఎన్. బ్రహ్మాచారి పాల్గొన్నారు.

మైనంపల్లికి సీపీఐ సంపూర్ణ మద్దతు

నవతెలంగాణ-మల్కాజిగిరి

సీపీఐ మల్కాజిగిరి నియోజకవర్గ సమావేశం గురువారం జ్యోతి నగర్ కమిటీ హాల్ వద్ద కాసర్ల నాగరాజు సి.పి.ఐ. మల్కాజిగిరి మండల సహాయ కార్యదర్శి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీపీఐ పార్టీ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మైనంపల్లి హనుమంతరావు, సి.పి.ఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రొయ్యల కృష్ణమూర్తి, సి.పి.ఐ. మల్కాజిగిరి మండల కార్యదర్శి టి.యాదయ్య గౌడ్, సి.పి.ఐ. అల్వాల్ మల్కాజిగిరి మండల సహాయ కార్యదర్శిలు ఏ.అశోక్ జంగయ్య, బి.యాదగిరి, ఏ.కమలాకర్, ఆర్.వెంకటేష్, కే.ప్రభాకర్, ఎస్ కే.అజీజ్, ఎండి.హుస్సేన్, బి.లింగం, టి.సాయి గౌడ్, వి.భూమయ్య, ఆర్.గిరిజ, టి.సుజాత తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రొయ్యల కృష్ణమూర్తి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో సీపీఐ శ్రేణులు మల్కాజిగిరి నియోజకవర్గంలో సి.పి.ఐ బలపరిచిన కాంగ్రెస్ మల్కాజిగిరి ఎమ్మెల్యే



అభ్యర్థి మైనంపల్లి హనుమంతరావు గెలుపుకు కలసి కృషి చేయాలని పిలుపునిచ్చారు. మైనంపల్లి మాట్లాడుతూ ఇండ్లు లేని పేదలకు ఇండ్లు ఇప్పించే బాధ్యత తీసుకుంటానని అన్ని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని హామీ ఇచ్చారు.

మహిళలకు సముచిత స్థానం కల్పించింది కాంగ్రెస్

- **మాజీ కౌన్సిలర్ గూడ వరమ్మ**

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

చట్టసభలలో మహిళలకు స్థానం కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని మేడ్చల్ జిల్లా మహిళా కాంగ్రెస్ నాయకురాలు, మాజీ కౌన్సిలర్ గూడ వరమ్మ ఐలయ్య గౌడ్ అన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా గురువారం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని జగద్గిరి నగర్, బీరప్పనగర్, సీసాల బస్తీలో, పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల కరపత్రాలను ఓటర్లకు అందచేస్తూ కాంగ్రెస్ అభ్యర్థి కొలను హనుమంత్ రెడ్డిని చేయి గుర్తుకు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆమె అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అభివృద్ధి ,మౌలిక వసతుల పేరిట బీఆర్ఎస్ పాలకులు, అధికారులు ప్రజాధనాన్ని కోట్లల్లో దోచుకుంటున్నారని ఆరోపించారు. జగద్గిరిగుట్ట ప్రాంతంలో జూనియర్ కాలేజీ, డిగ్రీ కాలేజీ, నూతన బస్టాండ్ ప్రాంగణం ఇంతవరకు ఎందుకు కల్పించలేదని పాలకుల తీరుపై ఆమె మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఈ ప్రాంతంలోని ప్రతి పేద మహిళకు రూ. 2500 ప్రతినెల ఇస్తుందని ఇప్పించే బాధ్యత తీసుకుంటామని ఆమె



తెలిపారు. శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థాన భూమిని బీఆర్ఎస్ నాయకులు విచ్చలవిడిగా కబ్జా చేశారని ప్రజల అవసరాల కోసం హాస్పిటల్ జూనియర్ కాలేజ్ కోసం తీసిన స్థలాన్ని కూడా అమ్ముకున్నారని వారికి బుద్ధి చెప్పాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. కోలన్ హనుమంత రెడ్డి నిగెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకురాళ్లు సులోచన, లక్ష్మీ ,తిరుపతమ్మ రేవంత్ రెడ్డి యువసేన సాయి ప్రవీణ్ గౌడ్, నాయకులు శేఖర్, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు, నిరుద్యోగ యువతకు ప్రోత్సాహం



- **ఎస్.పి.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక చైర్మెన్ సొంటిరెడ్డి పున్నారెడ్డి**

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని క్రీడాకారులకు, నిరుద్యోగ యువతకు ఎల్లప్పుడూ తన ప్రోత్సాహం ఉంటుందని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎస్.పి.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక చైర్మెన్ సొంటిరెడ్డి పున్నారెడ్డి అన్నారు. గురువారం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి శ్రీనివాస్ నగర్ ప్రాంతానికి చెందిన క్రీడాకారులకు వారి ప్రతిభను గుర్తించి ట్రస్ట్ ఆధ్వర్యంలో క్రికెట్ కిట్టును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల పై ఆసక్తి ఉన్నటువంటి క్రీడాకారులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ట్రస్ట్ ద్వారా సామాజిక సేవలు నిరంతరం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ మైనారిటీ సెల్ ప్రెసిడెంట్ లాల్ మహమ్మద్, మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ ఆబిద్,(బి.) బ్లాక్ మహిళా అధ్యక్షురాలు సొంటిరెడ్డి చైతన్య పున్నారెడ్డి, ఎస్.పి.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ మెంబర్ దండే రాజు, పున్నన్న అభిమాన సంఘం అధ్యక్షుడు రాజ్ కుమార్, కాంగ్రెస్ యువ నాయకులు విశాల్, అన్వర్, సమీర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరికలు



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, 130 సుభాష్‌నగర్ డివిజన్ పరిధిలోని ఒరిస్సా అసోసియేషన్ ప్రెసిడెంట్ అనిరుధ్, వైస్ ప్రెసిడెంట్ తపన్ పాండే ఆధ్వర్యంలో దాదాపు 500 మంది ఒరిస్సావాసులు బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు శ్రీ కె.పి. విశాల్‌గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కె.పి. విశాల్‌గౌడ్ మాట్లాడుతూ అన్ని ప్రాంతాలను, కులాలను, మతాలను కలుపుకుని పోయే పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. ఈ నెల 30న జరిగే శాసనసభ ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డిని అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అనిరుధ్, కిరణ్ కుమార్ రెడ్డి, సుభాష్ రెడ్డి, బిజిలి కృష్ణ, గార శ్రీనివాస్, రషీద్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి
శుక్రవారం | నవంబర్ 17, 2023 | www.navatelangana.com

"షౌర్ ఏక్ బార్ - రావాలి కేసీఆర్" పాటను ఆవిష్కరణ

శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

చింతల్‌లోని ఎమ్మెల్యే కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో గత తొమ్మిదేండ్ల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమంపై ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ సౌజన్యంతో రూపొందించిన " ఔర్ ఏక్ బార్ - రావాలి కేసీఆర్" పాటను ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ శాసనసభ్యులు భేతి సుభాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



'కాంగ్రెస్' ను గెలిపించాలి : మైనంపల్లి వాణి



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

ఈ ఎన్నికల్లో మల్కాజిగిరి నియోజకవర్గంలో ప్రతి ఒక్కరూ చేతి గుర్తుకు ఓటు వేసి 'కాంగ్రెస్' అభ్యర్థి మైనంపల్లి హన్మంతరావును భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ఆయన సతీమణి మైనంపల్లి వాణి హన్మంతరావు ప్రచారం చేశారు. వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని వినోభా నగర్, సాయి నగర్ తదితర ఏరియాలలో ఆమె, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె , కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలోని 6 పథకాలను వివరిస్తూ, చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వినాయక్ నగర్ డివిజన్ అధ్యక్షుడు పంజా శ్రీనివాస్ యాదవ్, మాజీకౌన్సిలర్ సత్యనారా యణ, నాయకులు పిట్ల శ్రీనివాస్, రహీమ్ బాయ్, మోమిద్ బాషా, కీర్తి గణేష్, నర్సింహా గౌడ్, ఆగమయ్య, బ్రమ్మ చారి, పిట్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కొలన్ హన్మంత్ రెడ్డిని గెలిపించుకుందాం

● కె.యం.ప్రతాప్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం,129 సూరారం డివిజన్ పరిధిలోని షాపూర్‌నగర్‌లో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన సమావేశంలో బీఆర్ఎస్, బీజేపీ పార్టీల నుండి సుమారు 100 మంది రంగారెడ్డి జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షులు, పెద్దలు కె.యం. ప్రతాప్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరికీ కె.యం.ప్రతాప్ కాంగ్రెస్ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను పేదవారికి ఇవ్వకుండా డబ్బులున్న వారికే కేటాయించారు. డబుల్ బెడ్‌రూం ఇండ్లు, దళితబంధు, బీసీ బంధు, మైనారిటీ బంధు ఇవ్వడంలో ఈ ప్రభుత్వం అక్రమాలకు పాల్పడిందన్నారు. అన్నిటిలో ప్రజలను మోసం చేస్తూ వచ్చింది. కావున ఇలాంటి పనికిరాని ప్రభుత్వాన్ని ఓడిరచాలంటే ఈ నెల 30వ తేదీన జరిగే శాసనసభ ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డిని అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని కోరారు.



కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు జె. శ్రీనివాస్, రాజు గౌడ్, ముద్దాపురం కృష్ణగౌడ్, మహ్మద్ రజాక్, రామకృష్ణ, శ్రీనివాస్, ముఖేష్, భద్రయ్య తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కె.పి. విశాల్‌గౌడ్, శ్రీనివాస్, మహ్మద్ రషీద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభించిన డిప్యూటీ మేయర్



నవతెలంగాణ-దుండిగల్

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ఎన్ఎంసీ బీఆర్ఎస్ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి ముఖ్య అతిథులుగా 8వ డివిజన్ పరిధిలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ సురేష్ రెడ్డితో కలిసి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, ఎన్ఎంసీ బీఆర్ఎస్ అధ్యక్షులు, ఆయా డివిజన్ అధ్యక్షులు, అనుబంధ కమిటీల సభ్యులు, సీనియర్ నాయకులు, యువ నాయకులు, మహిళా నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధి మీతోనే సాధ్యం



● సోమ వంశ క్షత్రియ సంఘం (సారోళ్లు) సభ్యులు

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

సూరారంలోని కట్ట మైసమ్మ ఫంక్షన్ హాల్ లో గురువారం సోమ వంశ క్షత్రియ సంఘం (సారోళ్లు) ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మెల్యే కేపీ.వివేకానంద హాజరయ్యారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధి మీతోనే సాధ్యమని ఎమ్మెల్యే కేపీ వివేకానందకి సోమ వంశ క్షత్రియ సంఘం (సారోళ్లు) సభ్యులు ఏకగ్రీవ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడుతూ సంక్షేమ పథకాలతో అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతిని కోరుకునే ఏకైక పార్టీ బీఆర్ఎస్ మాత్రమేనన్నారు. మన సంక్షేమం, అభివృద్ధి కోసం పనిచేసే పార్టీ బీఆర్ఎస్‌ను ముచ్చటగా మూడవసారి భారీ మెజార్టీతో గెలిపించుకొని హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సోమ వంశ క్షత్రియ సంఘం (సారోళ్లు) సంఘం అధ్యక్షులు జె. గోపాల్ వర్మ, ఉపాధ్యక్షులు శ్రీనివాస వర్మ, బి. మురళి వర్మ, భలేరావ్ శ్రీనివాస రావు వర్మ, జే. వెంకట్ వర్మ, ఎస్. రాజేశ్వర్ వర్మ, బి. రాజ్ కుమార్ వర్మ, ఎస్. సోమయ్య వర్మ పాల్గొన్నారు.

ప్రజల మౌలిక వసతులు కల్పించేందుకు కాంగ్రెస్ ఎల్లవేళలా సిద్ధం



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దూలపల్లి పరిధిలోని గంగాస్థన్ కాలనీ గ్రేటెడ్ కమ్యూనిటీ వారి విజ్ఞప్తి మేరకు కాలనీ వాసులను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డి సందర్శించి వారు ప్రధానంగా ఎదుర్కొంటున్న నీరు, రోడ్లు, డంపింగ్ యార్డ్ సమస్యలు గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో వారి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో వారు హన్మంత్ రెడ్డి గారికి సంపూర్ణ మద్దతు తెలియజేశారు.

ముదిరాజుల కుటుంబీకుల సమస్య త్వరలో తీరనుంది : జ్ఞానేశ్వర్ ముదిరాజ్

నవతెలంగాణ-దుండిగల్

రాష్ట్రంలో చాలా కాలంగా ముదిరాజ్ కుటుంబీకుల వెనకబడిన కులాల జాబితాలో బీసీడీలో కొనసాగుతున్న మన ముదిరాజ్ కుటుంబీకులను బీసీ ఏలో చేర్చాలన్న సమస్య త్వరలో తీరనున్నట్లు మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ తెలిపారు. గురువారం కోస్గి కేంద్రంలో ఏర్పాటు, చేసిన సమావేశంలో ముఖ్య అతిథులుగా మాజీ జిల్లా పరిషత్ కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ చైర్మన్, కాసాని విరేష్ ముదిరాజులు సమావేశంలో మాట్లాడుతూ తాము బీఆర్ఎస్ పార్టీలో పోవడానికి కారణం ముదిరాజుల పడుతున్న కష్టాలు చూసి ముదిరాజ్ కావాల్సిన బిసిడి నుంచి బీసీ ఏ కావాలని ఎన్నో సంవత్సరాలుగా పరిష్కృతంగా నెలకొన్న సమస్య అని ఈ విషయంపై కేసీఆర్ తో మాట్లాడి మాట తీసుకున్న తర్వాతనే తాము ఆ పార్టీలో జాయిన్ అయ్యారు. త్వరలో ముదిరాజ్ కుటుంబీకులకు ఈ విషయంపై తీపి కబురు తెలియనుదని తెలిపారు. మనమందరం ఐక్యతతో బీఆర్ఎస్ పార్టీని మరోసారి అధికారంలోకి తెస్తే మన కులానికి ఉన్న సమస్యలు నెరవేరుస్తాయని,



కొడంగల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పట్నం నరేందర్ రెడ్డిని గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో కొడంగల్ సంఘం అధ్యక్షులు కోసిగి సంఘం అధ్యక్షులు వివిధ గ్రామాల నుండి వచ్చిన ముదిరాజ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విప్, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజాప్రతినిధులు, ప్రజలు, పార్టీ కుటుంబ సభ్యులు గురువారం శంభీపూర్ కార్యాలయంలో కలిశారు. పలు శుభ కార్యాలకు రావాలని ఆహ్వాన పత్రికలను అందజేశారు.

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్



ప్రభుత్వ విప్, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజాప్రతినిధులు, ప్రజలు, పార్టీ కుటుంబ సభ్యులు గురువారం శంభీపూర్ కార్యాలయంలో కలిశారు. పలు శుభ కార్యాలకు రావాలని ఆహ్వాన పత్రికలను అందజేశారు.

నవతెలంగాణ-దుండిగల్



15

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

హైదరాబాద్

శుక్రవారం | నవంబర్ 17 2023 | www.navatelangana.com

ప్రముఖ సంగీత కళాకారిణి అపర్ణ వేలమూరి శాస్త్రీయ గాన గోష్ఠి



నవతెలంగాణ-కల్చరల్

ప్రముఖ సంగీత కళాకారిణి అపర్ణ వేలమూరి శాస్త్రీయ గాన గోష్ఠి మోతీనగర్‌లోని శృంగేరి శంకర మఠం ప్రాంగణంలో ఘనంగా జరిగింది. తొలి అంశంగా గణపతి స్తుతితో తమ గానగోష్ఠిని ప్రారంభించి దీక్షితార్, సచ్చిదా నందస్వామి, జయ శ్యామ రాజ్ వడయార్ కీర్తనలు స్వర రాగ లయ భరితంగా గానం చేశారు. అచ్యుత కుమారి వాయి లీనం పై,మల్లికార్జున్ మృదంగంపై సహకరించినట్లు తెలి పారు. భాస్వర కళా సామ్రాజ్యం సంస్థ నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దక్షిణ మధ్యరైల్వే విశ్రాంత జనరల్ మేనేజర్ చెబియ్యం రామ కృష్ణ పాల్గొని మాట్లాడుతూ తెలుగు రాష్ట్రం దాటి అమెరికాలో నివాసం వున్నప్పటికీ తెలుగు సంస్కృతిని కళలను విస్మరించకుండా శాస్త్రీయ సంగీతాన్ని సాధన చేస్తున్న అపర్ణ వంటి వారు ఇక్కడి తెలుగు వారికి స్ఫూర్తి కావాలని అభినందించారు. ఆకాశవాణి కళా కారుడు కుందుర్తి వెంకట కృష్ణ స్వాగతం పలికి కళాకారు లను పరిచయం చేశారు.

సమాజంపై గణనీయమైన ప్రభావాన్ని సృష్టిస్తున్న సిడికె గ్లోబల్

సిడికె గ్లోబల్ ఇండియా సీనియర్ డైరెక్టర్ జాయ్ జార్జ్

నవతెలంగాణ-హిమాయత్ నగర్

అంతర్జాతీయంగా ప్రసిద్ది చెందిన సాంకేతిక పరిష్కారాల ప్రదాత సిడికె గ్లోబల్ భారతదేశంలోని హైదరా బాద్‌లో తమ అంకితమైన కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యక్రమాల ద్వారా స్థానిక సమాజంపై గణనీయమైన ప్రభావాన్ని సృష్టిస్తుందని సిడికె గ్లోబల్ ఇండియా సీనియర్ డైరెక్టర్ జాయ్ జార్జ్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.సామాజిక సంక్షేమం, సమాజ అభి వృద్ధి పట్ల సిడికె గ్లోబల్ నిబద్ధతను ప్రతిబింబిస్తాయన్నారు.చెరిష్ ఫౌండేషన్, మహవీర్ ఇంటర్నే షనల్ హైదరాబాద్ సంస్థల ద్వారా అనాథ పిల్లలు, నిరుపేద పిల్లలకు కోసం సమగ్ర అభివృద్ధి, అనాథ పిల్లలకు నిలయం, పిల్లల ఎదుగుదల, ఆరోగ్యాన్ని పెంపొందించడానికి సిడికె గ్లోబల్ కట్టుబడి ఉందన్నారు.ప్రతి ఒక్కరికి విద్య, పోషకాహార అవసరాలను తీర్చే బాధ్యతను సిడికె గ్లోబల్ స్వీకరించిందన్నారు.ఈ కార్యక్రమాలు కేవలం సాధారణ కార్యకలాపాలకు అతీతంగా ఉంటాయని, అవి నాణ్యమైన విద్య, పోషణకు అర్హులైన అవకాశాలు నిరాకరించబడిన మన దేశంలోని పిల్లల పట్ల ప్రేమ, సానుభూతి, మద్దతును వివరిస్తాయని ఆయన పేర్కొన్నారు.

6 గ్యారెంటీ పథకాలను అమలు చేసి తీరుతాం

కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ఇన్‌ఛార్జి రమేష్ చింతల



నవతెలంగాణ-ముషీరాబాద్

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 30 రోజుల్లో ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేసి తీరుతామని కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ఇన్‌చార్జి రమేష్ చింతల హామీ ఇచ్చారు. గురువారం కాంగ్రెస్ పార్టీ ముషీరా బాద్ అభ్యర్థి అంజన్ కుమార్ యాదవ్‌కు మద్ద తుగా ముషీరా బాద్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యా లయంలో విలేకరుల సమావేశంలో రమేష్ చిం తల, అభ్యర్థి అంజన్ కుమార్‌యాదవ్ మాట్లా డుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవినీతి కోర ల్లో కూరుకుపోయాయని, ప్రధాని మోడీ మీ మోసాలు తెలంగాణలో పని చేయవని హె చ్చ రించారు. కేంద్ర ప్రభుత్వ 10సంవత్సరాల పాలనలో సామాన్య ప్రజలకు ఏమి చేశారో చెప్పాలన్నారు. పెట్రోల్ డీజిల్ గ్యాస్ నిత్యవసర ధరలను పెంచారు తప్ప ప్రజలకు ఉపయో గపడే ఏ ఒక్క పథకం అయినా ప్రవేశపెట్టారని ప్రశ్నించారు.తెలంగాణ ఇచ్చింది సోనియా గాం ధీ అని ఇది ప్రజలు విశ్వసిస్తున్నారని తెలి పా రు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 30 రోజు ల్లో ఆరుగ్యారెంటీ పథకాలను అమలు చేసి సుప రిపాలన అంటే ఏందో చూపిస్తామన్నారు. ఈ సమావేశంలో పీసీసీ పరిశీలకులు వేణు, గౌరీ శంకర్, కాంగ్రెస్ మాజీ కార్పొరేటర్లు వాజి ద్ హుస్సేన్, కల్పనయాదవ్‌లు పాల్గొన్నారు

గుర్తు తెలియని వ్యక్తి మృతి



నవతెలంగాణ-హిమాయత్ నగర్

గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సం ఘటన నారాయణగూడ పోలీస్ స్టేషన్ పరి ధిలో గురువారం చోటు చేసుకుంది. ఈ మేర కు నారాయణగూడ అడ్మిన్ ఎస్ఐ జి.నరేష్ కుమార్ తెలిపిన పూర్తి వివరాల ప్రకారం హైదర్ గూడ, ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్ వద్ద ఉన్న ఎస్ బిఐ బ్యాంకు ఎదురుగా ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి అపస్మారక స్థితిలో పడి ఉండటాన్ని చూసిన స్థానిక ప్రజలు నారా యణగూడ ఏరి యాలో పెట్రోలింగ్ డ్యూటీ నిర్వహిస్తున్న పోలీసులకు సమాచారం అందించడంతో వెంటనే పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని, అపస్మారక స్థితిలో పడి ఉన్న ఆ వ్యక్తిని గమనించి వెం టనే 108 అంబులెన్స్‌కు ఫోన్ చేసి ఆ వ్యక్తిని గాంధీ ఆస్పత్రికి తరలించారు.ఈ మేరకు డాక్టర్ నిర్ధారణ ప్రకారం ఆ వ్యక్తి చనిపోయినట్లు ప్రకటించారు.వ్యక్తి మృతదేహాన్ని మార్చురీలో భద్రపరిచినట్లు తెలిపారు. చనిపోయిన ఆ వ్యక్తి దాదాపు 65 ఏళ్ల వయస్సు, ఎత్తు 5.2 అడుగులు, లైట్ బ్రౌన్ కలర్ షర్ట్, డార్క్ బ్రౌన్ కలర్ ప్యాంట్, వైట్ కాలర్, పొడవాటి తెల్ల గడ్డం ఉన్నట్లు పోలీసులు గుర్తించారు.ఈ వ్యక్తి సమాచారం ఎవరికైనా తెలిసినట్లయితే నారాయణగూడ పీఎస్ కు సమాచారం అందించగలరని అడ్మిన్ ఎస్ఐ నరేష్ కుమార్ తెలిపారు.

'మహిళా గిగ్ వర్క్‌ఫోర్స్‌కు సాధికారత కల్పించిన రాపిడో

రాపిడో సహ వ్యవస్థాపకులు గుంటుపల్లి పవన్

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

భారతదేశపు ప్రీమియర్ బైక్ టాక్సీ ప్లాట్ ఫారమ్ అయిన రాపిడో, గిగ్ వర్క్‌ఫోర్స్ ల్యా ండ్ స్కేప్‌లో పరివర్తనాత్మక మార్పుకు మార్గ దర్శకత్వం వహిస్తోందని, హైదరాబాద్‌లో విభి న్న, సవాల్ ల నేపథ్యాల నుండి వచ్చిన 2,000 కంటే ఎక్కువ మంది మహిళా బైక్ కెప్టెన్‌లు తమ ప్లాట్‌ఫారమ్ పై నమోదు చేసుకున్న ఒక ముఖ్యమైన విజయాన్ని వెల్లడించిందని రాపిడో సహ వ్యవస్థాపకులు గుంటుపల్లి పవన్ గురు వారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.గిగ్ వర్క ర్లలో పరివర్తనను నడిపించడంలో రాపిడో ప్ర ముఖ పాత్ర పోషిస్తుందన్నారు.వేగంగా అభి వృద్ధి చెందుతున్న గిగ్ ఎకానమీలో మా ర్పుకు తోడ్పాటు అందించటంతో పాటుగా ఆర్థిక సహకారులుగా మహిళలు పోషించే కీలక పాత్రను తాము గుర్తించామన్నారు.రాపిడో కేవ లం ఒక వేదిక మాత్రమే కాదని, ఇది పరి వర్తనకు ఒక ఏజెంట్ అన్నారు.హైదరాబాద్‌లో తమ 2,000కు పైగా మహిళా బైక్ కెప్టెన్ల మార్క్ ను చేరుకోవటాన్ని వేడుక జరుపుకుంటు న్నామన్నారు.గిగ్ వర్క్‌ఫోర్స్‌లోని మహిళల స్థిరత్వం, సామర్థ్యాన్ని ఉదహరించారన్నారు. మహిళా సాధికారత, అందరి కోసం మరింత కలుపుకుని పోయే గిగ్ వర్క్‌ఫోర్స్‌ను నిర్మిం చ డంలో తాము అచంచలమైన అంకిత భావానికి నిదర్శనమన్నారు.

ఈవీఎం టాంపరింగ్ ద్వారా గెలవడానికి చూస్తున్న బీజేపీ

దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు వడ్లమూరి కృష్ణ స్వరూప్ ఆరోపణ



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఈవీఎంల టాంపరింగ్ ద్వారా బీజేపీ పార్టీ గెలవడానికి చూ స్తుందని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు వడ్లమూరి కృష్ణ స్వరూప్ గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆరోపిం చారు.దీనికి భారత ఎలక్షన్ కమిషన్, తెలంగాణ సీఈఓ అధికారులు సహకరిస్తున్నారని, కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా, బీజేపీ తెలం గాణ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్ రెడ్డిలు నేతృత్వం వహిస్తున్నారని ఆయన విమర్శించారు.గత లోక్ సభ ఎన్నికల్లో దేశవ్యాప్తంగా ఈవీఎంలను టాంపరింగ్ చేసి అడ్డదారిలో బీజేపీ అధికారం చేపట్టిందని ఆరోపిం చారు.భారత ఎన్నికల పార్లమెంట్ ప్రజాస్వామ్యాన్ని ప్రధాని మోడీ, హెూం శాఖ మంత్రి అమిత్ షాలు ఖూనీ చేశా రని ఆరోపించారు.ఈ దారుణాలకు ఈసీఐ బీజేపీ సర్కార్ కు కీలు బొమ్మగా మారింద న్నా రు. ప్రస్తుతం తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లోనూ కుట్రలు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.ఈవీఎంలతో ఎన్నికల నిర్వహణపై తెలంగాణ రాష్ట్ర ఓటర్లకు పలు అనుమానాలు ఉన్నాయన్నారు.కావున రాష్ట్ర అసెంబ్లీ ఎన్ని కలను ఈవీఎంలతో కాకుండా బ్యాలెట్ పేపర్ తోనే నిర్వహించాలని ఈసీఐ అధికారులను ఆయన డిమాండ్ చేశారు.

తల్లిదండ్రుల త్యాగం మరువలేనిది

కళాశాల ప్రిన్సిపాల్



నవతెలంగాణ-హాయత్‌నగర్

పిల్లల కోసం తల్లిదండ్రుల త్యాగం మరువలేనిది అని హాయత్ నగర్ ప్రభు త్వ డిగ్రీ కలశాల ప్రిన్సిపాల్ జ్యోత్స్న ప్రభ సూచించారు. తాము చదువుకుంటూనే పాఠశాలకు వెళ్లి విద్యను బోధించే వారికి శిక్షణ ఇచ్చారు.ఎన్ ఎస్ ఎస్ యూనిట్- 2 మహిళా విభాగాధిపతి డాక్టర్ జహేదా బేగం అధ్య ర్యంలో 100 మంది విద్యార్థులు నాలుగు దఫాలుగా శిక్షణను విజయవంతంగా ముగిం చుకొని గా వారిలో స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సిద్ధంగా ఉన్న 60మందికి పాఠశాల కేటాయింపు ఉత్తర్వును కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. జ్యోత్స్న ప్రభ అందజేశారు.ఈ సందర్భంలో పిల్లల కోసం అనే పవిత్ర కార్యంలో భాగమై శిక్షణ పూర్తి చేస్కోని పాఠశాల కేటాయింపుపత్రం నీ పొందిన 60 మంది వాలంటీర్లని అభినందించారు. ఈ కార్యక్రమాన్ని చేపట్టిన డాక్టర్ జాహెదా బేగం,జాతీయ సేవా పథక ప్రోగ్రాం అధికారి తెలుగు అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ చింతల రాకేష్ భవాని ని అభినం దిచారు.పిల్లలకోసం కార్యక్రమం వినూత్నమైనదన్నారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ చింతల రాకేష్ భవాని రాష్ట్ర ప్రభుత్వం కళాశాల విద్య కమీషనర్ వాకాటి కరుణ ఆదేశానుసారం ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లల సర్వతోముఖ అభివృద్ధికై ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన వినూత్న కార్యక్రమం "పిల్లలకోసం"లో నమోదు చేసుకున్న వాలంటీర్లకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల హయత్ నగర్‌లో జాతీయ సేవా పథక ప్రోగ్రాం అధికారి తెలుగు అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ చింతల రాకేష్ భవాని అవగాహన కల్పించారు. విద్యార్థులు తాము చదువుకుంటూనే సమాజ సేవలో భాగంగా ప్రభు త్వ పాఠశాలలకు వెళ్లి విద్యలో వెనుకబడిన పిల్లలకు విద్యను బోధించే ఈ కార్యక్రమం గొప్పదని కొనియాడారు.విద్యార్థి వాలంటీర్లను కళాశాల ప్రిన్సిపల్,వైస్ ప్రిన్సిపాల్‌లు అభినందించారు.

ఘనంగా కళార్చన



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

శ్రీ త్యాగరాజు ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాలలో కళార్చన కార్యక్ర మం గురువారం కళాశాల ప్రాం గ ణంలో ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ పాండురంగ మొత్తా లిక్ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీ బి. పవన్ కుమార్ గారి శిష్య బృందం కర్ణాటక వయోలిన్, శ్రీ టి.వి. రవికాంత్ శిష్య బృందం తబల, శ్రీ కే సంతోష్ గారి శిష్య బృందం పేరిణినృత్య ప్రదర్శన చేయగా ప్రేక్షకదరణ పొందింది. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

సీహెచ్ ఆనంద్ గౌడ్ ప్రచారం



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

నాంపల్లి నియోజక వర్గం బిఆర్ఎస్ పార్టీ విద్యా ర్థి నాయ కులతో కలిసి నాం పల్లి నియోజకవర్గం బిఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సిహెచ్. ఆనంద్‌కుమార్ గౌడ్ ప్రచారం నిర్వహిం చారు. ఈ కార్యక మంలో ప్రదీప్ అగర్వాల్, బిఆర్ఎస్‌వి రాష్ట్ర ఉపాధ్యక్షులు అప్పు రెడ్డి ముకేష్, గడ్డంసుధీర్ కుమార్, తకుర్ దామోదర సింగ్, విక్రమ్, సంగీత్ చౌహన్ పాల్గొన్నారు

వేదాంతకు షాక్



మైనింగ్‌కు వ్యతిరేకంగా నిరసన

- ఒడిశాలో దళితులు, ఆదివాసీల పోరాటం

భువనేశ్వర్ : ఒడిశాల్లో వైదాంత మైనింగ్‌కు అక్కడి దళితులు, గిరిజనుల నుంచి వ్యతిరేకత వ్యక్తమైంది. తమ నివాస ప్రాంతాన్ని, దాని గుర్తింపును మైనింగ్ నుంచి కాపాడుకునేందుకు సిద్ధమయ్యారు. తిజ్మాలి (ప్రభుత్వ రికార్డుల్లో 'సిజీమాలి'గా సూచిస్తారు) పర్వత ప్రాంతంలోని బంతేజీ గ్రామంలోని మహిళలు అక్టోబర్ 16న ఒడిశాలోని రాయగడలోని సుంగర్ పంచాయితీ కాశీపూర్ బ్లాక్‌లో జరిగిన షెడ్యూల్ పబ్లిక్ హియరింగ్‌లో ప్రజలు తమ వాదనలను వినిపించారు. "తిజ్మాలిని తవ్వడానికి ఎలా అనుమతిస్తాము? తిజ్మాలి మన ఆత్మ, మన ఆత్మ లేకుండా మనం ఎలా జీవించగలం? మైనింగ్ ఇక్కడి ప్రాంతాన్ని నాశనం చేస్తుంది. అలా జరగడానికి మనం ఎలా అనుమతించగలం? మన కోసం, మన అడవుల కోసం, అందుబాటులో ఉన్న అన్ని విధాలుగా పోరాడుతాం. కానీ వేదాంతాకు మన ఆత్మను అప్పజెప్పం" అని అక్కడి ప్రజలు గట్టిగా నిర్ణయించుకున్నారు.

ఆదివాసీ, దళిత సంఘాలు తరతరాలుగా తిజ్మాలికి సంరక్షకులుగా ఉన్నారు. తిజ్మాలి అనేది స్వదేశీ ప్రాదేశిక వర్గాల చారిత్రక దుర్వినియోగం, వారి ఆధ్యాత్మిక జీవిత-ప్రపంచాలతో పరస్పర సంబంధానికి ఒక ఉదాహరణ. ఇది తూర్పు కనుమల శ్రేణి యొక్క 1,000 చ.కి.మీ పొడవున్న దక్షిణ భాగంలో భాగంగా ఉన్నది. ఇది కలహండిలోని థుముల్ రాంపూర్ బ్లాక్ మరియు ఒడిషాలోని రాయగడ జిల్లాలోని కాశీపూర్ బ్లాక్ రెండింటిలోనూ విస్తరించి ఉన్నది. కలహండిలోని థుముల్ రాంపూర్ బ్లాక్, రాయగడ జిల్లాలో మొత్తం రాజ్యాంగబద్ధంగా ఐదో షెడ్యూల్‌లోని ప్రాంతాలు.

ఈ కొండలో సాసుబొమాలి, బాటింగ్మాలి, మజింగ్మాలి, కుట్రుమాలి, ఖండువల్మాలి వంటి అనేక పొరుగు పర్వత శిఖరాలు ఉన్నాయి. ఈ మాలి (పర్వతం) ప్రతి ఒక్కటి ఈ ప్రాంతాలలో నివసించే స్వదేశీ జనాభా జీవన ప్రపంచంలో గొప్ప సామాజిక-జీవ-సాంస్కృతిక ప్రాముఖ్యతను కలిగి ఉన్నది. కర్లపట్ వన్యప్రాణుల అభయారణ్యం యొక్క ఎకో-సెన్సిటివ్ జోన్, సహజమైన ఏనుగు, పులి, పాంగోలిన్ ఆవాసంగా చెప్తారు. అలాగే, థుముల్ రాంపూర్ బ్లాక్‌లోని ఖండువల్మాలికి ఆనుకొని ఉన్నది. ఇది ప్రతిపాదిత మైనింగ్ సైట్. ఇది తిజ్మాలి కొండలకు సమీపంలో ఉన్నది.

మార్చి 1న వేదాంత లిమిటెడ్ 1549.022 హెక్టార్ల (దాదాపు 1880 ఫుట్‌బాల్ మైదానాలకు సమానం) విస్తీర్ణంలో తిజ్మాలిలో బాక్సైట్ తవ్వకాల కోసం బిడ్డర్‌గా ఒడిశా ప్రభుత్వ స్టీల్ అండ్ మైన్స్ డిపార్ట్‌మెంట్ నుంచి లెటర్ ఆఫ్ ఇంటెంట్‌ను అందుకున్నది. వేదాంత అంచనా వేసిన 311 మిలియన్ టన్నుల బాక్సైట్ నిల్వ నుంచి సంవత్సరానికి 9 మిలియన్ టన్నులను వెలికితీయాలని ప్రతిపాదించింది.

ఆగస్టు 14న, ఎంఓఈఎఫ్‌సీసీ వేదాంతకు పర్యావరణ ప్రభావ అంచనా నోటిఫికేషన్, 2006 ప్రకారం నియమ నిబంధనలను మంజూరు చేసింది. ఒక నెలలోపు, సెప్టెంబర్ 13న, ఒడిశా రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి (ఓఎస్‌పీసీబీ) పబ్లిక్ హియరింగ్‌ల నిర్వహణకు నోటీసులు ఇచ్చింది. ఇది రాయగడ, కలహండి జిల్లాల్లో కంపెనీలు పర్యావరణ క్లియరెన్స్ ఆమోదం పొందేందుకు తప్పనిసరి ప్రక్రియ. "ఈ తప్పనిసరి ప్రక్రియలో భాగంగా వేదాంత సమర్పించిన డ్రాఫ్ట్ ఈఐఏ నివేదిక తిజ్మాలి గురించిన కీలక సమాచారాన్ని అణిచివేసింది. ఈ నివేదిక కోసం నిర్వహించిన అధ్యయనాలు తప్పుడు వాదనల ఆధారంగా ఉన్నాయి. ఇది వేదాంతకు జవాబుదారీతనం నుంచి తప్పించుకోవడానికి తగినంత అవకాశాన్ని ఇస్తుంది" అని వేదాంత ఈఐఏ నివేదికను అధ్యయనం చేసిన ఒక వన్యప్రాణి జీవశాస్త్రవేత్త అన్నారు.

తిజ్మాలి గని లీజు ప్రాంతం రాయగడ, కలహండి అనే రెండు అడ్మినిస్ట్రేటివ్ జిల్లాల పరిధిలోకి వస్తుంది కాబట్టి ప్రతి జిల్లాకూ ప్రత్యేక పబ్లిక్ హియరింగ్‌లు ఉండాలి. దీని ప్రకారం, మొదటి పబ్లిక్ హియరింగ్ అక్టోబరు 16న రాయగడ కోసం కాశీపూర్ బ్లాక్‌లోని సుంగర్ పంచాయతీలో, రెండోది అక్టోబర్ 18న థుముల్ రాంపూర్ బ్లాక్‌లోని కెర్పై పంచాయితీలో కలహండి కోసం నిర్వహించబడింది. ఇందులో ఇక్కడి ప్రజలు వేదాంతకు వ్యతిరేకంగా తమ వాదనలను వినిపించారు. మైనింగ్‌ను వ్యతిరేకించారు.

మైనింగ్ నిర్వహణ కోసం వేదాంత కంపెనీ చేసిన కుటిల యత్నాలను సైతం అక్కడి ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించారు. పబ్లిక్ హియరింగ్‌లో మైనింగ్ ప్రాజెక్ట్‌కు మద్దతుగా ప్రజలను ఆకర్షించడానికి డబ్బు, ఉచితాలను వాగ్దానం చేసింది. జులై 30న అనేక గ్రామాలకు చెందిన సుమారు 200 మంది మహిళలు, యువకులు, పురుషులు వేదాంత మైనింగ్ ప్రాజెక్ట్‌ను నిరసించారు. గ్రామసభ ఆమోదం లేకుండా తమ గ్రామాల్లోకి ప్రవేశించినందుకు వేదాంత కంపెనీవారిని మందలించారు. అలాగే, ఆగష్టు 4న, వందలాది మంది ప్రజలు లక్రిస్ గ్రామంలో గుమిగూడి ఉండగా.. వేదాంత మైనింగ్ ప్రాజెక్ట్‌కు అంగీకరించడానికి గ్రామస్తులకు లంచం ఇవ్వడానికి ప్రయత్నించినందుకు కంపెనీ అధికారులను మరోసారి ప్రజలు ఎదురించారు. అయినప్పటికీ, కంపెనీ అధికారులు గ్రామాల్లోకి ప్రవేశించి తిజ్మాలి కొండపైకి వెళ్లడానికి అనేక ప్రయత్నాలు చేశారు. మైనింగ్ ప్రాజెక్టుకు మద్దతుగా రూ.1,500 జమ చేస్తామని హామీ ఇవ్వడంతో అధికారులు ప్రజల బ్యాంకు ఖాతా, ఆధార్ కార్డు వివరాలను సేకరిస్తున్నారని పలువురు గ్రామస్తులు ఆరోపించారు. "కొండల మైనింగ్‌ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. అందుకే పోలీసులు మమ్మల్ని లక్ష్యంగా చేసుకుంటున్నారు. తరచూ అర్ధరాత్రి దాడులు చేస్తున్నారు. మా ఊరి యువకులు, పెద్దలు అడవుల్లో తలదాచుకుంటున్నారు. వేదాంత-మైత్రి ఇక్కడికి వచ్చినప్పటి నుండి మాకు జీవితం దుర్భరంగా మారింది" అని అక్కడి ప్రజలు వాపోతున్నారు.

డాక్టర్ రవికుమార్‌పై చర్యలు తీసుకోండి

- రిజ్వీకీ, టీఎస్ఎంసీ రిటర్నింగ్ అధికారికీ హెచ్ఆర్‌డీఏ ఫిర్యాదు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ స్టేట్ మెడికల్ కౌన్సిల్ (టీఎస్ఎంసీ) ఎన్నికల్లో నిలోఫర్ ఆస్పత్రి పీడియాట్రిక్స్ విభాగం మాజీ విభాగాధిపతి డాక్టర్ రవికుమార్ అక్రమాలకు పాల్పడుతున్నారని హెల్త్ కేర్ రిఫార్మ్స్ డాక్టర్స్ అసోసియేషన్ (హెచ్ఆర్‌డీఏ) ఆరోపించింది. ఈ మేరకు ఆయనపై చర్యలు తీసుకోవాలని కోరుతూ హెచ్ఆర్‌డీఏ తరపున అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ కె.మహేశ్ కుమార్ వైద్యారోగ్యశాఖ కార్యదర్శి రిజ్వీతో పాటు టీఎస్ఎంసీ ఎలక్షన్ రిటర్నింగ్ అధికారికి గురువారం లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. పూర్తి చేయని బ్యాలెట్ పేపర్లు (బ్లాంక్ పోస్టల్ బ్యాలెట్)లను సేకరించాలని పోస్ట్ గ్రాడ్యుయేట్లపై ఒత్తిడి తెస్తూ బెదిరిస్తున్నారని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. డాక్టర్ రవికుమార్ వాట్సప్ మెసేజ్‌లతో కూడిన స్క్రీన్ షాట్‌ను ఫిర్యాదుతో జత చేసినట్టు మహేశ్ కుమార్ తెలిపారు.

నిష్పక్షపాతంగా వ్యవహరించాలి

- ఈ మేరకు సీబీఐకి సిఫారసు చేయాలి
- కేంద్ర హోం మంత్రికి మణిపూర్‌లోని ఐటీఎల్ఎఫ్ విజ్ఞప్తి

ఇంఫాల్ : మణిపూర్‌లో రెండు వర్గాల మధ్య కొనసాగుతున్న జాతి కలహాల విషయంలో నిష్పక్షపాతంగా, సమానంగా వ్యవహరించాలని కేంద్ర హోం మంత్రి అమిత్ షా, సీబీఐ డైరెక్టర్ ప్రవీణ్ సూద్‌లను ఆదివాసీ గిరిజన నాయకుల ఫోరం (ఐటీఎల్ఎఫ్) కోరింది. ఈ మేరకు ఏజెన్సీకి సిఫారసు చేయాలని విజ్ఞప్తి చేసింది. చురచంద్‌పూర్ జిల్లాలోని గుర్తింపు పొందిన కుకి-జో తెగల సమ్మేళనం అయిన ఐటీఎల్ఎఫ్ "దౌర్జన్యాలకు నిరసనగా కుకీ-జో-మెజారిటీ చురచంద్‌పూర్ పట్టణంలో భారీ ర్యాలీ తర్వాత డిప్యూటీ కమిషనర్ ద్వారా అమిత్ షా, సూద్‌లకు సమర్పించిన 10 పేజీల మెమోరాండంలో తన అభ్యర్థనను చేసింది. నిరసనకారులు మణిపూర్‌లోని బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దర్యాప్తు సంస్థలు మెయిటీ కమ్యూనిటీ ద్వారా గిరిజనులపై అఘాయిత్యాల కేసులను దర్యాప్తు చేయాలని డిమాండ్ వినిపించారు. మే 3న ప్రారంభమైన జాతిహింస ఘర్షణలో కనీసం 181 మంది మరణించిన విషయం విదితమే. ఈ అల్లర్లను నియంత్రించే విషయంలో విఫలమైన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి.

తెలంగాణలో అత్యధిక ద్రవ్యోల్బణం

- కేంద్ర మాజీ మంత్రి పి.చిదంబరం

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్



అన్ని రంగాల్లో బీఆర్ఎస్ సర్కారు విఫలమైందని కేంద్ర మాజీ మంత్రి పి.చిదంబరం విమర్శించారు. తెలంగాణతో తనకు 2008 నుంచి అనుబంధముందని తెలిపారు. దేశంలో అత్యధిక ద్రవ్యోల్బణం తెలంగాణలోనే ఉందన్నారు. గురువారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో పార్టీ నేతలతో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు. రాష్ట్రంలో ద్రవ్యోల్బణం, నిరుద్యోగం బాగా పెరిగిందన్నారు. ఇది జాతీయ సగటు కన్నా ఎక్కువ ఉందని చెప్పారు. నిత్యావసరాల ధరలు భారీగా పెరిగాయని తెలిపారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలూ ఎక్కువగానే ఉన్నాయని చెప్పారు. వ్యాట్ ఎక్కువగా వసూలు చేస్తోందన్నారు. తెలంగాణలో నిరుద్యోగ రేటు 7.8 (పురుషులు), 9.5 (మహిళలు)గా ఉందన్నారు. గ్రామీణ నిరుద్యోగ రేటు జాతీయ సగటు కన్నా తెలంగాణలో అధికంగా ఉందన్నారు. రాష్ట్రంలో 1.91 లక్షల పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. 20వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయలేదని విమర్శించారు. టీఎస్‌పీఎస్సీలో 22 లక్షల మంది నిరుద్యోగులు రిజిస్టర్ అయ్యారని గుర్తు చేశారు. వారికి నిరుద్యోగ భృతి చెల్లించడంలో సర్కారు విఫలమైందన్నారు. రాష్ట్ర అప్పులు రూ.3.66 లక్షల కోట్లకు పెరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో సంక్షేమ పథకాల అమలు కష్టంగా మారిందన్నారు. విద్య, వైద్యానికి కేటాయింపులు దారుణంగా పడిపోయాయని విమర్శించారు. పోషకాహార లోపంతో ప్రజలు బాధపడుతున్నారని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టేందుకు కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఒక్క అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చారు.

రేషన్‌షాపుల ద్వారా తొమ్మిది సరుకులు

ప్రతి రైతుకు భూఆధార్‌కార్డు

- ధరణి స్థానంలో భూ మాతా లేదా భూభారతి పోర్టల్
- అసైన్డ్ భూములకు యాజమాన్యపు హక్కులు
- పేదల పెళ్లిళ్లకు రూ. లక్ష ఆర్థిక సాయం, తులం బంగారం
- కాంగ్రెస్ మ్యానిఫెస్టోను నేడు ఆవిష్కరించనున్న ఖర్గే



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ తన ఎన్నికల మ్యానిఫెస్టోను శుక్రవారం విడుదల కానుంది. ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే గాంధీభవన్‌లో శుక్రవారం ఆ ప్రణాళికలను ఆవిష్కరించనున్నారు. అన్ని వర్గాలను ఆకర్షించే విధంగా మ్యానిఫెస్టోను సిద్ధం చేశామని కాంగ్రెస్ చెబుతుంది. ఆరు గ్యారంటీలకు అనుబంధంగా అన్ని వర్గాలకు లబ్ది చేకూర్చే విధంగా పలు అంశాలను ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చినట్టు తెలిసింది. మాజీ మంత్రి శ్రీధర్‌బాబు నేతృత్వంలో ఏర్పాటైన కమిటీ అన్ని ప్రజా, కుల సంఘాలు, మత పెద్దలు, అనేక సామాజిక వర్గాలకు చెందిన నాయకులను, ఉద్యోగులు, నిరుద్యోగులను సంప్రదించి ప్రణాళికను రూపకల్పన చేసినట్టు కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి.

మ్యానిఫెస్టోలోని ముఖ్యాంశాలివే...

- ఏకకాలంలో రూ.2లక్షల పంట రుణమాఫీ
- రూ.3లక్షల వరకు వడ్డీలేని పంట రుణాలు
- వ్యవసాయానికి 24గంటల నిరంతర ఉచిత విద్యుత్
- ధరణి స్థానంలో భూమాతా లేదా భూభారతి పోర్టల్...ప్రతి రైతుకు భూ ఆధార్‌కార్డు ఇస్తాం.
- ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్...సకాలంలో నోటిఫికేషన్లు
- సీపీఎస్ రద్దు...పాత పెన్షన్ స్కీమ్ అమలు
- అసంఘటిత కార్మికుల కోసం కార్పొరేషన్
- బీసీలకు 12 కార్పొరేషన్లతోపాటు వైశ్యులకు సైతం కార్పొరేషన్ .
- ఎంబీసీలకు ప్రత్యేక కార్పొరేషన్
- అభయహస్తం పునరుద్ధరణ
- విద్యార్థులకు ఉచిత ఇంటర్నెట్ సౌకర్యం
- పోడు భూములకు పట్టాలు
- వికలాంగులకు ఉచిత బస్సు ప్రయాణం, పెన్షన్ రూ.6వేలు
- జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, మెట్రోలో ఉచిత ప్రయాణం, మీడ కమిషన్ ఏర్పాటు
- ఆరోగ్య శ్రీ పరిమితి రూ 10 లక్షలకు పెంపు... దాని పరిధిలోకి మోకాలి సర్జరీ
- ఆర్ఎంపీ, పీఎంపీలకు గుర్తింపు కార్డులు
- ప్రయివేటు విద్యాలయాల్లో భోధన, భోధనేతరులకు ఉద్యోగ భద్రత కోసం ప్రత్యేక జీవో జారీ
- కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ
- గ్రామ పంచాయతీలకు చెరువుల నిర్వహణ, మరమ్మతుల బాధ్యత అందుకోసం తగినన్ని నిధులు
- మెగా డీఎస్సీ ప్రకటించి.. ఆరు నెలల్లో టీచర్ పోస్టుల భర్తీ
- బడ్జెట్‌లో విద్యారంగానికి 15శాతం నిధులు కేటాయింపు
- మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు నెలకు రూ.10వేల వేతనం
- మూతబడిన దాదాపు 6వేల పాఠశాలలను పునఃప్రారంభిస్తాం
- కొత్తగా నాలుగు ట్రిపుల్ ఐటీలు ఏర్పాటు చేస్తాం
- ప్రభుత్వ ఆసుపత్రులను ఆధునికీకరించి మెరుగైన వైద్యం అందిస్తాం
- భూహక్కుల సమస్యల పరిష్కారానికి ల్యాండ్ కమిషన్ ఏర్పాటు
- సర్పంచ్‌ల ఖాతాల్లో గ్రామ పంచాయతీ అభివద్ధి నిధులు జమ
- గామ పంచాయతీ వార్డు మెంబర్లకు నెలకు రూ.1,500 గౌరవ వేతనం
- ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు పెండింగ్ డీఏలు చెల్లిస్తాం
- కొత్త పీఆర్సీ ఏర్పాటు చేసి.. ఆరు నెలల్లో అమలు చేస్తాం
- ఇప్పటికే ఆరు గ్యారంటీలతోపాటు రైతు, మహిళా, మైనార్టీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ల హామీ

అమరవీరుల స్థూపం వద్ద మంత్రి కేటీఆర్, గోరటి వెంకన్నకు అనుమతి ఎలా ఇచ్చారు

ఎన్నికల కమిషన్‌కు నిరంజన్ ప్రశ్న

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

కొత్తగా నిర్మించిన అమరవీరుల స్థూపం వద్ద మంత్రి కేటీఆర్, గోరటి వెంకన్న ఇంటర్వ్యూకు అనుమతి ఎలా ఇచ్చారని టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు జి నిరంజన్ ప్రశ్నించారు. గురువారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. అక్కడ కొత్త సచివాలయం, అంబేద్కర్ విగ్రహం కనపడేలా షూటింగ్ చేశారని ఆరోపించారు. ఆ ఇంటర్వ్యూపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. కవులు, కళాకారులకు గోరటి వెంకన్న ఒక మచ్చలా మారారని విమర్శించారు. కాంగ్రెస్‌కు కూడా అనుమతి ఇవ్వాలని కోరారు.

కాంగ్రెస్‌కు టీపీఎస్ సంపూర్ణ మద్దతు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ప్రజా సమితి (టీపీఎస్) సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఎన్నికల్లో ఆ పార్టీకి ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేసింది. గురువారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఏఐసీసీ కార్యదర్శి చల్లా వంశీచంద్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో టీపీఎస్ అధ్యక్షులు నీరా కిషోర్ ప్రకటించారు.

హంతకుడే సంతాపం తెలిపినట్టు చిదంబరం తీరు

మంత్రి హరీశ్ రావు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కాంగ్రెస్ నేత చిదంబరం వ్యాఖ్యల తీరు హంతకుడే సంతాపం తెలిపినట్టు ఉందని మంత్రి హరీశ్ రావు విమర్శించారు. ఎక్స్ వేదికగా స్పందించిన హరీశ్ రావు తెలంగాణ ప్రకటన చేసిన చిదంబరం ...దాన్ని వెనక్కి తీసుకున్న ఫలితంగానే ఉద్యమంలో యువకులు బలిదానం చేశారని తెలిపారు. నెహ్రూ ప్రభుత్వం తాత్సారం కారణంగానే పొట్టి శ్రీరాములు చనిపోయారని చెప్పారు. అప్పటికే హైదరాబాద్ అనేది ఒక రాష్ట్రంగా ఉందనే విషయాన్ని చిదంబరం మరిచిపోయారని తెలిపారు.

18న బీజేపీ మ్యానిఫెస్టో : లక్ష్మణ్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తమ పార్టీ మ్యానిఫెస్టోను ఈ నెల 18న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా చేతుల మీదుగా విడుదల చేయబోతున్నట్టు బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్ ప్రకటించారు. రాష్ట్రంలోని యువతకు ఉద్యోగాలు రావాలంటే బీఆర్ఎస్ ప్రభుత్వం పోవాలన్నారు. ఎన్ని ప్రయత్నాలు చేసినా సిరిసిల్లలో, గజ్వేల్, కామారెడ్డిలో తండ్రీకొడుకులు కేసీఆర్, కేటీఆర్ ఓడిపోవడం ఖాయమని చెప్పారు. సందట్లో సడేమియా లాగా కాంగ్రెస్ దూరాలని చూస్తోందన్నారు. గురువారం హైదరాబాద్‌లోని హోటల్ కత్రియాలో ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలోని 60 లక్షలకుపైగా ఉన్న యువత ఈ ఎన్నికల్లో ప్రధాన ప్రచార అస్త్రంగా మారారని చెప్పారు. నిరుద్యోగులు వాడవాడలా కేసీఆర్ ప్రభుత్వ మోసాలను వివరిస్తూ కేసీఆర్ ప్రభుత్వాన్ని ఓడించడమే లక్ష్యంగా ప్రచారం చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో 3 లక్షలకుపైగా ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని చెప్పారు. టీఎస్‌పీఎస్సీలో 25 లక్షల మంది యువకులు తమ పేర్లను నమోదుచేసుకుని నోటిఫికేషన్ల కోసం ఎదురుచూస్తున్నారన్నారు. ఒక్క గ్రూప్ 1 నోటిఫికేషన్ వేయకుండా ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరించిందని విమర్శించారు. కేసీఆర్ కుటుంబానికి ఉద్యోగాలు వచ్చాయిగానీ యువతకు రాలేదని చెప్పారు.

నేడు అమిత్‌షా..19న నడ్డా రాక

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో ఎన్నికల ప్రచారం నిమిత్తం కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా, బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా తెలంగాణకు రానున్నారు. శుక్రవారం రాత్రి 10 గంటలకు అమిత్‌షా బేగంపేట విమానాశ్రయానికి చేరుకోనున్నారు. ఐటీసీ కాకతీయలో ఆయన విశ్రాంతి తీసుకుని 18న ఉదయం 10:30కు హోటల్ కత్రియాలో బీజేపీ మ్యానిఫెస్టోను విడుదల చేస్తారు. ఆ తర్వాత సకలజనుల విజయ సంకల్ప సభల్లో(గద్వాల, నల్లగొండ, వరంగల్)లో పాల్గొంటారు. అదే రోజు సాయంత్రం సికింద్రాబాద్లోని క్లాసిక గార్డెన్‌లో ఎమ్మార్పీఎస్, దాని అనుబంధ సంఘాల రాష్ట్ర నాయకులతో ప్రత్యేకంగా భేటీ కానున్నారు. తదనంతరం ఆయన అహ్మదాబాద్‌కు వెళ్లిపోతారు.

చైనాకు అనుకూల దిశగా తైవాన్ ఎన్నికలు?



బీజింగ్ : తైవాన్‌లో జనవరిలో జరగనున్న అధ్యక్ష ఎన్నికల్లో సంయుక్తంగా పోటీచేయాలని ఆ దేశంలోని చైనా అనుకూల ప్రధాన ప్రతిపక్ష పార్టీలు నిర్ణయించాయి. ఒకే అధ్యక్ష అభ్యర్థిని ఎన్నికల్లో నిలపాలని కొమిన్టాంగ్(కెఎమ్టి), తైవాన్ పీపుల్స్ పార్టీ(టీపీపీ) కూటమిగా ఏర్పడి ఈ మేరకు బుధవారం ఓ నిర్ణయానికి వచ్చాయి. ఎన్నికల్లో గెలిస్తే ఈ కూటమి సంయుక్తంగా ప్రభుత్వాన్ని ఏర్పాటుచేస్తుంది. ఈ కూటమి టీపీపీకి చెందిన కో వెన్ జె నిగానీ, కెఎమ్టి కి చెందిన హౌ యుహి ని గానీ ఇరువురి ఓటింగ్ గణాంకాల ఆధారంగా అధ్యక్ష అభ్యర్థిగా నిలబెట్టనున్నది. ఈ ఇద్దరిలో ఒకరు ఉపాధ్యక్షుడవుతారు.

పాలక డెమొక్రటిక్ ప్రోగ్రెసివ్ పార్టీ(డీపీపీ)కి చెందిన ప్రస్తుత తైవాన్ ఉపాధ్యక్షుడు లై చింగ్ టే అధ్యక్ష ఎన్నికల పోటీలో ముందున్నారు. తైవాన్ అధ్యక్షురాలుగావున్న సై ఇంగ్వెన్ స్థానంలో అధ్యక్షుడవ్వాలని ఈయన ఆశపడుతున్నాడు. సై ఇంగ్వెన్ ఇప్పటికే రెండు టర్మ్‌లు అధ్యక్షురాలుగా ఉంది. తైవాన్ రాజ్యాంగాన్ని అనుసరించి ఒక వ్యక్తి రెండు టర్మ్‌ల కంటే ఎక్కువ అధ్యక్షుడిగా ఉండకూడదు. ప్రతిపక్ష పార్టీలు కూటమిగా ఏర్పడితే పాలక పార్టీ ఓడిపోయే అవకాశముంటుంది. అదే జరిగితే తైవాన్‌లో చైనా అనుకూల ప్రభుత్వం ఏర్పడుతుంది.

2016లో సై అధ్యక్షురాలైన తరువాత చైనాతో తైవాన్ సంబంధాలు దెబ్బతిన్నాయి. సై అమెరికాకు చెందిన రాజకీయ నాయకులకు ఆతిథ్యం ఇవ్వటం, అమెరికా ఆయుధాలను కొనుగోలు చేయటంవంటి కవ్వింపు చర్యలకు పాల్పడటం జరిగింది. తైవాన్‌లో శాంతి, సుస్థిరతల కోసం చైనాతో సత్సంబంధాలను ఏర్పరచుకోవటానికి బదులుగా డీపీపీకి చెందిన సై కవ్వింపు చర్యలకు పాల్పడుతోందని కెఎమ్టీ, టిపిపి పార్టీలు ఆరోపిస్తున్నాయి.

పెన్షన్ పెంచకుంటే మోడీ ప్రభుత్వాన్ని ఓడిస్తాం

- టీఏపీఆర్‌పీఏ ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



పెన్షన్ పెంచకపోతే కేంద్రంలోని మోడీ ప్రభుత్వాన్ని ఓడిస్తామని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ (టీఏపీఆర్‌పీఏ) ప్రధాన కార్యదర్శి పి కృష్ణమూర్తి హెచ్చరించారు. టీఏపీఆర్‌పీఏ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు గురువారం హైదరాబాద్‌లోని బర్కత్‌పుర వద్ద రీజనల్ ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్ కార్యాలయం ముందు "ఈపీఎస్ పెన్షనర్ల విద్రోహ దినం" పేరుతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ కనీస పెన్షన్ రూ.తొమ్మిది వేలు చెల్లించాలనీ, డీఏ జతచేయలనీ, వైద్య సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. 74 లక్షల ఈపీఎస్ పెన్షనర్లలో 50 శాతం మందికి నెలకు రూ.వెయ్యిలోపు పెన్షన్‌తో దుర్భరమైన జీవితం గడపాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. పెన్షన్ పెంచని మోడీ ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికల్లో ఓడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం రీజనల్ పీఎఫ్ కమిషనర్‌ను కలిసి పెన్షనర్ల సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టీఏపీఆర్‌పీఏ రాష్ట్ర నాయకులు ఎమ్ఎన్ రెడ్డి, పి నారాయణరెడ్డి, ఎన్ బ్రహ్మచారి, నరహరి, రాధాక్రిష్ణ, నర్సప్ప, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బిజినెస్

సహారాపై కేసు కొనసాగుతుంది

- సెబీ చైర్‌పర్సన్ మధాబీ వెల్లడి



ముంబయి : సుబ్రతా రాయ్ మరణించినప్పటికీ సహారా గ్రూపుపై కేసులు యథాతథంగా కొనసాగుతాయని సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజీ బోర్డు ఆఫ్ ఇండియా (సెబీ) చైర్‌పర్సన్ మధాబీ పూరీ బుచ్ వెల్లడించారు. ముంబయిలో జరిగిన ఫిక్కీ సమావేశంలో మధాబీ మాట్లాడుతూ ఒక సంస్థ నిర్వాహకుడు జీవించి ఉన్నా లేకున్నా.. దానిపై ఉన్న కేసులు యథాతథంగా కొనసాగుతాయని స్పష్టం చేశారు. 2008 సమయంలో సహారా గ్రూపులోని సహారా ఇండియా రియల్ ఎస్టేట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎస్ఐఆర్ఇసిఎల్), సహారా హౌసింగ్ ఇన్వెస్ట్‌మెంట్ కార్పొరేషన్ (ఎస్‌హెచ్ఐసిఎల్) నిబంధనలకు విరుద్ధంగా ప్రజల వద్ద నుంచి దాదాపు రూ.20వేల కోట్లు నిధులు సమీకరించి.. ఆర్థిక అవకతవకలకు పాల్పడ్డాయి. రెగ్యులేటరీ చట్టాలను ఉల్లంఘించిన ఈ చర్యలపై సెబీ విచారణ చేపట్టింది. సెబీ నిబంధనలకు విరుద్ధంగా ఆప్షనల్లీ ఫుల్లీ కన్వర్టిబుల్ డిబెంచర్స్ జారీ చేసి మూడు కోట్ల మంది మదుపర్ల నుంచి నిధులు సమీకరించింది. ఈ సేకరించిన నిధులను రీఫండ్ చేయాలని 2011లో సహారా గ్రూప్ సంస్థలకు సెబీ ఆదేశాలు జారీ చేసింది. సుబ్రతా రాయ్ సెబీ ఆదేశాలను విస్మరించారు. ఇది కాస్తా సుప్రీంకోర్టుకు చేరింది. ఆ తర్వాత సెబీ నిర్ణయం సరైందేనని.. రాయ్ అవకతవకలకు పాల్పడ్డారని అత్యున్నత న్యాయ స్థానం తేల్చింది. దోషిగా తేల్చుతూ.. జైలు శిక్ష సైతం విధించింది. మదుపర్ల నుంచి సేకరించిన నిధులపై 15 శాతం వడ్డీతో వారికి చెల్లించాలని 2012 ఆగస్టులో ఆదేశాలు జారీ చేసింది. ఫలితంగా ఇన్వెస్టర్లకు సొమ్ము రీఫండ్ చేసేందుకు రూ.25 వేల కోట్ల నిధులను సెబీ వద్ద సహారా డిపాజిట్ చేసింది. కానీ, నాటి నుంచి ఇప్పటి వరకూ మదుపర్లకు సెబీ కేవలం రూ.138 కోట్లు మాత్రమే రీఫండ్ చేసింది. సుప్రీంకోర్టు నియమించిన కమిటీకి ఇన్వెస్టర్లు సమర్పించిన ఆధారంగా పేమెంట్స్ జరుగుతున్నాయని మాధాబీ పురీ బుచ్ తెలిపారు.

భారత్‌లో మరింత బలోపేతమైన సేవలు

- ఎయిర్ ఆసియా సీఈఓ వెల్లడి

న్యూఢిల్లీ : భారత్‌లో తమ కార్యకలాపాలను మరింత బలోపేతం చేయడంపై దృష్టి కేంద్రీకరించామని ఎయిర్ ఆసియా ఏవియేషన్ లిమిటెడ్ గ్రూప్ సీఈఓ బో లింగం తెలిపారు. భారత్ తమకు ఎల్లప్పుడూ కీలకమైన మార్కెట్ అని పేర్కొన్నారు. తాము ఈ ఏడాది జనవరి - నవంబర్ మధ్య భారతదేశం నుండి 16,01,601 మందిని గమ్యస్థానాలకు చేర్చామన్నారు. ఇది తమ ఛార్జీలు, కనెక్టివిటీ ద్వారా సాధ్యమైందన్నారు. తాము భారతదేశంలో మా ఉనికిని మరింతగా బలోపేతం చేసుకోవడాన్ని కొనసాగిస్తామన్నారు.. త్వరలో తిరువనంతపురానికి కొత్త మార్గాన్ని ప్రారంభించడంతో సహా మా విస్తరణ ప్రణాళికలను ప్రకటించడానికి సంతోషిస్తున్నామన్నారు.

యూకో బ్యాంకు ఖాతాల్లోకి రూ.820 కోట్ల జమ..

- ఐఎంపీఎస్‌లో లోపం..!

న్యూఢిల్లీ : ప్రభుత్వ రంగంలోని యూకో బ్యాంక్ సిస్టమ్‌లో సాంకేతిక లోపంతో బ్యాంకు ఖాతాదారుల ఖాతాల్లో రూ.820 కోట్లు జమ అయ్యాయి. వెంటనే అప్రమత్తమైన బ్యాంక్ రూ.649 కోట్లు రికవరీ చేసింది. ఇమిడిటే పేమెంట్ సర్వీస్ (ఐఎంపిఎస్) సిస్టమ్‌లో సాంకేతిక లోపం నెలకొనడంతో ఈ సమస్య ఉత్పన్నమయినట్టు సమాచారం. ఈ పొరపాటు గుర్తించిన వెంటనే బ్యాంక్ యాజమాన్యం వేగంగా ఆయా ఖాతాలను బ్లాక్ చేసింది. అయినప్పటికీ 79 శాతం సొమ్మును మాత్రమే రికవరీ చేసినట్టు తెలిపింది. మరో రూ.171 కోట్లు వెనక్కు తెప్పించాల్సి ఉందని రెగ్యూలేటరీ సంస్థలకు సమాచారం ఇచ్చింది. ఈ నెల 10-13 తేదీల మధ్య ఐఎంపిఎస్‌లో సాంకేతిక లోపంతో పొరపాటున తమ బ్యాంకు ఖాతాదారుల ఖాతాల్లో జమ అయ్యాయని యూకో బ్యాంక్ తెలిపింది. ఈ పొరపాటు వ్యవహారం ఈ నెల 15 బయటకు వచ్చింది.

వరంగల్ సీఖో పైసోకి భాషా నిర్వహించిన కోటక్ మ్యూచువల్ ఫండ్

నవతెలంగాణ - హైదరాబాద్

కోటక్ మ్యూచువల్ ఫండ్, వరంగల్ లోని సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్ఈ) భాగస్వామ్యంతో తన ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్, అవగాహన కార్యక్రమం, సీఖో పైసో కి భాషని నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమంలో భాగంగా, సెంటర్ ఫర్ ఇన్వెస్ట్మెంట్ ఎడ్యుకేషన్ అండ్ లెర్నింగ్ (సీఐఈఎల్) నుండి 500మందికి పైగా నిష్ణాతులైన శిక్షకులను కోటక్ మ్యూచువల్ ఫండ్ తీసుకువచ్చింది. ఈసందర్భంగా బాలాజీ టెక్నో స్కూల్ (వరంగల్), ప్రిన్సిపల్, పి.రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ... తమ ఉపాధ్యాయులు డబ్బును తెలివిగా నిర్వహించడం గురించి తెలు సుకోవడానికి ఈ కార్యక్రమంలో భాగమైనందుకు తాము సంతోషిస్తు న్నామన్నారు. ఇది దీర్ఘకాలంలో సంపదను నిర్మించడా నికి ఆర్థిక నిర్ణయాలు తీసుకోవడానికి వారికి సహాయపడు తుంద న్నారు. కోటక్ మ్యూచువల్ ఫండ్ డిజిటల్ బిజినెస్, మార్కెటింగ్, అనలిటిక్స్ హెడ్ కింజల్ షా మాట్లాడుతూ... ఈ పెట్టుబడిదారుల విద్య, అవగాహన కార్యక్రమం సీఖో పైసో కి భాషా ద్వారా ఆర్థిక సాధికారతను పెంపొ ందించడానికి తాము కట్టుబడి ఉన్నామన్నారు. మన దేశం భవిష్యత్ ను రూపొందించడంలో, కొత్త తరాన్ని తీర్చిదిద్దటంలో ఉపాధ్యా యులు కీలక పాత్ర పోషిస్తారని తాము విశ్వసిస్తున్నామన్నారు.

ఎస్ఓటీసీ ట్రావెల్ దాని రిఫ్రెష్ బ్రాండ్ స్థానాన్ని ఆవిష్కరించింది

నవతెలంగాణ - హైదరాబాద్

భారతదేశంలోని ప్రముఖ ట్రావెల్ మరియు టూరిజం కంపెనీలలో ఒకటైన ఎస్ఓటీసీ ట్రావెల్, 74 సంవత్సరాలకు పైగా వారసత్వం కలిగిన భారతీయ-పెరిగిన బ్రాండ్. ఈ రోజు, 'భారత యాత్రికుడిని ఎస్ఓటీసీ కంటే ఎవరూ బాగా అర్థం చేసుకోలేరు' అని కంపెనీ దృఢంగా విశ్వసిస్తోంది. దాని గొప్ప వారసత్వం మరియు మార్గదర్శక సూత్రానికి అనుగుణంగా, ఎస్ఓటీసీ అసమానమైన శ్రేష్ఠతతో భారతీయుల విభిన్న ప్రయాణ అవసరాలను అందించడానికి అంకితమైన దాని ఏకైక మిషన్తో దృష్టి సారించి దాని రిఫ్రెష్ బ్రాండ్ స్థానాన్ని ఆవిష్కరించింది. రిఫ్రెష్ చేయబడిన బ్రాండ్ స్థానం, కస్టమర్ ఫస్ట్ ఫిలాసఫీకి కీలకమైన అంశంగా, ఎస్ఓటీసీ కస్టమర్ వారికి ఎస్ఓటీసీ అంటే ఏమిటో నిర్వచిస్తారు. ఈ ఉద్దేశాన్ని ప్రదర్శించడానికి, ఎస్ఓటీసీ విస్తృతమైన మల్టీమీడియా ప్రచారాన్ని ప్రారంభించింది. ఇది డిజిటల్, సోషల్ మరియు ప్రింట్ మీడియా యొక్క ఆచరణీయ మిశ్రమాన్ని కలిగి ఉంది. ప్రచారం దాని సృజనాత్మకత మరియు ఆవిష్కరణ కోసం నిలుస్తుంది. ఉదాహరణకు, 'స్విమ్మింగ్' ఓవర్ ది కోరల్స్' ఎస్ఓటీసీ యొక్క ప్రతి అక్షరాన్ని తెలివిగా అనుసంధానిస్తుంది.

రూ. 2.86 కోట్ల నగదు పట్టివేత

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఎన్నికల ప్రవర్తన నియమావళిలో భాగంగా చేపట్టిన తనిఖీల్లో అధికారులు గురువారం రూ.7,95,01,242 విలువ చేసే నగదు, బంగారు, వెండి, మద్యం, మత్తు పదార్థాలు, ఇతర వస్తువులను స్వాధీనం చేసుకుంటున్నారు. ఇందులో రూ. 2,86,29,543 నగదు, రూ.2,94,16,524 విలువ చేసే మద్యం పట్టుబడింది.రూ. 59,19,500 విలువ చేసే మత్తు పదార్థాలు, రూ.1,11,24,000 విలువ చేసే బంగారం, వెండి, రూ.44,11,675 విలువ చేసే ఇతర వస్తువులను అధికారులు పట్టుకున్నారు..అక్టోబర్ 9నుంచి ఇప్పటి వరకు మొత్తం రూ. 577,32,24,246 విలువ చేసే నగదు, బంగారు, వెండి, మద్యం, మత్తు పదార్థాలు, ఇతర వస్తువులను పట్టుకున్నట్టు అధికారులు వెల్లడించారు.